



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 307 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | మంగళవారం 12 ఆగస్టు 2025 | పేజీలు : 12 | వెల : 2/-


## కదం తొక్కిన విపక్షం



- ఓట్ల చోరీ, ఎస్ఐఆర్‌పై 300 మంది ఎంపీల నిరసన
- పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయానికి.. ఇండియా కూటమి ఎంపీల భారీ నిరసన ప్రదర్శన
- ర్యాలీలో పాల్గొన్న లోక్‌సభ, రాజ్యసభ విపక్ష ఎంపీలు
- మధ్యలోనే అడ్డుకుని నిర్బంధించిన ఢిల్లీ పోలీసులు
- బారికేడ్లు ఎక్కి నిరసన తెలిపిన మహిళా ఎంపీలు
- పోలీసులతో వాగ్వాదం.. తోపులాట.. తీవ్ర ఉద్రిక్తత
- రాహుల్, ఖర్గే, ప్రియాంక సహా పలువురు నేతల అరెసు



## పదిలో ముగ్గురే గ్రాడ్యుయేట్లు!

- యూత్‌లో 31% మందికే డిగ్రీ, ఆపై చదువులు
- మిగిలిన వారంతా ఇంటర్/డిప్లొమాకే పరిమితం
- ఉన్నత చదువులకు పల్లె యువత చాలా దూరం
- నిరక్షరాస్యులుగా 1.3 కోట్ల మంది యువత

## గురి తప్పని 'గిరి' నౌకలు

- నేవీ అమ్ములపొదిలోకి రెండు అత్యాధునిక నీలగిరి క్లాస్ యుద్ధ నౌకలు
- 26న విశాఖ నేవల్ డాక్‌యార్డులో కమిషనింగ్
- పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఉదయగిరి, హిమగిరి యుద్ధ నౌకలు
- బ్రహ్మోస్ క్షిపణులు, టార్పెడోల ప్రయోగంలో దిట్టలు
- యాంటీ సబ్ మెరైన్ రాకెట్లు వంటి ఆయుధ సంపత్తి గిరి నౌకల సొంతం



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

భారత నౌకాదళ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించేలా మరో రోజు ఆవిష్కృతమవుతోంది. ప్రపంచ దేశాలకు సవాల్ విసురుతూ పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన రెండు అత్యాధునిక నౌకలు ఈ నెల 26వ తేదీన నౌకాదళంలో చేరనున్నాయి. ఇండియన్ నేవీ చరిత్రలో రెండు వేర్వేరు షిప్‌యార్డుల్లో నిర్మించిన ఒకే క్లాస్‌కు చెందిన రెండు యుద్ధ నౌకలను ఆరోజు ఒకే వేదికపై జాతికి అంకితం చేయనున్నారు. ప్రాజెక్ట్-17లో భాగంగా అత్యాధునిక సాంకేతికతతో నిర్మితమైన నీలగిరి క్లాస్‌లో కీలకమైన ఐఎన్ఎస్ హిమగిరి, ఐఎన్ఎస్ ఉదయగిరి యుద్ధ నౌకల కమిషనింగ్ కార్యక్రమాన్ని 26న తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రం విశాఖపట్నంలో నేవల్ డాక్‌యార్డులో వైభవంగా నిర్వహించనున్నారు. ఈ కీలక ఘట్టానికి ముఖ్య అతిథిగా కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, భారత నౌకా దళాధిపతి అడ్మిరల్ దినేష్ కుమార్ - మిగతా2లో



## సరుకు రవాణాకు.. లాజిస్టిక్స్ కార్పొరేషన్

- రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల కార్గో నిర్వహణా చేపట్టాలి
- సరుకు రవాణా మార్గాలకు కేంద్రంగా రాష్ట్రం
- ఎకనమిక్ హబ్‌గా రేవులు, ఎయిర్‌పోర్టులు
- శాటిలైట్ టౌన్‌షిప్పుల అభివృద్ధి జరగాలి
- సమీకృత పురోగతికి బ్లూ ప్రింట్
- షిప్ బిల్డింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు
- పరిశ్రమలు, మౌలిక వసతులపై సీఎం సమీక్ష

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్‌తో పాటు పొరుగు రాష్ట్రాల సరుకును కూడా రవాణా చేసేందుకు లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఓడరేవులు, విమానాశ్రయాలు, రహదారులు, రైలు, అంతర్గత జల రవాణా మార్గాల ద్వారా చేపట్టే సరుకు రవాణాను ఈ కార్పొరేషన్ ద్వారా నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో పరిశ్రమలు, మౌలిక సదుపాయాలపై ఆయన సమీక్ష జరిపారు. ఎయిర్‌పోర్టులు-పోర్టుల అభివృద్ధి, మారిటైం పాలసీలో తీసుకురావలసిన మార్పులు, లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటుపై చర్చించారు. రాష్ట్రంలో 20 పోర్టులు, మరిన్ని ఎయిర్‌పోర్టుల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నామని సీఎం తెలిపారు. 'ప్రతి రేవు, విమానాశ్రయ సమీప ప్రాంతాలను ఆర్థిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి. ఓడరేవులు, విమానాశ్రయాలకు అనుసంధానించేలా - మిగతా2లో



## ఇక కొత్త ఆదాయ పన్ను చట్టం

- బిల్లును ఆమోదించిన లోక్‌సభ
- కొత్త చట్టంలో ఆలస్యంగా రిటర్న్లు ఫైల్ చేసినా రిఫండ్స్



## నేడే పార్లమెంట్ నిరవధిక వాయిదా

- వారం ముందుగానే వాయిదాకు కేంద్రం నిర్ణయం!
- ప్రతిపక్షాల నిరసనలతో ఆత్మరక్షణలో ప్రభుత్వం



## పోలీసులకు హైకోర్టు షాక్

వైఎస్సార్‌సీపీ కీలక నేతలు రామలింగారెడ్డి, హేమాద్రిరెడ్డిలపై తదుపరి చర్యలొద్దు

## వచ్చే మూడ్రోజులు వర్షాలు

- రేపు అల్పపీడనం ఏర్పడే అవకాశం కొనసాగుతున్న ఆవర్తనం
- వచ్చే మూడ్రోజులు వర్షాలు



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఉత్తర కోస్తాంధ్ర మీదుగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో మంగళవారం పలుచోట్ల పిడుగులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. 13వ తేదీ నాటికి వాయవ్య, దానికి ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడేందుకు ఆస్కారముందని తెలిపింది. దీని ప్రభావంతో బుధ, గురువారాల్లో కోస్తాంధ్రలో చెదురుముదురుగా భారీ వర్షాలు కురిసేందుకు అవకాశమున్నట్లు వెల్లడించింది. పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, - మిగతా2లో



## సైబర్ మోసాలపై కేంద్రం నజర్

- పైలెట్ ప్రాజెక్టుకు తెలంగాణ ఎంపిక
- త్వరలో రాష్ట్రంలో ఒక రోజంతా సెమినార్
- దేశ ప్రజల్లో చైతన్యానికి కార్యక్రమాలు

# గురి తప్పని 'గిరి' నౌకలు

-మొదటిపేజీ తరువాయి

త్రిపాఠీ హాజరయ్యే అవకాశం ఉంది. ముంబైలోని మజ్‌గావ్ డాక్ షిప్ బిల్డర్స్ లిమిటెడ్‌లో ఉదయగిరి, కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్‌లో హిమగిరి నౌకలను నిర్మించారు. ఉదయగిరి.. నేవీ వార్‌షిప్ డిజైన్ బ్యూరో రూపొందించిన 100వ షిప్ కావడం మరో విశేషం.

**చైనాకు దీటుగా నౌకా నిర్మాణం**

ఇండో–పసిఫిక్ ప్రాంతంలో పెరుగుతున్న సముద్ర సవాళ్లను ఎదుర్కొంటున్నందున భారత్‌కు.. ఫ్రంట్‌లైన్ స్టీల్ ఫ్రిగేట్ యుద్ధ నౌకలైన ఉదయగిరి, హిమగిరి వార్‌షిప్‌లు మరింత బలాన్నిస్తాయి. శత్రు దేశాల కవ్వింపు చర్యల్ని సమర్థంగా తిప్పికొడతాయి. 'మేక్ ఇన్ ఇండియా'లో భాగంగా నౌకా నిర్మాణంలో విదేశీ పరిజ్ఞానానికి స్వస్తి పలుకుతూ యుద్ధ నౌకలు, సబ్‌మెరైన్‌లను పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మిస్తున్నారు. ప్రభుత్వ నౌకా నిర్మాణ సంస్థలైన హిందూస్థాన్ షిప్‌యార్డ్, మజ్‌గావ్ డాక్ షిప్ బిల్డర్స్, గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్, కొచ్చిన్ షిప్‌యార్డ్‌తో పాటు ఎల్ అండ్ టీ వంటి ప్రైవేట్ సంస్థల సహకారంతో అధునాతన నౌకల్ని నిర్మిస్తున్నారు. ప్రపంచ నౌకా నిర్మాణంలో అగ్రగామిగా ఉన్న చైనా దూకుడుకు భారత్ అడ్డుకట్ట వేస్తోంది. చైనా సగటున 19 నౌకలు తయారు చేస్తుంటే.. భారత్ ఏటా 20 యుద్ధ నౌకలు నిర్మిస్తోంది. అయితే.. చైనాలో ఎక్కువగా వాణిజ్య నౌకల నిర్మాణం జరుగుతోంది.

**ఐఎన్‌ఎస్ హిమగిరి**

తయారైనది: గార్డెన్‌రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్
పనులు మొదలైంది: 2018 నవంబర్ 10
తరగతి: నీలగిరి క్లాస్ గైడెడ్ మిసైల్ ఫ్రిగేట్
బరువు: 6,670 టన్నులు, ఆయుధ సంపత్తితో 7,350 టన్నులు
పొడవు: 149 మీటర్లు
వేగం: గంటకు 28 నాటికల్ మైళ్లు (52 కి.మీ)
రేంజ్: ఏకధాటిగా 1900 కిమీ ప్రయాణం, 16 %–% 18 కి.మీ వేగంతో అయితే 10,200 కి.మీ
సెన్సార్: బీఈఎల్ రూపొందించిన హంసా ఎన్‌జీ బో సోనార్
వార్‌ఫేర్ సామర్థ్యం: 4 కవచ్ సాఫ్ లాంచర్స్
ఆయుధ సంపత్తి: సూపర్‌సోనిక్ సర్ఫేస్%–%టు%–%సర్ఫేస్ క్షిపణులు, బరాక్%–%8 యాంటీ ఎయిర్ మిసైల్స్, 8 బ్రహ్మోస్ యాంటీ షిప్ ల్యాండ్ ఎటాక్ మిసైల్స్, ఒక ల్యాండ్ ఎటాక్ క్రూయిజ్ మిసైల్, యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్ వరుణాస్త్ర ట్రిపుల్ టార్పెడో ట్యూబ్స్ 2, యాంటీ సబ్‌మెరైన్ రాకెట్ లాంచర్లు 2.
గన్స్: ఒక మెలారా 76 ఎంఎం నేవల్ గన్, ఏకే%–%630 గన్స్ 2 ఎయిర్‌క్రాఫ్ట్: సీకింగ్ 42 ఎయిర్‌క్రాఫ్ట్, చేతక్ హెలికాప్టర్



**ఐఎన్‌ఎస్ ఉదయగిరి**

తయారైనది: మజ్‌గావ్ డాక్ షిప్‌బిల్డర్స్ పనులు
మొదలైంది: 2020 సెప్టెంబర్ 12.. 37 నెలల రికార్డు సమయంలో పూర్తి
తరగతి: నీలగిరి క్లాస్ గైడెడ్ మిసైల్ ఫ్రిగేట్
బరువు: 6,670 టన్నులు, ఆయుధ సంపత్తితో 7,350 టన్నులు
పొడవు: 149 మీటర్లు
వేగం: గంటకు 28 నాటికల్ మైళ్లు(52 కి.మీ)
రేంజ్: ఏకధాటిగా 1,900 కి.మీ ప్రయాణం, 16 %–% 18 కి.మీ వేగంతో అయితే 10,200 కి.మీ
సెన్సార్: బీఈఎల్ రూపొందించిన హంసా ఎన్‌జీ బో సోనార్
**వార్‌ఫేర్ సామర్థ్యం: 4 కవచ్ సాఫ్ లాంచర్స్**
ఆయుధ సంపత్తి: సూపర్‌సోనిక్ సర్ఫేస్%–%టు%–%సర్ఫేస్ క్షిపణులు, బరాక్%–%8 యాంటీ ఎయిర్ మిసైల్స్, 8 బ్రహ్మోస్ యాంటీ షిప్ ల్యాండ్ ఎటాక్ మిసైల్స్, ఒక ల్యాండ్ ఎటాక్ క్రూయిజ్ మిసైల్, యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్ వరుణాస్త్ర ట్రిపుల్ టార్పెడో ట్యూబ్స్ 2, యాంటీ సబ్‌మెరైన్ రాకెట్ లాంచర్లు 2.
గన్స్: ఒక మెలారా 76 ఎంఎం నేవల్ గన్, ఏకే%–%630 గన్స్ 2
ఎయిర్‌క్రాఫ్ట్: 2 హాల్ ధృవ హెలికాప్టర్లు లేదా సీకింగ్ ఎంకే హెలికాప్టర్స్

# జియో హాట్‌స్టార్, సన్ నెక్ట్స్ తదితర ఓటీటీల్లో పీరమల్ ఫైనాన్స్ సమీక్ష

విజయవాడ

పీరమల్ ఫైనాన్స్ 'సమీక్ష' ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్న వినియోగదారుల నిజ జీవిత కథలను సమర్పిస్తూ, ఆర్థిక చేరికను ప్రోత్సహించడంలో, దేశవ్యాప్తంగా వ్యక్తులు, చిన్న వ్యాపారాలను శక్తివంతం చేయడంలో కంపెనీ యొక్క అచంచల నిబద్ధతను హైలైట్ చేస్తుంది. ఆర్థిక అవగాహనను మరింత చేరువ చేసేందుకు ఈ చొరవ పీరమల్ ఫైనాన్స్ లక్ష్యాన్ని బలోపేతం చేస్తోంది. ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో 'సమీక్ష' ప్రారంభించటం ద్వారా, సంస్థ ఆంధ్రప్రదేశ్‌తో సహా దేశవ్యాప్తంగా విస్తృత ప్రేక్షకులకు ఈ కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకురావడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. వీక్షకులకు సౌలభ్యం, సౌకర్యాన్ని అందించాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతోంది. 'హమ్ కాగజ్ సే జ్యాదా నీయత్ దేఖతే హై' అనే నమ్మకంతో రూపొందించిన సమీక్ష, సరైన మార్గదర్శకత్వం, పట్టుదలతో తమ జీవితాలను మార్చుకున్న సాధారణ వ్యక్తుల స్ఫూర్తిదాయక ఆర్థిక ప్రయాణాలను హైలైట్ చేస్తుంది. ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో ప్రారంభించడంతో, పీరమల్ ఫైనాన్స్ మరింత విస్తృతమైన ప్రేక్షకులను చేరుకోవాలని, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌ను లక్ష్యంగా పెట్టుకుంది. బ్రహ్మజీ నిర్వహించిన హృదయపూర్వక, స్ఫూర్తిదాయకమైన ఇంటర్వ్యూలో, కాసోజు చారి జీవిత ప్రయాణం కేంద్ర బిందువుగా నిలిచింది. తన సొంత ఇంటి కలను నెరవేర్చుకునేందుకు ఆయన చూపిన దృఢ సంకల్పం, నైపుణ్యం, అభిరుచిని బ్రహ్మజీ చక్కగా ప్రస్తావించారు. ఆ లోతైన సంభాషణలో, కాసోజు చారి తన కలల ఇంటిని సాకారం చేసుకునే దిశగా చేసిన శ్రమ, ఎదుర్కొన్న సవాళ్ళు, పొందిన విజయాన్ని భావోద్వేగపూరితంగా పంచుకున్నారు. సమీక్ష యూట్యూబ్, జియో హాట్‌స్టార్, సన్ నెక్ట్స్ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో ప్రత్యక్ష ప్రసారం చేయబడటం ద్వారా,




విస్తృత ప్రేక్షకులతో కనెక్ట్ అవుతుంది అలాగే ఆర్థిక చేరిక సందేశాన్ని విస్తరిస్తుంది. ఈ సందర్భంగా పీరమల్ ఫైనాన్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ జగదీప్ మల్లారెడ్డి మాట్లాడుతూ, "మిస్టర్ చారి వంటి కథలు అభివృద్ధి చెందుతున్న భారతదేశ ఆకాంక్షలను ప్రతిబింబిస్తాయి. చిన్న పట్టణాల నుండి వచ్చిన, నైపుణ్యంతో ఎదిగిన స్వీయ నిర్మిత వ్యక్తులు తమ పురోగతి పట్ల గర్వపడతారు. సమీక్ష వంటి కార్యక్రమాలు ఈ ప్రేరణాత్మక ప్రయాణాలను హైలైట్ చేయడమే కాదు, ఇంటి యాజమాన్యం వంటి ఆర్థిక లక్ష్యాలు వ్యక్తిగత విజయ చిహ్నాలుగా ఎలా మారుతాయో కూడా చూపిస్తాయి." అన్నారు. 4.2 మిలియన్లకు పైగా కస్టమర్లకు సేవలు అందిస్తూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న జాతీయ ఎన్బిఎఫ్సీల్లో ఒకటిగా, వెయ్యికి పైగా ప్రదేశాల్లో బలమైన ఉనికితో, పీరమల్ ఫైనాన్స్ ఆంధ్రప్రదేశ్ వంటి మార్కెట్లలో అపారమైన అవకాశాలను చూస్తోంది. 'సమీక్ష' కేవలం కథ చెప్పే మాధ్యమం మాత్రమే కాదు.. ఇది నమ్మకాన్ని పెంపొందించడానికి, స్థానిక ఆకాంక్షలను లోతుగా అర్థం చేసుకోవడానికి, అభివృద్ధి చెందుతున్న భారతదేశ అసలైన అవసరాలకు సమీపంగా ఉండటానికి శక్తివంతమైన మార్గాన్ని సూచిస్తుందని పీరమల్ ఫైనాన్స్ మార్కెటింగ్ హెడ్ అరవింద్ అయ్యర్ అన్నారు.

# క్వాంటం వ్యాలీ అమరావతి ఆవిష్కరణలో ఎల్టీఐమైండ్ ట్రీ భాగస్వామ్యం

అమరావతి

తన మాతృ సంస్థ లార్సెన్ అండ్ టుబ్రోతో కలసి అమరావతిని భారతదేశంలోని ప్రప్రథమ క్వాంటం హబ్ గా రూపొందించేందుకు గ్లోబల్ టెక్నాలజీ కన్సల్టింగ్, డిజిటల్ సొల్యూషన్స్ కంపెని ఎల్టీఐమైండ్ ట్రీ ఒప్పందం చేసుకుంది. ఈ కలయిక అమరావతి క్వాంటం వ్యాలీని భారతదేశంలోని మొట్టమొదటి క్వాంటం టెక్నాలజీ హబ్‌గా అభివృద్ధి చేయడంలో ఎల్టీఐమైండ్ ట్రీ నిబద్ధతను చాటిచెప్తుంది. ఈ కార్యాచరణ ఎల్టీఐమైండ్ ట్రీ, ఎల్ అండ్ టీ ప్రధాన సాంకేతికత, మౌలిక సదుపాయాల భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఐబీఎం వివిధ క్వాంటం పర్యావరణ సంస్థలతో కలిసి ప్రపంచ స్థాయి క్వాంటం టెక్నాలజీ హబ్ గా అమరావతిని గమ్యస్థానంగా రూపొందించుటకు ఎల్టీఐమైండ్ ట్రీ కృషి చేస్తుంది. ఈ పరస్పర సహకార ఒప్పందం ద్వారా, ఎల్టీఐమైండ్ ట్రీ క్వాంటం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ వినూత్న సాంకేతిక పరిజ్ఞానం ఆవిష్కరణ కోసం టెక్ పార్క్ సంస్థలతో కలసి పారిశ్రామిక, సామాజిక ఉన్నతికి వర్తించు ప్రాథమిక శాస్త్ర పరిశోధనలో కీలక భాగస్వామి పాత్రను చేపడుతుంది. ఇక అమరావతి క్వాంటం వ్యాలీ మౌలిక సదుపాయాల రూపకల్పనకు అభివృద్ధి, నిర్వహణకు నిర్మాణం రంగంలోని తమ సాంకేతిక నైపున్యతలను వినియోగించుకుని భారీ ఎత్తున నిర్మాణాలు చేపట్టుటకు ఎల్ అండ్ టీ నాయకత్వం వహిస్తూ, ఆస్తుల సృష్టికి దోహదపడుతుంది. ఈ అమరావతి క్వాంటం వ్యాలీ నందలి కీలక భాగం క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ దీనిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐబీఎం వారితో కలసి ప్రణాళిక రూపొందించింది. ఇది భారతదేశంలో ఊహకందని అతి గొప్ప క్వాంటం కంప్యూటర్ అవుతుందని అంటున్నారు. ఇందుకు అవసరమైన అత్యున్నత భవన నిర్మాణాల రూపకల్పన చేయుటకు, ఇబ్బందుల పరిష్కారానికి ఎల్ అండ్ టీ సంస్థ ఐబీఎంతో కలసి పనిచేస్తుంది. ఈ విశిష్ట ఐకానిక్ కేంద్రం ఏర్పాటుకు ప్రణాళికలు శరవేగంగా రూపొందిస్తూ, ఉజ్వల భవిష్యత్తుకు పటిష్టమైన పునాదులు వేయుటకు సంనద్ధమవుతున్నాయి. ఈ సందర్భంగా ఎల్టీఐమైండ్ ట్రీ సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ వేణు లంబు మాట్లాడుతూ క్వాంటం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా, ఎల్టీఐమైండ్ ట్రీ క్వాంటం కంప్యూటింగ్ సాంకేతికత పరిశోధన, ఇంక్యుబేషన్ ను వినూత్న మార్గాల్లో నిర్వచిస్తుందని అన్నారు. ఈ ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు ఉత్తమ నైపుణ్యతలను పారిశ్రామిక, సామాజిక రంగాలకు వర్తింపచేయుటకు ఎంతో సంతోషిస్తున్నామని తెలిపారు. అమరావతి క్వాంటం వ్యాలీ నేషనల్ క్వాంటం మిషన్‌తో సరిసమానంగా క్వాంటం ప్రయోజనాలు పటిష్టపరచడం లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని అన్నారు.

## వచ్చే మూడ్రోజులు వర్షాలు

-మొదటిపేజీ తరువాయి

గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలకు అవకాశం ఉంది. దీంతో.. ఈనెల 12న ఉమ్మడి కర్నూలు జిల్లాకు ఎల్లో అలర్ట్.. 13న నంద్యాల జిల్లాకు ఆరెంజ్ అలర్ట్, కర్నూలు జిల్లాకు ఎల్లో అలర్ట్.. 14న ఉమ్మడి జిల్లాకు ఆరెంజ్ అలర్ట్.. 15న ఉమ్మడి జిల్లాకు ఎల్లో అలర్ట్‌ను వాతావరణ శాఖ ప్రకటించింది.

**సహాయక చర్యలకు టోల్‌ఫ్రీ నెంబర్లు..**

వర్షాల నేపథ్యంలో సహాయక చర్యల కోసం విపత్తుల నిర్వహణ సంస్థలోని కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101ను సంప్రదించాలని ఆ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ కోరారు. సోమవారానికి కాకినాడ జిల్లా రౌతులపూడిలో 4.2, అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలులో 4.1, అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో 4 సెం.మీ. అత్యధిక వర్షపాతం నమోదైంది.

## పోలీసులకు హైకోర్టు షాక్




అమరావతి

పులివెందుల జెడ్పీటీసీ ఎన్నిక సందర్భంగా వైఎస్సార్‌సీపీ కీలక నేతలు లింగాల రామలింగారెడ్డి, నంద్యాల హేమాద్రిరెడ్డిలపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద తప్పుడు కేసు నమోదు చేసిన పులివెందుల పోలీసులకు హైకోర్టు గట్టి షాక్ ఇచ్చిం ది. వీరిపై నమోదైన కేసులో తదుపరి విచారణ వరకు ఎలాంటి చర్యలు చేపట్టవద్దని సోమవారం ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప ఉత్తర్వులు జారీచేశారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నిక సందర్భంగా ప్రచారం చేస్తున్న తమపై వైఎస్సార్‌సీపీ నేతలు లింగాల రామలింగారెడ్డి, మరికొందరు దాడిచేసి గాయపరిచారంటూ టీడీపీకి చెందిన ధనుంజయ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా పోలీసులు రామలింగారెడ్డి, హేమాద్రిరెడ్డితో పాటు మరికొందరిపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు పెట్టారు. ఇది కొట్టేయాలని కోరుతూ రామలింగారెడ్డి, హేమాద్రిరెడ్డిలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ జ్యోతిర్మయి విచారణ జరిపారు.

**ఎస్సీ, ఎస్టీ కేసు చెల్లదు..**

పిటిషనర్ల తరఫు న్యాయవాది శెట్టిపల్లి దుష్యంత్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే పిటిషనర్లపై తప్పుడు కేసు నమోదు చేశారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గొడవ జరిగితే, దానిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుచేయడం చెల్లదన్నారు. పైగా.. బాధితుడు ఎస్సీ, ఎస్టీ కులానికి చెందిన వ్యక్తి అయితేనే ఆ చట్టం కింద కేసు పెట్టడానికి వీలుంటుందన్నారు. జెడ్పీటీసీ ఎన్నికల్లో పాల్గొనకుండా చేసేందుకే పిటిషనర్లపై పోలీసులు ఈ తప్పుడు కేసు నమోదుచేశారన్నారు. అనంతరం.. పోలీసుల తరఫున పీపీ మెండ లక్ష్మీనారాయణ వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. ఈ వ్యవహారంలో లోతుగా విచారణ జరపాల్సి ఉందన్నారు. ఉప ఎన్నికను దృష్టిలో పెట్టుకుని పిటిషనర్లపై తదుపరి విచారణ వరకు ఎలాంటి చర్యలు చేపట్టవద్దని పోలీసులను ఆదేశించారు. తదుపరి విచారణను ఈనెల 13కి వాయిదా వేశారు. ఈలోపు ఫిర్యాదుదారు ధనుంజయకు నోటీసులు అందజేయాలని పీపీకి సూచించారు.

## సరుకు రవాణాకు..

## లాజిస్టిక్స్ కార్పొరేషన్

-మొదటిపేజీ తరువాయి

శాటిలైట్ టౌన్‌షిప్పులను అభివృద్ధి చేయాలి. దీనివల్ల కొత్తగా మరిన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. తద్వారా సంపద సృష్టి జరుగుతుంది. ఈ తరహా సమీకృత అభివృద్ధి ఎక్కడెక్కడ చేయగలమో.. ఏవిధంగా చేయగలమో బ్లూ ప్రింట్ సిద్ధం చేసుకోవాలి. ఇదే సమయంలో సరుకు రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలి. రోడ్డు, రైలు, ఎయిర్‌కార్గో, ఇన్‌ల్యాండ్, మారిటైం కార్గోలకు మన రాష్ట్రమే కేంద్రంగా ఉండాలి. తక్కువ వ్యయమయ్యే మార్గం ద్వారా సరుకులను రవాణా చేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఉత్తర–దక్షిణాది రాష్ట్రాలకు వెళ్లాలంటే మన రాష్ట్రమే కేంద్రం. ఇలాంటి పరిస్థితుల్లో మన వద్ద అన్ని రకాల సరుకు రవాణా మార్గాలు అందుబాటులో ఉంటే.. అభివృద్ధి వేగంగా జరుగుతుంది. పోర్టులు, ఎయిర్‌పోర్టులకు అనుసంధానంగా నేషనల్ హైవే కనెక్టివిటీ, రైల్ కనెక్టివిటీ ఉండేలా చూసుకోవాలి. కేంద్రం వద్ద నేషనల్ హైవేలకు, రైల్వే మార్గాలకు నిధుల కొరత లేదు. మనం ప్రణాళికలు సిద్ధం చేసుకుని ప్రతిపాదనలు పంపితే ఇవ్వడానికి కేంద్రం సిద్ధంగా ఉంది. దీనిని మనం సద్వినియోగం చేసుకోవాలి' అని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**మౌలిక సదుపాయాల చోదకశక్తిగా..**

రాష్ట్రంలో వివిధ మార్గాల ద్వారా చేపట్టే సరకు రవాణాను సమర్థంగా నిర్వహించేందుకు లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు. ఇది గ్రోత్ ఇంజన్ మాదిరిగా ఉండాలని తెలిపారు. పోర్టులు, ఎయిర్‌పోర్టుల సమీపంలో శాటిలైట్ టౌన్ షిప్పుల అభివృద్ధికి సంస్థలను గుర్తించి పీపీపీ విధానంలో చేపట్టాలని సూచించారు. ఇదే తరహాలో 175 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసుకుంటున్న ఎంఎస్‌ఎంఈ పార్కుల వద్ద కూడా శాటిలైట్ టౌన్‌షిప్పులను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు చేయాలి. కుప్పం, దగదర్తి విమానాశ్రయాల పనులను వేగవంతం చేయాలి' అని చెప్పారు.

**క్రూయిజ్ టెర్మినళ్లు..**

పెట్టుబడులను మరింతగా ఆకర్షించేందుకు వీలుగా మారిటైం విధానంలో మార్పులు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. పోర్టులు, టెర్మినల్స్, షిప్ బిల్డింగ్ యూనిట్లు, అంతర్గత జల రవాణా మార్గాలు, క్రూయిజ్ టెర్మినళ్ల ఏర్పాటుకు మార్గం సుగమం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రం అమలు చేస్తున్న షిప్ బిల్డింగ్ క్లస్టర్ స్కీం పాలసీలో మార్పులు చేసుకోవాలని అధికారులు చెప్పారు. ఇందుకు ముఖ్యమంత్రి అంగీకరించారు. మచిలీపట్నం, మూలపేట, చినగంజాం వంటి ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్ యూనిట్ల ఏర్పాటుకు కొన్ని సంస్థలు ముందుకొచ్చాయని అధికారులు తెలిపారు. దీనిపై సీఎం స్పందించారు. 'షిప్ బిల్డింగ్ యూనిట్ల ఏర్పాటుకు ఎక్కడ అనువుగా ఉందో చూడాలి. స్థానిక మత్స్యకారులకు ఇబ్బంది లేకుండా చూడాలి. కంటైనర్ పోర్టుల ఏర్పాటు, అభివృద్ధిపై మరింత దృష్టి పెట్టాలి' అని స్పష్టం చేశారు.

**డ్రోన్ల పర్యవేక్షణతో రౌడీషీటర్లలో వణుకు పుట్టించాలి**

డ్రోన్ల పర్యవేక్షణతో రౌడీషీటర్లలో వణుకు పుట్టించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సోమవారం వెలగపూడి సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ(ఆర్‌టీజీఎస్)ని ఆయన సందర్శించారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు సిద్ధం చేసిన ఆన్‌లైన్ పోర్టల్ 'అవేర్' డ్యాష్ బోర్డు 2.0ను ప్రారంభించారు. జలాశయాల్లోని నీటి నిల్వలను ఆన్‌లైన్‌లో పరిశీలించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీని కూడా తిలకించారు. అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. జీరో మలేరియా లక్ష్యంతో వైద్య ఆరోగ్య శాఖ పనిచేయాలన్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

మంగళవారం 12 ఆగస్టు 2025




www.viswam voice.com

# తానేటివనితపై విమర్శనాత్మక పోస్టర్‌ను ఖండిస్తున్నాం

**సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**ఈ కూటమి ప్రభుత్వంలో అత్యాచారాలలో సుపరిపాలన.. తొలి అడుగులు..**

**వైసిపి యస్.సి సెల్ జిల్లా అధ్యక్షులు సాలి వేణు డిమాండ్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మాజీ హోం మంత్రి తానేటి వనిత పై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పోస్టులు పెడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వైసిపి యస్.సి సెల్ జిల్లా అధ్యక్షులు సాలి వేణు డిమాండ్ చేశారు. సోమవారం తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఈ సంఘటనపై వినతిపత్రం ఇచ్చారు. అనంతరం రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇంఛార్జి, రాష్ట్ర మాజీ హోమ్ శాఖామంత్రి డా. తానేటి వనిత పై నల్లజర్ల గ్రామానికి చెందిన సవలం రామకృష్ణ,మద్దిపాటి మహేష్, దేవరపల్లి మండలం, లక్ష్మీపురం గ్రామానికి చెందిన నగ్గిన నాగేంద్ర, అనే వ్యక్తులు ఫేస్ బుక్ లో ఉద్దేశ్యపూర్వకంగా, కక్షపూరితంగా ఏకవచనంతో అవమాన పరుస్తూ "వనితా ఇంట్లో కూర్చొని రాసుకో కవితో" అని వ్యంగ్యంగా కించపరుస్తూ ఒక మాజీ హోం మంత్రి ఫోటో పెట్టి మరి విమర్శనాత్మకంగా ఒక పోస్టర్ తయారు చేసి సోషల్ మీడయాలో తన స్వంత అకౌంట్ నుండి పోస్టు చేశారని తెలిపారు. ఈనెల 7వ తేదీన సుమారు రాత్రి 11 గంటల సమయంలో నల్లజర్ల గ్రామానికి చెందిన సవలం రామకృష్ణ, పోస్టు చేయగా దానిని కావాలని అవమానపరుస్తూ, అవమానిచాలనే ఉ ద్దేశ్యంతో నేకూరి చంద్రం, గురిఈనెల 8వ తేదీన ఉదయం గం.11లకు షేక్ చేసి దానికి మిగిలిన సోషల్ మీడియా వారు అసభ్య కామెంట్ పెట్టడానికి కారణం అయ్యారని పేర్కొన్నారు. ఫేస్ బుక్ కామెంట్స్ లో వ్రాయడానికి వీలులేని భాష ఉపయోగిస్తూ విమర్శలు చేశారని వివరించారు. ఉద్ధేశ్యపూరితంగా సోషల్ మీడియాలో పోస్టు చేసిన "సవలం రామకృష్ణ" షేర్ చేసిన నేకూరి చంద్రం, వేళ్ళచింతలగూడెం కు చెందిన మద్దిపాటి మహేష్ , లక్ష్మీపురం గ్రామానికి చెందిన సర్జన నాగేంద్ర అనే వారిపై చట్టపరంగా తగు చర్యలు తీసుకొవాలని, ఇలాంటి సంఘటన లు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**కూటమి ప్రభుత్వం అక్రమాల తొలి అడుగు వేసింది**

కూటమి ప్రభుత్వ ఏర్పడిన తర్వాత దళితులపైన, మహిళల పైన అత్యాచారాలు దాడులు ఎక్కువయ్యాయని పేర్కొన్నారు. గోపాలపురం మండలంలో కూటమి ప్రభుత్వం సరికొత్త రాజకీయానికి తెరతీస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నల్లజర్ల గ్రామానికి చెందిన ముప్పిడి పెద్దిరాజు అనే వ్యక్తి 20 సంవత్సరాలుగా రోడ్డు ప్రక్కన షాపు ఏర్పాటు చేసుకొని కొబ్బరి బొండాల వ్యాపారం చేసుకుని తన కుటుంబంతో జీవిస్తున్నాడని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రోడ్డు ప్రక్కన ఉన్న షాపు ఖాళీ చేయించాలని రెవెన్యూ, అధికారులు పోలీసు అధికారులు పెద్దిరాజులు బెదిరించడంతో మానసిక హింస తట్టుకోలేక ఆందోళన చెంది పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపారు. బాధ్యత కుటుంబానికి వైసీపీ నాయకులు మానవత్వంతో అండగా ఉండి అతని కుటుంబానికి 10 లక్షలు నష్టపరిహారం అందించే విధంగా కృషి చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం మద్యం మాఫియా, ఇసుక మాఫియా, దళితులపై దాడులు,మహిళలపై అత్యాచారాలలో సుపరిపాలనలో తొలి అడుగులు వేస్తోందని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని సైతం కూటమి నాయకులు విమర్శిస్తున్నారని అన్నారు .సంక్షేమ సారధి బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు మతి భ్రమించి విమర్శిస్తున్నారని అన్నారు. జగన్ ను ముద్దాయి అని ఖైదీ అని విమర్శిస్తుంటారని అయితే ముద్దాయికి ఖైదీకి కూడా తేడా తెలియని ఎమ్మెల్యే వెంకట రాజు అని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్నారని ఆయనను ముద్దాయి అనాలా ఖైదీ అనాలా అని ప్రశ్నించారు. ఖైదీ అయితే 420 చంద్రబాబు నాయుడు అనాలని పేర్కొన్నారు. కూటమి నాయకుల అరాచకాలను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశం ప్రతాప్ నేని వాసు, రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి వాసంశెట్టి పరమేశ్వరరావు, అప్పారావు, మళ్లీ పూడి సలీం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం మండలం శ్రీ కృష్ణపట్నం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి పరీక్షలు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను సోమవారం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు రాయుడు సూర్య సుందర్ ఆహ్వానంతో ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ పదోతరగతి కీలకమని ఈ ఏడాది అంతా ఎంతో ఇష్టపడి చదివి ఈ ఏడాది పరీక్షలలో మండలంలో అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు అసోసియేషన్ తరుపున మంచి బహుమతులు అందజేస్తామని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మహ్మద్ అక్బర్ మాట్లాడుతూ స్కూల్ విద్యార్థులకు సహకరించిన పీఎంపీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ మండల అధ్యక్షులు బుడ్డిగ అప్పారావు, కార్యదర్శి కాపా సత్తిబాబు, కోశాధికారి ఏ నాగేశ్వరరావు, డి వీర్రాజు,డి గోపి,వి శ్రీనివాస్,జి రత్నకుమార్, సీహెచ్ శేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు రావిపూడి సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నగర అభివృద్ధికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శక్తి వంచన లేకుండా కృషి

**- పేపరు మిల్లు పరంపర పేరిట దోపిడీ మాటేమిటి**

**- తప్పు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతోంది**

**- మీడియా సమావేశంలో మజ్జి రాంబాబు,తవ్వా రాజా**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** గత ఐదేళ్లు అధికారంలో ఉన్న వైకాపా ప్రజా ప్రతినిధులు నగరానికి, ప్రజలకు చేసిందేమీ లేకపోయినా... ప్రస్తుతం నగరాభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను చూసి వైకాపా వారు ఓర్వలేక పోతున్నారని టీడీపీ రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, ఛాంబర్ అధ్యక్షులు తవ్వా రాజా అన్నారు. ఈ మేరకు స్థానిక ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ముందుగా మజ్జి రాంబాబు మాట్లాడుతూ రాజమండ్రిలో ఆదిరెడ్డి కుటుంబానికి ఒక బ్రాండ్ ఉందన్నారు. దాన్ని మరింత కాపాడుకునేవిధంగా తనను భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు చేతన్నెంత మేరకు శక్తివంచన లేకుండా మంచి చేయాలన్న ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కృషిచేస్తున్నారని అన్నారు. చాలా పనులు వేగంగా చేస్తున్నారని... అయినా సరే భరత్ రామ్ తట్టుకోలేక విమర్శలు చేస్తూనే ఉన్నారన్నారు. చివరకు అయన రాసిచ్చిన స్క్రిప్ట్ నిజమనుకుని ఒకటి రెండు ఛానల్స్ లో కూడా వార్తలుగా ప్రసారం చేయడం చూసి నవ్వొస్తోందన్నారు. వైసిపి హయాంలో గుప్పెడు ఇసుక కావాలంటే కూడా దొరికేది కాదని, ఇల్లు కట్టుకోవాలంటే ఒక లారీ ఇసుకకు 25 వేలనుంచి 40వేల చొప్పున ఇవ్వాల్సి వచ్చేదని, ఈ విషయం మరిచిపోయి మాట్లాడ్డం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక లారీ ఇసుక 4 వేల రూపాయలకే దొరుకుతోందన్నారు. దీన్ని చూసి ఓర్వలేక మాజీ ఎంపీ భరత్ రామ్ లేనిపోని విమర్శలు చేస్తున్నారని, ఏద్కెనా ఆయన చేయలేడు .. ఎవరైనా చేస్తే ఓర్వలేడు అన్నట్లుగా ఆయన వ్యవహారం శ్కెలి ఉందన్నారు. మద్యం గురించి భరత్ రామ్ ఏదేదో మాడ్లాడుతున్నారని.. వైసిపి ప్రభుత్వంలో నకిలీ బ్రాండ్ల ద్వారా మద్యం అమ్మించి ఎంతోమంది ఆరోగ్యాలను పాడుచేశారని, చాలామంది ప్రాణాలు కూడా కోల్పోయారని .. ఇప్పటికీ చాలామంది రోగాలతో కాలం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరి కూటమి ప్రభుత్వం వచ్చాక నకిలీ మద్యం బ్రాండ్లను పూర్తిగా తొలగించి, ఒరిజనల్ బ్రాండ్లను అందుబాటులోకి తేవడం జరిగిందని, అయినా సరే విమర్శలు చేయడం వింతగా ఉందన్నారు. ఏదోరకంగా ఎదుటివాళ్లపై పడి ఏడవడం తప్ప మరొకటి భరత్ రామ్‌కి చేతకాదని దీన్ని బట్టి అర్ధం అవుతోందన్నారు.

**కమిషన్ల పెంపు గురించి చెప్పాలంటే ...**

ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు మెరుగుపరిచి నిత్యం పర్యవేక్షణ చేయడం ద్వారా ఆసుపత్రికి వస్తే మంచి వైద్యం దొరుకుతుందని చాలామంది ప్రభుత్వ ఆసుపత్రికి ధ్కెర్యంగా వస్తున్నారని తెలిపారు. ఫలితంగా ఒపి కూడా పెరిగిందని, చాలామంది ఆనందం వ్యక్తంచేస్తున్నారన్నారు. దీన్ని కూడా తట్టుకోలేక భరత రామ్ విమర్శలు చేయడాన్ని ఏమనుకోవాలని ప్రశ్నించారు. ఆరోగ్య శ్రీకి కార్డులు చూడడం లేదని ప్రభుత్వ ఆసుపత్రికి రావడం వలన ఒపి పెరిగిందా..? ఇలా విమర్శించడానికి సిగ్గుండాలన్నారు. ఆరోగ్యశ్రీ కార్డులు ప్రయివేటు ఆసుపత్రులలో చూసే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందన్నారు. ఏదో విమర్శించాలి... అనే ధోరణి తప్ప భరత్ రామ్ వాస్తవాన్ని జీర్ణించుకోలేక పోతున్నారని విమర్శించారు. పేపరు మిల్లు వేతన ఒప్పందం గురించి కార్మికులు ఎంత మొరపెట్టుకున్నా వైసిపి హయాంలో చేయలేదని, పైగా పరంపర పేరుతొ కోట్ల రూపాయలు చేతులు మారలేదా.. అని ప్రశ్నించారు. చౌదరిని అడ్డుపెట్టుకుని ఎంత దోచేసారో కార్మికులను అడిగితె చెబుతారని... ఒకసారి పేపర్ మిల్లు దగ్గరకు వెళ్లి చూస్తే తెలుస్తుందన్నారు. పేపరు మిల్లు కార్మికులకు వేతన ఒప్పందం భరత్ రామ్ చేయలేదని, ఎమ్మెల్యే వాసు చేస్తే ఓర్వలేక ఏడుస్తున్నారని మండిపడ్డారు. పేపర్ మిల్లు కార్మికులను ఎలా మభ్యపెట్టారో... సెంట్రల్ విజిటబుల్ మార్కెట్ తరలిస్తామని కూడా నమ్మించి ఏమీ చేయలేదని గుర్తు చేశారు. ఇప్పుడు మ్మెల్యే వాసు చేసి చూపిస్తున్నారని, అయినాసరే దాన్ని భరత్ రామ్ తట్టుకోలేక పోతున్నారని అన్నారు. రాజకీయాల్లో మంచిని మంచిగా చూడాలనది, అది భరత్ రామ్‌కు రావడం లేదన్నారు. భరత్ రామ్ వెనుక తిరిగే నాయకుడి వలన అన్యాయానికి గురైయిన ఓ మహిళ ఎమ్మెల్యే వాసు దగ్గరకు వచ్చి కన్నీళ్లతో మొరపెట్టుకుందని, మరి ఆ వ్యక్తిని సస్పెండ్ చేసి ఎందుకు చిత్తశుద్ధి చాటుకోలేకపోయారని భరత్ రామ్‌ను ప్రశ్నించారు. ఇటీవల జరిగిన జిల్లా ఎస్సీ సెల్ సమావేశానికి భరత్ రామ్‌ను ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు. ఇలా చెబుతూ పోతుంటే చాలా విషయాలున్నాయని, ఎదుటివాళ్ళకు పడి ఏడవడం కాకుండా మనం ఏ తప్పులు చేసాం, ఇంకా చేస్తున్నాం అని ఆత్మ విమర్శ చేసుకుని సరిద్దిద్దుకుంటే మంచిదని సలహా ఇచ్చారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు తవ్వా రాజా మాట్లాడుతూ ఆదిరెడ్డి కుటుంబం అంటేనే ముందుగా అందరికీ సేవా కార్యక్రమాలు గుర్తుకు వస్తాయన్నారు. ఆ కుటుంబం నిత్యం ప్రజా సేవలోనే తరిస్తూ ఉంటుందన్నారు. ఆదిరెడ్డి శ్రీనివాస్ ఎమ్మెల్యే అయిన తరువాత ప్రభుత్వం తరపున, అలాగే వారి భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున, వివిధ సంస్థ సిఎస్ఆర్ నిధులతో అనేక కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. నగరంలో ఇప్పటి వరకూ సిఎంఆర్ఎఫ్ ద్వారా 206 మందికి రూ. 2,27,75,099, వివిధ సంస్థల సిఎస్ఆర్ నిధుల ద్వారా 11 కార్యక్రమాలకు రూ. 3,95,55,012 కోట్లు, నగరంలోని 140 అభివృద్ధి కార్యక్రమాలకు రూ. 43,26,99,900, భవానీ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా రూ. 60,45,000 సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే ఎంపీ నిధులు రూ. 1,60,00,000 తో పూలే భవన్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. గోదావరి రివర్ ఫ్రంట్‌కు రూ. 12 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. అలాగే కూటమి నాయకులందరినీ కలుపుకుంటూ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఆర్యాపురం, జాంపేట కో ఆపరేటివ్ బ్యాంకులకు పాలక వర్గాలు, ప్రభుత్వ ఆసుపత్రికి అభివృద్ధి కమిటీ, 8 యుపిహెచ్‌సిలకు అభివృద్ధి కమిటీలు, 9 మంది రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవులు, 36 మందితో మసీదు, బరియల్ గ్రౌండ్ కమిటీలు వేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం 14 దేవాలయాలకు కమిటీలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వేయడం జరుగుతోందని, ఇదరంతా ఆయన సమర్ధతతకు, కలుపుగోలు తనానికి నిదర్శనమని తవ్వా రాజా పేర్కొన్నారు. మీడియా సమావేశంలో నాయకులు కడియాల వీరబద్రరావు, కదలి రామకృష్ణ, తంగెళ్ళ బాబీ, బుడ్డిగ రవి, పోలాకి పరమేష్, శనపతి సత్తిబాబు, పిల్లి శ్యామ్, ఆడారి లక్ష్మీ నారాయణ, కడియాల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహాన్ని పగలకొట్టిన వారిని కఠినంగా శిక్షించాలి

**- మత్సేటిప్రసాద్ ,కామినిప్రసాద్ డిమాండ్**



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** బొమ్మూరు గాంధీ సెంటర్లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ముక్కుపై మరియు చెంపపై సిమెంట్ రాయితో గుద్దడం వలన తల క్రింద మెడ భాగం వరకు విరిగిపోయింది ఈ విగ్రహాన్ని 2008లో ఏర్పాటు చేసిన బొమ్మూరు మాజీ ఉప సర్పంచ్ కామిని ప్రసాద్ చౌదరి తెలియజేయగా అక్కడికి వెళ్లి సంబంధిత బొమ్మూరు సి.ఐ కాశీ విశ్వనాథ్ కు విషయం తెలియ చేసిన వెంటనే ఎస్ ఐ అంకారావు, పోలీస్ సిబ్బందితో చేరుకుని ప్రక్కనే చర్చ్ లో వున్న సి సి ఫుటేజ్ పరిశీలించి 2 లేక 3 రోజులలో ముద్దాయిని పట్టుకుంటామని తెలిపారు.గాంధీ విగ్రహన్ని శుభ్రం చేసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కామిని భాస్కర్, పెనుముచ్చి సురేష్ కుమార్, వల్లేపల్లి ప్రసాద్( బాబు కాన్ చౌదరి) మద్దాల అను, గజ్జి సత్తిబాబు, జగతా అచ్యుతరామయ్య, మద్దిపోటి సత్తిబాబు,కోట్ల దుర్గ, దాసరి నాని, ఈనాడు సతీష్, తాతాలు నాయుడు తదితరులు వున్నారు.

## గోదావరి బాలోత్సవం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఉత్తమ ప్రతిభను కనభరిచిన ఆదిత్య విద్యార్థులు**

**పలు సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు,చిత్రలేఖన పోటీలు**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** గోదావరి బాలోత్సవం, చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్ట్ మరియు మనం ఆర్ట్స్ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని వివిధ రకములైన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా దేశభక్తి అభ్యుదయ గీతాలాపన సోలో జాతీయ ఉద్యమ నాయకుల వేషధారణ డైలాగ్స్ మరియు చిత్రలేఖన పోటీలను ఆదివారం స్థానిక దానవైపేట మున్సిపల్ హై స్కూల్ నందు నిర్వహించారు. దానిలో భాగంగా ఆదిత్య స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ విద్యార్థినీ విద్యార్థులు మొదటి సంవత్సరం మరియు తృతీయ సంవత్సరం విద్యార్థులు ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు ఇందులో భాగంగా యానిమేషన్ ఫస్ట్ ఇయర్ కర్రీ మేఘన ఏకపాత్రాభినయం భరతమాతగా తన ప్రతిభను కనపరిచి మొదటి బహుమతి సాధించింది అదేవిధంగా తృతీయ సంవత్సరం చదువుతున్న మట్టా నాగ సతీష్, డ్రాయింగ్ కాంపిటీషన్లో మొదటి బహుమతిని చిట్టి కళ్యాణ్, దుర్గా సత్య ప్రసాద్, ద్వితీయ బహుమతిని సాధించి ఉన్నారు. గీతాలాపనలో భాగంగా తెలుగు అధ్యాపకురాలు బేటీ విమల ద్వితీయ బహుమతిని అందుకున్నారు.ఈ విద్యార్థులు కనబరిచిన ప్రతిభకు ఆదిత్య కళాశాల డైరెక్టర్ గంగిరెడ్డి, యానిమేషన్ ప్రిన్సిపాల్ ఎం చంద్రశేఖర్,ఎన్ఎస్ఎస్ డీన్ నాగేశ్వరరావు,డాక్టర్ బి హెచ్వి రమాదేవి,విద్యార్థులను ప్రశంసించారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

# దొంగ ఓట్ల చేరికతో వ్యవస్థ భ్రష్టుపట్టించిన బిజెపి

**ప్రజాస్వామ్యానికి కాకుండా మోడీకి ఈసి కాపు కాస్తోంది: మార్టిన్ లూథర్**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** బీజేపీ అధికార దాహానికి వజ్రాయుధం లాంటి పవిత్రమైన ఓటు దుర్వినియోగం అవుతోందని పిసిసి ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్ విమర్శించారు. ఈమేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు, సమానత్వం ప్రస్ఫుటంగా కనిపించేది ఒక ఓటు విషయంలోనే అని పేర్కొన్నారు. ఒక పూట కూడా తిండి దొరకని పేదవాడికైనా, లక్షల కోట్లు ఉన్న ధనవంతుడికైనా ఓటు దగ్గర సమానమే అని ఆయన గుర్తుచేశారు. రాజ్యాంగం మనకిచ్చిన పవిత్రమైన ఓటు బీజేపీ అధికార దాహానికి దుర్వినియోగం అవుతోందని ఆయన విచారం వ్యక్తం చేశారు. దొంగ ఓట్ల చేరికతో వ్యవస్థ భ్రష్టుపట్టిందని, దొడ్డిదారిలో బీజేపీ గెలుపు కోసం ఎన్నికల కమిషన్ నే కలుషితం చేశారని మార్టిన్ లూథర్ విమర్శించారు. ప్రజాస్వామ్యానికి కాపు కాయాల్సిన ఈసి, మోడీకి కాపు కాస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. ఎన్నికల కమిషన్ తీరు చూస్తే మేడిపండు చందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. స్వతంత్ర వ్యవస్థ కాస్త బీజేపీ చేతిలో కీలుబొమ్మగా మారిందని, ఆర్ ఎస్ ఎస్ లాంటి అనుబంధ సంస్థల జాబితాలో ఈసి కూడా భాగమైందని ఆయన విమర్శించారు.ఇవ్వాళ దేశంలో ఎన్నికల కమిషన్ అంటే 'ఎలక్షన్ చోర్ కమిషన్' గా మారిపోయిందని ఆయన విమర్శించారు. రాహుల్ గాంధీ బయటపెట్టిన నిప్పు లాంటి నిజాలపై సమాధానం చెప్పే దమ్ములేక, మోడీ ఓట్ల దొంగ కాబట్టే మౌనంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు.డిక్లరేషన్ అంటూ వెనకుండి నాటకాలు ఆడిస్తున్నారని, మోడీకి జీహుజూర్ అనకపోతే.. రాహుల్ గాంధీ సంధించిన 5 ప్రశ్నలపై ఈసి వెంటనే సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. డిజిటల్ ఓటర్ జాబితా ఎందుకు ఇవ్వడం లేదని, సిసిటివి ఆధారాలు ఎందుకు నాశనం చేశారని, నకిలీ ఓటర్ల జాబితా ఎందుకు తారుమారు అయిందని ఆయన ప్రశ్నించారు. ప్రతిపక్ష నేతలను ఎందుకు బెదిరిస్తున్నారు ? బీజేపీకి ఎన్నికల సంఘం ఏజెంట్ గా మారిందా ? ఈసి స్వతంత్ర వ్యవస్థే అయితే, ప్రజాస్వామ్యం ఈసికి ముఖ్యం అనుకుంటే, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేవనెత్తిన సందేహాలకు బదులివ్వా లని రాహుల్ గాంధీ ప్రారంభించిన ఓట్ చోర్ క్యాంపెయిన్ ను, ఆంధ్రప్రదేశ్ లో సైతం కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రతి గడపకు చేరుస్తామని మార్టిన్ లూథర్ తెలిపారు. ఓట్ల దొంగ మోడీ తీరును, బీజేపీ కోసం అధికార దుర్వినియోగం చేసిన ఎన్నికల కమిషన్ వైఖరిని ఎండగడతామని పేర్కొన్నారు.



## ఎడిటర్ వాయిస్

# అంతరిక్ష రంగంలో భారత్ నేపథ్యం

“విక్రం సారాభాయ్ ని భారత అంతరిక్ష పరిశోధనా వ్యవస్థకు పితామహుడిగా” అభివర్ణిస్తారు. 1957లో రష్యా మొట్టమొదటి శాటిలైట్ అయిన స్పుత్నిక్‌ను ప్రయోగించి నపుడు శాటిలైట్ యొక్క ఆవశ్యకతను అప్పటి ప్రధాన మంత్రి అయిన నెహ్రూకు వివరించి, 1962లో, భారత అణుశక్తి వ్యవస్థ పితా మహుడయిన హోమీ భాభా పర్యవేక్షణలో ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్‌ను ఏర్పరచాడు విక్రం సారాభాయ్. కేరళలో త్రివేండ్రం వద్ద తుంబా ఈక్వటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషన్ నెలకొల్పి అమెరికా, రష్యాల నుండి దిగుమతి చేసుకున్న రాకెట్లను ప్రయోగిస్తూ ఉపరి తలాన్ని అధ్యయం చేయడం మొదలు పెట్టారు. అనతికాలంలోనే భారతదేశం స్వదేశీయంగా పూర్తి స్థాయి రాకెట్లను తయారు చేసి, ఉపరితల అధ్యయంలో పురోగతి సాధించింది. ఉపగ్రహాలను తయారు చేయడమే కాకుండా వాటిని ప్రయోగించే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉండాల్సిన ఆవశ్యకతను గుర్తించిన సారాభాయ్, ఉపగ్రహ వాహకనౌక రూపకల్పన మొదలు పెట్టాడు. అలా తయారైనదే సెటిలైట్ లాంచ్ వెహికిల్. ఇస్రో తయారు చేసిన తొలి పూర్తిస్థాయి ఉప గ్రహానికి భారత గణిత, ఖగోళ శాస్త్రవేత్త అయిన “ఆర్యభట్ట” పేరు పెటారు. భారత దేశపు మొట్ట మొదటి ఉపగ్రహం ఆర్యభట్టను 1975 ఏప్రిల్ 19న అప్పటి సోవియట్ యూనియన్ నుండి విజయ వంతంగా ప్రయోగించారు. ఇన్‌శాట్ లేదా భారత జాతీయ ఉపగ్రహ వ్యవస్థ అనేది సమాచారం, వాతావరణం, ప్రసారాలు మొదలయిన బహుళ ప్రయోజనాల కోసం ఇస్రో తయారు చేసిన ఉపగ్రహాల శ్రేణి. 1983లో మొదలయిన ఇన్‌శాట్, ఆసియా, పసిఫిక్ దేశాల్లో అతిపెద్ద ఉపగ్రహాల వ్యవస్థ. ప్రస్తుతం 199 ట్రాన్స్ పాండర్లతో భారతదేశం లోని దాదాపు అన్ని టెలివిజన్, రేడియోలకు మాధ్యమంగా ఉన్న ఈ ఉపగ్రహాలను కర్నాటకలోని హస్సన్, భోపాల్ ల నుండి అనుక్షణం పర్యవేక్షిస్తుంటారు. తద్వారా అంతరిక్ష పరిశోధనల్లో మన దేశం ఎంతో ముందంజలో ఉందని కొనియాడారు. అంతరిక్ష ప్రయోగాల కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడతారని ప్రశ్నించే వారికి... దీపావళి పండుగ కోసం పటాసులు కాల్చడానికి దాదాపు 600 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తారనేది ఒక అంచనా ఉందని, అయితే మంగళయాన్ ప్రయోగం కోసం ఇస్రో కేవలం వెయ్యి కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి విజయం సాధించడం గొప్ప పరిణామమని ఆయన ధీటైన సమాధానం చెప్పారు. ప్రపంచ దేశాలు చేయలేని సాహసం ఇస్రో చేపట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మంగళయాన్ సక్సెస్‌తో భారత్ ప్రపంచ దేశాల సరసన చేరిందని వెల్లడించారు. అంతరిక్ష రంగంలో అధునాతన సామర్థ్యాలు కలిగి ఉన్న కొన్ని దేశాలలో భారత్ ఒకటి. భారత్ లో ప్రతిష్ఠాత్మక ప్రయోగ కేంద్రాలు ఉన్నాయి...1.తుంబా: కేరళలో తిరువనంత పురం సమీపాన భూ అయస్కాంత రేఖకు దగ్గరలో ఉన్న తుంబాలో 1962లో మొదటి రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని నిర్మించారు. అప్పటి శాస్త్రవేత్తలలో అబ్దుల్ కలాం ఒకరు. మొదట కేవలం రాకెట్ల ప్రయోగ కేంద్రముగా ఉన్న తుంబా నెమ్మదిగా రాకెట్లకు అవసర మయిన ప్రొపెల్లర్లు, ఇంజన్లు తయారు చేసి అమర్చ గలిగి పూర్తిస్థాయి రాకెట్ నిర్మాణ కేంద్రంగా తయారయింది. 2.శ్రీహరి కోట: భారత దేశంలో ఉపగ్రహాల ప్రయోగానికి అత్యంత అనువయిన ప్రదేశ మయిన శ్రీహరికోట నెల్లూరు జిల్లాలో సూళ్ళూరుపేట దగ్గర ఉంది. ఈ అంతరిక్ష కేంద్రం పేరు “సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం”. దీనినే “షార్” అని కూడా పిలుస్తారు. ఇది భారతదేశం లోని ఉపగ్రహ ప్రయోగ కేంద్రం. ఇక్కడనుండి ఎన్నో పి.ఎస్ ఎల్. విబీ జి.ఎస్.ఎల్.వి ఉప గ్రహాలను విజయ వంతంగా ప్రయోగించారు. ప్రస్తుతం ఇక్కడ రెండు లాంచ్ ప్యాడ్‌లు ఉన్నాయి. ఈ రెండిటి వల్ల ప్రతి ఏడాది 6 శాటిలైట్లను ప్రయోగించే వీలు ఉంది. 3.బలేశ్వర్ ఒరిస్సాలో ఉంది. శ్రీహరికోటలో ఉన్నట్లు ఇక్కడ శాటిలైట్ల ప్రయోగానికి సౌకర్యాలు లేకున్నా, దీనిని ప్రధానంగా క్షిపణులను ప్రయోగించుటకు ఉపయోగిస్తారు. 2005లో రెండవ లాంచి ప్యాడు ఆపరేషను, 2008 లో చంద్రయాన్, 2014లో మంగళ్ యాన్, 2016లో పునర్వినియోగ లాంచి వాహనపు తొలి పరీక్ష, 2016లో ఒకే రాకెట్టుతో 20 ఉపగ్రహాల ప్రయోగం - అప్పటికి ఇది ఇస్రో రికార్డు, 2017లో ఒకే రాకెట్టుతో 104 ఉపగ్రహాల ప్రయోగం - ఇది ప్రపంచ రికార్డు 2017 - జిఎస్ఎల్‌వి మార్క్ 3 ప్రయోగం, దేశీయంగా అభివృద్ధి చేసిన అత్యంత శక్తివంతమైన క్రయోజెనిక్ ఇంజను విజయ వంతమైంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# జాతి నిర్మాణానికి యువశక్తి కీలకం




జాతి నిర్మాణం లో యువత పాత్ర చాలా కీలకం అన్నది నిర్వి వాదాంశం. సమాజ ప్రగతిలో యువత పాత్ర ప్రాధాన్యాన్ని గుర్తించి ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 17 డిసెంబర్ 1999 న ప్రతి ఏటా ఆగస్ట్ 12 వ తేదీన అంతర్జాతీయ యువ జన దినోత్సవాన్ని నిర్వహించాలని తీర్మానించింది. 2000 సంవత్సరం నుంచి ఇది అమలు లోనికి వచ్చి, మొదటి అంతర్జాతీయ యువ దినోత్సవం 2000 ఆగస్టు 12 లో జరిగింది. ఐక్యరాజ్యసమితి యువత కోసం చేపట్టిన ప్రపంచ కార్యాచరణ కార్యక్రమం పట్ల యువతకు అవగాహన కలిగించేందుకు అంతర్జాతీయ యువ దినోత్సవాన్ని ప్రకటిం చింది. ఈ దినోత్సవమును జరుపుకోవడం వలన యువత దృష్టిని ఆకర్షించడం ద్వారా ప్రయోజనం చేకూరుతుంది. సాంస్కృతిక, చట్టపరమైన సమస్యల ద్వారా అపాయంలో చిక్కుకున్న జనాభాకు ఇటువంటి దినోత్సవాల అవసరం ఉంది. నేటి యువతే రేపటి భవిత అంటారు. యువతకు గల శక్తి అంతులేనిది, అపారమైనది. దేశ ఉన్నతికి, ఔన్నత్యానికి ఈ శక్తిని ఫణంగా పెడితే అన్నీ తిరుగులేని విజయాలే ఉంటాయి. వారి విజయాలు వ్యక్తిగతం మాత్రమే కాదు, సామాజికమైనవి. తద్వారా జాతీయం, అంతర్జాతీయం అయినవి. ఈ శక్తి ఎప్పుడూ అనుకూల పథం లో సాగాల్సి ఉంది. యువ శక్తి దేశానికి ఎంత మేలు చేస్తుందో .. గతి తప్పితే అంతకు రెట్టింపు కీడుచేస్తుంది . నేటి తరానికి బాధ్యతలు గుర్తు చేసేందుకు , యువతకు గల శక్తిని చాటి చెప్పేందుకు గాను గత 22 ఏళ్లుగా అంతర్జాతీయ యువజనోత్సవాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా యువత సమస్యలను పరిష్కరించేందుకు, యువత దృష్టిని ఆకర్షించేందుకు ప్రభుత్వాలకు ఇది ఒక అవకాశం. యువత సామాజిక స్పృహ కలిగి ఉండాలి. యువత మద్యపానం, దూమపానం, మాదకద్రవ్యాలు వంటి దురలవాట్లకు బానిసలు కాకుండా ఉండాలి . ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి , గ్రామాభివృద్ధికి కృషి చేయాలి , యువత ఉద్యోగ అవకాశాలను వినియోగించు కోవాలి. అంతర్జాతీయ యువ దినోత్సవం గౌరవార్థం కన్సర్ట్స్, వర్క్‌షాప్ లు, సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాలను జాతీయ, స్థానిక ప్రభుత్వ అధికారులు, యువజన సంస్థలు పాల్గొని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. 50 శాతం యువత నేడు ఉద్యోగాల కోసం ఆన్ లైన్ ద్వారా అన్వేషించడం చూస్తే ఉద్యోగ వేట తీరుతెన్నులూ మారిపోతున్నాయని తేలుతోంది. అంతేకాదు, రోజూ రవాణా రద్దీలో ఇరుక్కునే కన్నా ఇంటి నుంచి ఆన్‌లైన్‌లో పనిచేయడానికి ఇష్ట పడుతున్నారు. ఐటీ విప్లవం వల్ల కంపెనీలూ దీన్ని నెమ్మదిగా ప్రోత్సహిస్తున్నాయి. పని వేళలను మార్చుకునే సౌలభ్యాన్నీ ఇస్తున్నాయి. భారత్‌లో ఇప్పటికే 43 శాతం ఉద్యోగులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించు కుంటున్నారని ఒక సర్వే తెలిపింది. అదే సమయంలో తమకు ఇష్టమైన ఉద్యోగాలను, వేతనాలను పొందగలమనే నమ్మకం యువతలో ఉండటం లేదనీ స్వయంగా రిజర్వు బ్యాంకు అధ్యయనం తెలిపింది. అందుకే భారత్‌లో సంభవిస్తున్నది- ఉపాధి రహిత అభివృద్ధి అని రాజకీయ పార్టీలు విమర్శిస్తున్నాయి. ఈ పరిస్థితిలో యువత ఉద్యోగాన్వేషణ కన్నా సొంత వ్యాపారాలు పెట్టుకోవడం మేలని భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం వారి ఆకాంక్షలకు దన్నుగా వివిధ పథకాలతో ముందుకు వస్తున్నది. వారు ఉద్యోగ వ్యాపారాల్లో రాణించడానికి కావలసిన నైపుణ్యాలను అందించడానికి స్కిల్ ఇండియా కార్యక్రమాన్ని ప్రకటించింది. కానీ, ఈ పథకాలు ఆచరణలో ఆశించిన ఫలితాలను ఇవ్వలేక పోతున్నాయి. నైపుణ్యాలను తాజా పరచుకోవడానికి, కొత్త నైపుణ్యాలను అలవరచు కోవడానికి, ఈ సహస్రాబ్ది యువత కృషి చేయకతప్పదు. అందుకు అవసరమైన వసతులను అమర్చడం తమ బాధ్యత అని ప్రభుత్వం, కార్పొరేట్ రంగం, విద్యా వ్యవస్థలు గుర్తించి కార్యోన్ముఖం కావాలి. రేపటి ప్రపంచంలో రాణించడానికి తగు నైపుణ్యాలను అలవరచు కోవాలి. కాలంతోపాటు తామూ మారుతూ సమయస్ఫూర్తితో అవకాశాలను అందిపుచ్చుకోవాలి. ఉదాహరణకు ఆటోమేషన్, ఏఐ వల్ల ఐటీ రంగంలో ఉద్యోగాలు తగ్గడంతో ఇంజినీరింగ్, సైన్స్ పట్టభద్రులు డిజిటల్ మార్కెటింగ్ వంటి కొత్తదారులు వెతుక్కుంటున్నారు. సిబ్బంది అంతా ఒకే కార్యాలయంలో లేక కారా?నాలో కలిసి పనిచేసే రోజులు పోతున్నాయి. మేనేజర్ ఒకచోట ఉండి, వేర్వేరు ప్రాంతాల్లోని సిబ్బందితో పనిచేయించే రోజులు వచ్చాయి. సామాజిక మాధ్యమాల్లో, స్మార్ట్ ఫోన్లలో మాటామంతీ జరపడంలో ఆరితేరిన నేటి తరం, ఈ తరహా రిమోట్ నిర్వహణలో సులువుగా ఇమిడి పోగలుగుతుంది. ఆశలు, ఆశయాలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను గుర్తించి, వాటిని అధిగమించడానికి ఆచరణీయ ప్రణాళికలను చేపట్టడం ప్రభుత్వ విధి. కార్పొరేట్ రంగం కూడా యువ సిబ్బంది ఉద్యోగంలో, జీవితంలో విజేతలుగా ఎదగడానికి తోడ్పడే నిర్వహణ విధానాలను అనుసరించాలి. 21వ శతాబ్దంలో విజయ సాధన అంత తేలిక కాదని యువతరం అనుభవంలో తెలిసి వస్తున్నది. నేడు జీవితంలో రాణించాలంటే ఐఐటీ, ఐఐఎంల వంటి ఉత్కృష్ట విద్యా సంస్థల్లో పట్టభద్రులవక తప్పదనే భావన నెలకొంది. రేపటి కృత్రిమ మేధ యుగంలో భారత్ తరహా బట్టీ చదువులకు స్థానం ఉండదు. అలాంటి చదువులతో చేసే ఆనవాయితీ పనులను మనుషులకన్నా యంత్రాలే అత్యంత సమర్థంగా చేయ గలుగుతాయి. నాలుగో పారిశ్రామిక విప్లవానికి సృజనశీల విద్య చోదకశక్తి కానుంది. ఆ విప్లవంలో అగ్రగాములుగా ఎదగాలంటే అభ్యాస, ఆచరణలను అత్యుత్తమంగా మేళవించాలి. అటువంటి ఉత్తమ గుణ సమ్మేళనం జర్మనీ, ఫిన్లాండ్ వంటి దేశాల విద్యా విధానాల్లో కనిపిస్తున్నది. వాటి నుంచి ఇతర దేశాలు నేర్చుకోవలసింది ఎంతో ఉంది. మొక్కుబడి చదువులు, బట్టీయం చదువులకు మున్ముందు స్థానం ఉండదు. ఈ వాస్తవాన్ని గుర్తెరిగి విద్యార్థులు చొరవ, సృజన శీలతలను ఇనుమడింప జేసుకోవాలి. వారికి కావలసిన ప్రాతిపదికను తల్లిదండ్రులు, గురువులు, పాలకులు ఏర్పరచాలి. ఆ పని చేసినప్పుడు మాత్రమే యువతరం భారత సామాజిక, ఆర్థికాభివృద్ధికి మూలస్తంభాలుగా నిలబడగలుగుతుంది!

# గ్రంథపఠనమే మేధోవికాస సాధనం



పుస్తకం విజ్ఞాన భాండాగారం. పుస్తకం హస్తభూషనమే కాదు మస్తిష్క వికాస సాధనం. సరస్వతి కొలువైన దేవాలయం గ్రంథాలయమే. విజ్ఞాన సమపార్జనకు మూల సూత్రం పుస్తక పఠనం. జ్ఞాన వితరణ మాధ్యమం గ్రంథం. పుస్తకాన్ని నమ్మిన వాడు మహాజ్ఞాని అవుతాడు. పుస్తకాన్ని, గ్రంథాల యాన్ని వ్యతిరేకించిన వాడు అపర అజ్ఞాని. ఒక పుస్తకం వేల మెదళ్లను వెలిగించే జ్ఞానదీపం. గ్రంథాలయ దర్శనంతో మనో విస్తృతి విస్తరిస్తుంది. గ్రంథాలయ ప్రాధాన్యాన్ని గుర్తించిన ఎస్ ఆర్ రంగనాథన్ భారతదేశంలో లైబ్రరీ సైన్స్ పితామహుడిగా విశిష్ట సేవలందించారు. లైబ్రేరిన్‌గానే కాకుండా విద్యావేత్తగా పలు రచనలు చేసి రంగనాథన్ గ్రంథాలయోద్యమంలో ప్రధాన భూమికను నిర్వహించారు. 12 ఆగస్టు 1892న తమిళనాడులోని మధ్యతరగతి బ్రాహ్మణ కుటుంబంలో సీతామహాలక్ష్మి - రామామృత అయ్యర్ దంపతులకు జన్మించిన శియాలీ రామామృత రంగనాథన్ తన జీవితాన్ని రచనలకు, గ్రంథాలయాల స్థాపనకు కృషి చేసి 27 సెప్టెంబర్ 1972న మైసూర్‌లో తుదిశ్వాస విడిచారు. చదువుల్లో రాణిస్తూ బి ఎ, ఎంఎ (మ్యాథ్స్) పూర్తి చేసిన రంగనాథన్ ఇంగ్లాండ్‌లో లైబ్రరీ సైన్స్ చదివారు. కళాశాల లెక్చరర్‌గా, పలు యూనివర్సిటీల్లో లైబ్రేరియన్‌గా విశిష్ట సేవలందించారు. రచయితగా “ఫైవ్ లాస్ ఆఫ్ లైబ్రరీ సైన్స్” అనే పుస్తకంతో పాటు పలు పుస్తకాలు రచించారు. ఆయన పుట్టిన రోజు 12 ఆగస్టును “జాతీయ గ్రంథాలయ దినోత్సవం” జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. రంగనాథన్ ప్రేరణతో దేశవ్యాప్తంగా గ్రంథాలయ నిర్వహించుట ఆనవాయితీగా మారింది. 1927లో మద్రాస్ గ్రంథాలయ సంఘాన్ని స్థాపించడానికి విశేష కృషి చేశారు. డిజిటల్ అంతర్జాల వలలో విశ్వమే కుగ్రామం అయ్యింది. అరచేతిలో స్మార్ట్ వైకుంఠం తిష్ట వేసింది. గూగులమ్మ ఒడిలో పుస్తకాలు దాక్కుంటున్నాయి. బుక్ కల్చర్ మాయమై లుక్ కల్చర్ ప్రత్యక్షం అవుతున్నది. గ్రంథాలయాలు అనాథలు అయిపోతున్నాయి. పుస్తకాలు నిరాదరణతో చిన్నబోతున్నాయి. చందమామ కథలు, బాలమిత్ర చతురతలు అంతరించాయి. బామ్మ ఒడికి దూరమై గూగులమ్మ పంచన చేరుతున్నారు యువత. పిల్లలతో పాటు పెద్దలు సహితం పుస్తకపఠనాన్ని త్యాగం చేసి చరవాణి/ల్యాప్‌టాప్/ట్యాబ్‌లతో స్నేహం చేస్తున్న విచిత్ర ఏఐ యుగం నడుస్తున్నది. విశ్వ మానవాళిని పుస్చక పఠనం వైపు ఆకర్షించడానికి, గ్రంథాలయాల ప్రాధాన్యాలను ఏకరువు పెట్టడానికి గ్రంథాలయ వారోత్సవాలను వైభవంగా నిర్వహించడం సముచితంగా ఉన్నది. ఈ దినోత్సవాల్లో భాగంగా పుస్తక పఠన ప్రయోజనాలు, రచయితలను గుర్తించడం, పుస్తక పఠనాన్ని నమ్మి ఉన్నత స్థితులకు ఎదిగిన మేధావులను సన్మానించుకోవడం, పుస్తక పఠనమే ప్రధాన అంశంగా విద్యాలయాల్లో పోటీలను నిర్వహించడం, పుస్తకాల విక్రయశాలల సందర్శన, పుస్తక ప్రదర్శనల నిర్వహణ, పుస్తకాలు కొని వ్యక్తిగత లైబ్రరీలను నెలకొల్పడం, పిల్లలచేత నీతి కథల పుస్తకాలను చదివించడం, పఠనాసక్తి కలిగిన యువతకు ప్రోత్సాహకాలు బహిష్కరించడం లాంటి పలు కార్యక్రమాలను ఈ వారోత్సవాల్లో నిర్వహించవచ్చు. ఒకసారి పుస్తక పఠన సాగర ఈతను ప్రారంభిస్తే, విషయ పరిజ్ఞాన తీరాలకు చేరుతూ విజేతలుగా నిలవడానికి ప్రయత్నించాలి. పాఠ్యాంశాలతో పాటు జనరల్ నాలెడ్జ్ పెంచగల ఇతర పుస్తకాలు, మ్యాగజీన్స్, పత్రికలు నిత్యం చదవడం అలవాటు చేసుకోవాలి. పుస్తకాన్ని చదివిన వారిని జ్ఞాన సరస్వతి దీవిస్తూ, ఉజ్వల భవిష్యత్తు, సమాజ గుర్తింపులను అందజేస్తుంది. పుస్తక పఠన అభిరుచితో ఓపిక, జ్ఞాన సంపన్నత, ఏకాగ్రత, విద్యావంతులుగా ఎదగడం, మేధో వికాసం ఫలించడం సహజంగానే జరుగుతుంది. పుస్తక పఠనం మెదడుకు వ్యాయామంగా పని చేసి చురుకుగా మార్చుతుంది. పుస్తక ఫలవంతమైన ఓ ఉత్సవంగా వర్ధిల్లుతుంది. పఠనం భారం కాదు, పరమానంద భరితం. పుస్తకాలను ప్రేమించిన వారిని ప్రపంచం అక్కున చేర్చుకుంటుంది. పుసేతక పఠనాన్ని బాల్యం నుంచే అలవాటు చేయాలని తల్లితండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించాలి. కత్తిని పదును చేయడానికి ఆకురాయి కావాలి. మెదడు చురుకుదనం పెంచడానికి పుస్తక పఠనం తోడవ్వాలి. పుస్తక పఠనంతో విషయ పరిజ్ఞానం, పారిభాషిక పదకోశం, ఆత్మవిశ్వాసం, లోకజ్ఞానం, శాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్య వికాసనం, జనరల్ నాలెడ్జ్, ఆకర్షనీయ వేతనం, సమాజంలో ఉన్నత స్థానం, కుటుంబ సంక్షేమం/అభివృద్ధి, పేరు ప్రఖ్యాతులు పెరుగుతాయి. నేటి ఆధునిక యువత గ్రంథాలయ దర్శనంచేస్తూ గ్రంథ పఠన ప్రపంచంలో మునిగి, జ్ఞాన సాగరం ఈది, ఎవరెస్టు శిఖరమంత ఎదిగి, రేపటి విజ్ఞాన వివేకవంతుల సమాజ స్థాపనకు బాటలు వేసి భవిష్యత్తుకు బాధ్యత కలిగిన విజ్ఞానవంతులను దేశానికి అందజేద్దాం, పుస్తకాన్ని నిత్య నేస్తంగా అక్కున చేర్చుకుందాం.

# వీధుల్లో కుక్కలు వద్దు.. వెంటనే తరలించండి

ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో వీధి కుక్కల తరలింపునకు సుప్రీం ఆదేశం

అడ్డుకునే వారిపై కఠిన చర్యలని హెచ్చరిక

నివాస ప్రాంతాలను కుక్కలు లేకుండా చేయాలని స్పష్టీకరణ

తరలింపును ఆపేందుకు దత్తతలకు అనుమతి లేదు

షెల్టర్ల నుంచి కుక్కలను తిరిగి వదలొద్దని హుకుం

పెరిగిపోతున్న కుక్కకాటు, రేబిస్ మరణాలపై ఆందోళన

**ముమ్మిడివరం విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 11** వీధి కుక్కల బెడదపై సుప్రీంకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలోని నివాస ప్రాంతాల నుంచి వీధి కుక్కలన్నింటినీ వెంటనే పట్టుకుని, ప్రత్యేక షెల్టర్లకు తరలించాలని సోమవారం స్పష్టం చేసింది. ఈ ప్రక్రియకు ఎవరైనా అడ్డుతగిలితే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని, కోర్టు ధిక్కరణగా పరిగణిస్తామని హెచ్చరించింది. పెరిగిపోతున్న కుక్కకాటు ఘటనలు, రేబిస్ మరణాలపై వచ్చిన వార్తలను సుమోటోగా స్వీకరించిన జస్టిస్ జేబీ పార్ధీవాలా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు విచారణ చేపట్టింది. “ఇది ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన విషయం. ఇందులో ఎలాంటి భావోద్వేగాలకు తావులేదు. తక్షణమే చర్యలు తీసుకోవాలి” అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. వీధి కుక్కల సమస్యపై కేవలం కేంద్ర ప్రభుత్వం వాదనలు మాత్రమే వింటామని, జంతు ప్రేమికులు లేదా ఇతర సంస్థల పిటిషన్లను అనుమతించేది లేదని స్పష్టం చేసింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలోని మున్సిపల్ అధికారులు తక్షణమే ప్రత్యేక డాగ్ షెల్టర్లను ఏర్పాటు చేయాలని కోర్టు ఆదేశించింది. కుక్కలను పట్టుకోవడం, స్టెరిలైజేషన్, టీకాలు వేయడంలో శిక్షణ పొందిన సిబ్బందిని నియమించాలని సూచించింది. షెల్టర్ల నుంచి కుక్కలు తప్పించుకోకుండా సీసీటీవీలు ఏర్పాటు చేయాలని, కుక్కకాటు ఘటనలపై ఫిర్యాదుల కోసం వెంటనే హెల్ప్‌లైన్ ప్రారంభించాలని స్పష్టం చేసింది. అవసరమైతే ఈ పని కోసం ప్రత్యేక దళాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని సూచించింది. గతంలో కుక్కల తరలింపు కోసం ఒక స్థలాన్ని గుర్తించగా, జంతు హక్కుల కార్యకర్తలు స్టే ఆర్డర్ తెచ్చారని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. “కొంతమంది జంతు ప్రేమికుల కోసం మన పిల్లలను బలివ్వలేం” అని వ్యాఖ్యానించింది. తరలింపును అడ్డుకునే ఉద్దేశంతో వీధి కుక్కలను దత్తత తీసుకోవడానికి కూడా అనుమతించేది లేదని తేల్చి చెప్పింది. షెల్టర్లకు తరలించిన ఏ ఒక్క కుక్కను కూడా తిరిగి వీధుల్లోకి వదలకూడదని, ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని కోర్టు హెచ్చరించింది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ మధ్య ఢిల్లీలో 49 రేబిస్ కేసులు, 35,198 కుక్కకాటు ఘటనలు నమోదైనట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. పరిస్థితి తీవ్రంగా ఉందని, తక్షణ చర్యలు అత్యవసరమని కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

## ఘనంగా గుత్తుల అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు



**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్** అంబాజీపేట మండలం వక్కలంక గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, వక్కలంక గ్రామ తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుత్తుల అరుణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్ యువసేన అధ్యక్షుడు వక్కలంక బుల్లయ్య. ఈకార్యక్రమంలో ముక్కామల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి నరేష్ పాల్గొన్నారు.

## పి 4 లక్ష్యాలను నిర్దేశిత కాల వ్యవధి లో చేరుకోవాలి కలెక్టర్




**అమలాపురం, జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 11:** ప్రభుత్వ దాతల ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన పి 4 లక్ష్యాలను నిర్దేశిత కాల వ్యవధిలో చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆర్డీవోలను ఆదే శించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు పి 4 ద్వారా మార్గదర్శకులకు బంగారు కుటుంబాలను దత్తత నిచ్చే ప్రక్రియ అంద రికీ ఇండ్లు, రీ సర్వే, రహ దారి భద్రత చర్యల్లో భాగంగా రోడ్లు జంక్షన్లు విస్తరణ వాడపల్లి ఏడు వారాల వెంకటేశ్వర స్వామి వారి భక్తులకు సౌకర్యాలు కల్పన ఖరీఫ్ సీజన్ కు కొరత లేకుండా ఎరువుల సరఫరా అంశాలపై సమీక్షిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి 4 వేగవంతం చేసి బంగారు కుటుంబాల అవసరాలను తీర్చేందుకు చర్యలు గైకొనా లన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స మాజంలో ఆర్థిక అస మానతలను తొలగించాలని చేపట్టిన %జూ% 4 ద్వారా పేదరిక నిర్మూలనకు అందరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. అందరికీ ఇండ్లు లో భాగంగా నివేశన స్థలాలు ముందుగా అందించాలని ఆదేశించారు. రీ సర్వే ప్రక్రి యను నిర్దేశిత క్యాలెం డర్ ప్రకారం నిర్వహించి లక్ష్యా లను సాధించాలన్నారు. రైతులకు ఎట్టి పరిస్థితు ల్లోనూ ఎరువుల కొరత లేకుండా చూడాలని కృత్రిమ కొరత సృష్టించే ఎరువుల వ్యాపారులను గుర్తించి వారిపై కఠినమైన చర్యలు గైకొనాలన్నారు. జాతీయ రహదారి భద్రతా చర్యల్లో భాగంగా రోడ్ల విస్తరణ జంక్షన్ల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వాడపల్లి శ్రీ ఏడు వారాల వెంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం ప్రతి శనివారం వచ్చే భక్తులకు తాకిడిని దృష్టిలో ఉంచుకొని ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు గావించాలని ఆదేశించారు. భక్తుల వాహనాలకు పార్కింగ్ ఏర్పాట్లు రోడ్ల విస్తరణ నిరీక్షణ స్థలాలు ఏర్పాటు వంటి చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి, డిఆర్ఓ కే మాధవి, ఆర్డీవోలు పి శ్రీకర్ దేవరకొండ అఖిల పాల్గొన్నారు

## ఇంటెన్సిఫైడ్ ఐఈసి క్యాంపెయిన్ ప్రచార గోడ పత్రిక ఆవిష్కరించిన కలెక్టర్




**అమలాపురం, జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 11:** రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు ఇంటెన్సిఫైడ్ ఐఈసి క్యాంపెయిన్ కార్యక్రమాల ప్రచార గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ చేతుల మీదుగా సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటెన్సీఫైడ్ ఐఇసి క్యాంపె యిన్ ప్రధాన ఉద్దేశం హైరిస్క్ మండలా ల్లోని గ్రామాలలో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాప్తి నివారణ, సమాజంలో నెలకొన్న అపోహలు తొలగించేందుకు అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడం జరుగు తుంద న్నారు హెచ్ఐవి జీవిస్తున్న వారికి మందులు ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందజేస్తారని తెలిపారు అంతేకాకుండా యువతలో హెచ్ఐవి ఎయి డ్స్ పై పూర్తి అవగానే కలి గించేందుకు జిల్లాలో ఉన్న కళాశాలలో పాఠశాలల్లో రెడ్ రిబ్బన్ క్లబ్స్ ఏర్పాటు చేసి తద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని కలిగిస్తున్నా మని ఆయన తెలిపారు, మరింత సమాచారాన్ని తెలుసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ 1097 టోల్ ఫ్రీని ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ దుర్గారావు దొర,జిల్లా లెప్రసి ఎయిడ్స్ మరియు టీబీ అధికారి, డా సిహెచ్ వి భరత లక్ష్మి, ఎ ఆర్ టి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సత్యనారాయణ, డేటా మేనేజర్ సునీత, జి శ్రీనివాస్ దిశ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం షాపుల్లో 10 శాతం కేటాయింపు పట్ల గీతకార్మికులు హర్షం

**చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం....**




**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్ :** కల్లు గీతకార్మికులకు అండగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మండపేట పురపాలక సంఘం వైస్ చైర్మన్ పిల్లి గణేష్ పేర్కొన్నారు. మండపేట శెట్టిబలిజ బీసీ కమ్యూనిటీ హాల్ వద్ద సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. మద్యం షాపుల్లో కల్లు గీతకార్మికులకు 10 శాతం కేటాయింపు పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీ వరప్రకాష్ లు ముఖ్య అతిథులు గా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు కాదా ప్రభాకరరావు,రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గుడాల జయబాబు, ఏఎంసీ చైర్మన్ చింతపల్లి రామకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావు, మండపేట సొసైటీ అధ్యక్షులు కుక్కల రామారావు, మండపేట మండల టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు చీకట్ల గోవిందరాజు, పట్టణ శెట్టిబలి సంఘం అధ్యక్షులు బండి గోవిందు, టేకి సొసైటీ అధ్యక్షులు మేడిశెట్టి శ్రీనివాసు, తాపేశ్వరం మాజీ సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్, ఏడిదసావరం గ్రామ టిడిపి అధ్యక్షులు గుడాల కోట బాబు, గ్రామ బీసీ సెల్ అధ్యక్షులు గుడాల రామనాథం, టిడిపి నాయకులు గుత్తుల గోవిందు, కొప్పిశెట్టి వాసు, వాసంశెట్టి సూర్యనారాయణ, ముసిని సత్యనారాయణ, కుక్కల సత్యనారాయణ, పలివెల జానికి, పలివెల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

**జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**




**అమలాపురం, జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 11** సోమవారం స్థానిక పురపాలక సంఘం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ అభియాన్ ర్యాలీని మున్సిపల్ కార్యా లయం నుండి గడియా రపు స్తంభం వరకు నిర్వహించా రు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశభక్తిని ఉద్దేశం తో హర్ ఘర్ తిరంగ కార్యక్రమా న్ని ఈనెల 3 వ తేదీ నుండి 15 వ తేదీ వరకు నిర్వహిస్తు న్నార న్నారు భారతదేశానికి స్వాతం త్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆజాదీ కా అమృత్ మహొత్సవ్లో భాగం గా కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్ర మాన్ని ప్రారంభించిందన్నారు. దీని ద్వారా ప్రతి పౌరుడిలో దేశం పట్ల ప్రేమ, గౌరవం, దేశభక్తి భావనలను పెంపొందించాల న్నారు. స్థానిక శాసనసభ్యులు అ యితా బత్తుల ఆనందరావు మాట్లాడుతూ జాతీయ జెండా తో మనకున్న సంబంధాన్ని కేవలం అధికారిక కార్యక్రమాలకు మాత్రమే పరిమితం చేయకుం డా, దానిని వ్యక్తిగతమైన, హృ దయ పూర్వకమైన అను బం ధంగా మార్చుకోవాల న్నారు ఈ కార్యక్రమం ద్వారా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రజలు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి చురుకుగా పాల్గొనే లా ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభు త్వం పోస్టాఫీసుల ద్వారా, ఇతర మార్గా ల ద్వారా జాతీయ జెండా లను అందుబాటులోకి తెస్తుం దనీ ప్రజలు తమ ఇళ్లపై జెండాను ఎగురవేసి, ప్రతి ఒక్కరూ దేశ దేశభక్తిని చాటా లన్నారు. ఈ ప్రదర్శన వలన యువతకు విద్యార్థులకు దేశభక్తి భావన పై అవగాహన ఏర్పడు తుందన్నారు. అసలు త్రివర్ణ పతాకాన్ని మనం ఎందుకు ఎగురవేసుకుంటున్నామో దాన్ని సాధించడానికి అంటే ఈ దేశానికి స్వాతంత్రాన్ని సాధించడానికి ఎంత మంది త్యాగధనులైన అమరవీరులు తమ ప్రాణాల్ని ప ణంగా పెట్టి బ్రిటిష్ వారిని ఈ దేశం నుంచి తరిమారో ఆ వీరుల ను ఈ గడ్డపై పుట్టిన ప్రతి బిడ్డ తెలుసుకొని అటువంటి దేశభక్తి కలిగి ఉండాలని లక్ష్యంతోనే ప్రతి సంవత్సరం ఈ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రభుత్వ నిర్వహిస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి నిర్మల్ కుమార్, డి ఈ సత్యనారాయణ, తాసిల్దార్ అశోక్ ప్రసాద్, స్థానిక ప్రజా ప్రతినిధులు వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో పి గన్నవరం కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు



**పి గన్నవరం ,విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 11** డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మండలం నందంపూడి, వాకలగరువు గ్రామాల్లో బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ”,రచ్చబండ కార్యక్రమం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది లిరీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుచేసి ప్రజలకు చంద్ర బాబు ఎలక్షన్ ముందు ప్రజలకు ఇచ్చిన మోసపూరితమైన హామీలను ,జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం హయంలో చేసిన అభివృధి మరియు ప్రతి ఇంటికి ఇచ్చిన నవరత్నాలు ద్వారా ఎంత లబ్ధి జరిగిందో,అలాగే ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ హామీ కూడా అమలు చేయకుండా పబ్బం గడుపుతున్నారు అని, ఇలాంటి హామీల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేసి ప్రజలకు ప్రతి గడప గడపకి వెళ్ళి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు , నియోజవర్గ ,మండల నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.లి

## స్పందన అర్జీ పరిష్కార వేదికలో 167 అర్జీలు స్వీకరించిన కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్





**జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి, డిఆర్ ఓ కే మాధవి**

**అమలాపురం, జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 11** ఫిర్యాదు దారుల సమస్యల కు నిర్ణీత గడువు లోగా సంతృప్తి కొలమా నంగా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులకు సూచించారు. ప్రతి సోమ వారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు జిల్లా కలెక్టర్ జాయిం ట్ కలెక్టర్ టీ నిశాంతి, ప్రజల నుండి వినతులను స్వీకరిం చారు. జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ పిజి ఆర్ఎస్ లో నమోదయ్యే అర్జీలు పెం డింగ్ లేకుండా సకాలంలో పరిష్కరించాలన్నారు జిల్లా స్థాయి అధికారులు ప్రతి రోజు పిజిఅర్ఎస్ పోర్టల్ లాగిన్ అయి వారి శాఖకు సంబందించిన వినతులను చూడాలని, అలాగే రీ ఓపెన్ కేసులు కూడా పూర్తిగా విచారణ జరిపి ముగిం చాలని తెలిపారు. అర్జీల ను అవసరమైతే క్షేత్రస్థా యిలో పరిశీలించి నాణ్య మైన పరిష్కారం చూపాల న్నారు. జిల్లాస్థాయి అధికా రులు,అర్జిదారులతో మర్యా ద పూర్వకంగా మాట్లాడాల ని, సవివరమైన ఎండార్స్ మేంట్ ఇవ్వాలని, గడువు లోపలే వినతులకు పార దర్శక, నాణ్యమైన సమా ధానాలు పంపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లా డుతూ పిజిఆర్ఎస్ లో ప్రజలు సమర్పించిన అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు ఈసందర్భంగా వివిధ సమ స్యల పరిష్కారానికి ప్రజల నుంచి 167 అర్జీలు అందా యన్నారు శాఖల వారీగా వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరించేందుకు అవసర మైన చర్యలు చేపట్టాల న్నారు. అర్జీల పరిష్కా రంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యా నికి తావు లేకుండా అధి కారులు, ఉద్యోగులు అంకి త భావంతో జవాబుదారీత నంతో పనిచేయాలని సూచించారు. పీజేఆర్ ఎస్ లో ప్రజల నుంచి అందిన అర్జీల పరిష్కార సరళిపై ప్రధానంగా దృష్టి సారిం చాలన్నారు.పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహించి క్షేత్రస్థాయిలో ఉత్పన్న మయ్యే సమస్యలకు క్షేత్ర స్థాయిలోనే మంచి పరిష్కార మార్గాలు చూపిం చి అర్జీలు రీఓపెనక్కు ఆస్కారం లేకుండా చూ డాలన్నారు. ఈ కార్యక్రమం లో డిఆర్ఓ కొత్త మాధవి, డ్వామా పిడి ఎస్ మధుసూ దన్, సమగ్ర శిక్ష ఏపీసి జి మమ్మీ, ఎస్ డి సి, పి కృష్ణమూర్తి, డీఎస్ఓ ఉదయ భాస్కర్ తదిత రులు పాల్గొన్నారు

## మండపేట లో 500 అడుగుల పొడవు జాతీయ పతాకం ర్యాలీ....

**హర్ ఘర్ తిరంగా లో ఎమ్మెల్యే వేగుళ్ళ...**



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** మండపేట మున్సిపల్ కమిషనర్ టివి రంగారావు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు తమ ఇళ్ల పై జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపు ఇచ్చారు.సుమారు 500 అడుగులు పొడవు ఉన్న జాతీయ జెండా తో ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీనీ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు,మాజీ చైర్మన్ చుండ్రు శ్రీ వరప్రకాష్ లు ప్రారంభించారు.రథం సెంటర్ నుండి కలువపువ్వు సెంటర్ మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, మెప్మా ఆర్.పి లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది,వార్డు సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులతో ఊరేగింపుగా ర్యాలీ నిర్వహించారు. కమీషనర్ టివి రంగారావు మాట్లాడుతూ ప్రజలందందరిలో విద్యార్థులలో జాతీయ భావం, ఐక్యత, దేశ భక్తి పెంపోందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. ఆగష్టు 15 నాడు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగుర వేయాలన్నారు. హర్ ఘర్ తిరంగ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కోన సత్యనారాయణ,17 వ వార్డు కౌన్సిల్ సభ్యులు కాళ్ళకూరి స్వరాజ్య భవాని, సిరంగు ఈశ్వరరావు, కర్రి తాతారావు, పాలచర్ల శిరీష్, మున్సిపల్ రెవిన్యూ ఆఫీసర్ జె.వి.యస్.శాస్త్రి, డి.ఇ,ఇ. కె. శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్లు డి. పవన్ కుమార్, ఆర్. అనుష లక్ష్మి, మెప్మా సి ఎం ఎం పి సుజాత ఆర్.పి లు, వార్డు సచివాల య సిబ్బంది, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సత్య సాయి బాబా డ్రింకింగ్ వాటర్ కార్మికుల సమస్యలపై, అధికారులు, కార్మికులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట సత్య సాయి బాబా డ్రింకింగ్ వాటర్ కార్మికులు గత 20 నెలలుగా జీతాలు లేక నిరవధిక సమ్మె చేయడంతో జగ్గంపేట నియోజకవర్గం లోని గోకవరం మండలం, రాజనగరం నియోజకవర్గం లోని కోరుకొండ, రాజానగరం మండలాలకు త్రాగునీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి రావడంతో సోమవారం జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జిల్లా పరిషత్ సీఈవో, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ, డి ఈ, జేఈ, కాంట్రాక్టర్, కార్మికులతో కలిసి సమావేశం నిర్వహించారు. కార్మికులకు తక్షణం 50 శాతం జీతాలు చెల్లించాలని వెంటనే విధుల్లోకి తీసుకుని ఈ రోజు నుండి సత్యసాయిబాబా డ్రింకింగ్ వాటర్ ప్రజలకు అందించాలని ఎమ్మెల్యే ఆదేశించి సమస్యను పరిష్కరించారు. గత కొద్దికాలంగా త్రాగునీరు లేక ఇబ్బంది గురవుతున్న గోకవరం, కోరుకొండ, రాజానగరం ప్రజలు సమస్య పరిష్కారమైందని తెలిసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కాంట్రాక్టర్, సత్య సాయి బాబా డ్రింకింగ్ వాటర్ కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్గంపేట టీవీ 5 రిపోర్టర్ సుధాకర్ జన్మదిన వేడుకలు

ముఖ్య అతిథిగా జగ్గంపేట జనసేన పార్టీ నియోజక వర్గ ఇంచార్జ్ తుమ్మలపలి రమేష్



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేటలో %ఒ%5 రిపోర్టర్ సుధాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరై, కేక్ కట్ చేసి, స్వీట్లు తినిపిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్‌ను శాలువాతో సత్కరించారు. ఇటువంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, మీడియా రంగంలో మరింత అభివృద్ధి సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే) సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ పులి ప్రసాద్, బీఎస్పీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి జుత్తుక నాగేశ్వరరావు, జగ్గంపేట నియోజకవర్గ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు వాడపల్లి సీతారాం ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ అదనపు కమిషనర్ కు మున్సిపల్ స్పెషల్ గ్రేడ్ కమిషనర్ గా పదోన్నతి



**కాకినాడ, విశ్వంవాయిస్:** కాకినాడ నగరపాలక సంస్థ లో అదనపు కమిషనర్ గా పనిచేస్తున్న కె టి సుధాకర్ కు పదోన్నతి లభించింది. స్పెషల్ గ్రేడ్ కమిషనర్ గా పదోన్నతి కల్పిస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎస్ సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ జారీచేసిన ఆదేశాలలో గ్రేడ్ వన్ కమిషనర్ గా ఉన్న పలువురిని పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులుజారీ చేశారు.
మున్సిపల్ కమిషనర్ స్పెషల్ గ్రేడ్‌గా పదోన్నతిపై, కె.టి. ప్రస్తుతం కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో అదనపు కమిషనర్‌గా పనిచేస్తున్న సుధాకర్‌ను కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో అదనపు కమిషనర్‌గా కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో అదనపు కమిషనర్ కెటి సుధాకర్ను కార్పొరేషన్ అధికారులు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**ఈ వారం అన్న క్యాంటీన్ దాత జగ్గంపేటకు చెందిన కీర్తి శేషులు నేదురి శ్రీనివాస్ శాంతి దంపతులు జ్ఞాపకార్థం**

**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు జగ్గంపేట కు చెందిన కీర్తిశేషులు నేదూరి శ్రీనివాస్ శాంతి దంపతులు జ్ఞాపకార్థం వారి కుమారులు వీరబాబు, సతీష్ ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ కు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అభివృద్ధి కమిటీ సభ్యులు మారిశెట్టి భద్రం మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు రద్దు చేయడంతో ప్రతిపక్షంలో ఉండి కూడా తెలుగుదేశం ఎక్కడికి అక్కడ టిడిపి నాయకులు కార్యకర్తల సహకారంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా జగ్గంపేటలో కూడా గత నాలుగు సంవత్సరాలుగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని



ఈరోజు మా సోదరులు, టిడిపి నాయకులు స్వర్గీయ నేదూరి శ్రీనివాస్ శాంతి దంపతుల కుమారులు వీరబాబు, సతీష్ అన్నా క్యాంటీన్లో అన్నదానం ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్ వి ఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, మాధవరపు సూరిబాబు, వేములకొండ జోగారావు, డేగల సత్తిబాబు, సాంబతుల చంద్రశేఖర్, రెడ్డి సుబ్బారావు, పలివెల యేసు రాజు, పుర్రె వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ప్రభుత్వ ఐటీఐ కాలేజ్ నిర్మాణం తక్షణమే చేపట్టాలి

పి.డి.ఎస్.యు (విజృంభణ) డిమాండ్

**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేటలో ప్రభుత్వ ఐటిఐ కాలేజ్ నిర్మాణం తక్షణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం నాడు జగ్గంపేట సెంటర్ నుండి స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి ,ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి, ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు విజృంభణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడితి సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఐటిఐ కాలేజ్ కొరకు 2018లో అప్పటి ఎమ్మెల్యేగా ఉన్న జ్యోతుల నెహ్రూ చొరవతో నారా చంద్రబాబునాయుడు రప్పించి పోలవరం కాలువ గట్టుమీద డిగ్రీ కాలేజ్, కాపు కళ్యాణ మండపం, స్టేడియం, క్రిస్టియన్ కళ్యాణమండపం, ఐటిఐ కాలేజీకి శంకుస్థాపనలు చేయించారని ఆయన తెలిపారు. కానీ డిగ్రీ కాలేజ్, కాపు కళ్యాణ మండపం, స్టేడియం, క్రిస్టియన్ కళ్యాణ మండపాలు పూర్తి అయినవి.కాని ఐటిఐ కాలేజ్ నిర్మాణం చేపట్టలేదని ఆయన తెలిపారు.టీడీపీ ప్రభుత్వం మారిన తర్వాత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కానీ ఈ ఐ టి ఐ కాలేజ్ నిర్మాణం పట్టించుకోలేదని ఆయన విమర్శించారు .ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరంన్నర అవుతున్న గాని నిర్మాణ పనులు చేపట్టలేదని ఆయన విమర్శించారు.ప్రస్తుతం ఐటిఐ కాలేజ్ స్థానిక ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాల ప్రాంగణంలో నడిపిస్తున్నారని అక్కడ




చాలీచాలని రూముల్లో, సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతూ విద్యార్థులు చదువులు కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు.పోలవరం కాలువ గట్టుమీద అప్పటి కలెక్టర్,ఎమ్మార్వో ఐటిఐ కాలేజీకి నాలుగు ఎకరాల కేటాయించారని, ఆ కేటాయించిన భూమిలో కొంతమంది మట్టి మాఫియా గ్రావెల్ ,మట్టి బయటకు తరలించిపోయారని ఆయన తెలిపారు. సుమారు ఈ కాలేజీ నిర్మాణం కోసం 12 కోట్లు రూపాయల ఎస్టిమేషన్ వేయడం కూడా జరిగిందని ఆయన తెలిపారు. ఇకనైనా కూటమి ప్రభుత్వ ప్రజా ప్రతినిధి వారు, అలాగే జగ్గంపేటలో ఉంటున్న స్థానికులు ,పెద్దలు స్పందించి ప్రభుత్వ ఐటిఐ కాలేజ్ నిర్మాణం కొరకు చొరవ చూపాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో వచ్చిన అర్జీలను తక్షణమేపరిష్కరించాలి

**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని నగర పాలక సంస్థ కమీషనర్ భావన ఐఏఎస్ అధికారులను ఆదేశించారు.సోమవారం కాకినాడ నగర పాలక సంస్థ కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో కమిషనర్ భావన ఐఏఎస్ పాల్గొని ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులకు అందజేసారు. శానిటేషన్, డ్రైనేజ్ సమస్య, రోడ్లు, హౌసింగ్ తదితర అంశాలకు చెందిన అర్జీలు దాదాపు 14 అర్జీలు రాగా వాటిని సంబంధిత అధికారులకు కమీషనర్ భావన అందజేసారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో వచ్చిన అర్జీలను పరిశీలించి నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని అధికారులను కమీషనర్ ఆదేశించారు. అంతకు ముందు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో కార్పోరేషన్ మేనేజర్ సీతరాం పాల్గొన్ని ఫోన్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు




కమీషనర్ కె.టి సుధాకర్, ఎస్.ఇ వెంకట్రావు. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, అకౌంటెంట్ రామశాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

# సందడిగా హర్ ఘర్ తిరంగా

**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్:** సోమవారం గాంధీనగర్ లో మాజీ కార్పొరేటర్ గోడి సత్యవతి మరియు శ్రీ అగస్త్య విద్యాసంస్థల కరస్పాండెంట్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు (డిఎన్ఆర్)ల సంయుక్త ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 78 మీటర్ల జాతీయ జెండాతో భారత మాత కి జై, మాతరం మాతరం వందేమాతరం, నవ్యాంధ్ర ప్రదేశ్ కి జై భోలో నినాదాలతో కాలేజీ విద్యార్థులతో కలిసి గాంధీనగర్ లో పలు వీధుల్లో హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కాకినాడ జిల్లా భాజపా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ జెండా పట్టుకుని ర్యాలీగా బయలుదేరారు . ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుతో అన్ని చోట్ల హర్ ఘర్ తిరంగా యాత్రలు జరుగుతున్నాయని కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు శ్రీ బిక్కిన విశ్వేశ్వరరావు అన్నారు. ప్రతి ఒక్కరు జాతీయ సమైక్యతా భావాలను కలిగి ఉండాలని, ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగరవేయాలని సూచించారు. మాజీ కార్పొరేటర్ గోడి సత్యవతి శ్రీ అగస్త్య కళాశాలల కరస్పాండెంట్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు, ఉమ్మడి తూర్పుగోదావరి మాజీ జిల్లా యె నిమిరెడ్డి మాలకొండయ్య, గోడి వెంకట్ ఈ సందర్భంగా విద్యార్థులకు స్వీట్స్ పంచిపెట్టి వారిని అభినందించారు. నగరంలోని 38, 39, 41 డివిజన్ లలో హర్ ఘర్ తిరంగా యాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో



కూటమి నాయకులు కర్రి సత్యనారాయణ, యార్లగడ్డ రామ్ కూమార్, కుండల సాయికుమార్, ఏడిది కృష్ణ, మాజీ కౌన్సిలర్ గరిమెళ్ళ శర్మ, కందాల రవి, శ్రీ అగస్త్య కళాశాల ప్రిన్సిపాల్ కె.ఎస్.బాబు, సిబ్బంది అల్లుమల్లు ఏలియా, డి.ఎల్.వి.నరసింహారావు, బి.నారాయణ, వెంకట్రాజు, పిఇటిలు రాశి, వీరమణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన నగర గణేశఉత్సవ సమితి జిల్లా కమిటీ

**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్:** ఈనెల27వ తేదీ నుండి గణపతి నవరాత్రులు ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాస్థాయిలో ప్రభుత్వ అధికారులు సమితి ప్రతినిధులతో సమావేశం నిర్వహించేందుకు సంబంధిత శాఖలను ఆదేశించవలసిందిగా కోరుతూ సమితి జిల్లా ప్రతినిధి వర్గం జిల్లా కలెక్టర్ ను కలిసి అజెండా అంశాలను వినతి పత్రంగా వివరించారు. త్వరలో సమావేశం కాకినాడ ఆర్డిఓ ఆధ్వర్యంలో నిర్వహించి సమితి సూచనలు సలహాలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ సగిలి షాన్మోహన్ తెలిపారు.



## జగ్గంపేటలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి , ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, సాన సతీష్ ఫౌండేషన్ సహాయం




**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట స్థానిక గోకవరం రోడ్డులోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల, కాపు కళ్యాణ మండపం, వద్దగల ఖాళీ ప్రదేశాలలో రెండు చోట్ల స్టేడియాల నిర్మాణానికి స్థల పరిశీలన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, సాన సతీష్ ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ , ఇంజనీరింగ్ అధికారులు చేశారు .ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ జగ్గంపేటలో ఇండోర్ స్టేడియం కి మిగిలి ఉన్న పనులకు, పక్కనే ఉన్న స్థలంలో క్రికెట్ స్టేడియం, మరొక స్థలంలో మరో స్టేడియం నిర్మాణానికి సహాయం అందించవలసిందిగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ ని కలవడం జరిగిందని ఆయన వెంటనే స్పందించి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, సానా సతీష్ ఫౌండేషన్ సహాయంతో నిర్మాణాలు చేపట్టిన ఈరోజు ప్రతినిధులు వచ్చి పరిశీలించారని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో ఈ నిర్మాణం చేపట్టి తొందరలోనే ప్రజలకు అంకితం చేయడం జరుగుతుందని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి సర్వసిద్ధి లక్ష్మణరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు రాయి సాయి, కోడూరి రమేష్, డి ఈ ఉమాశంకర్, జేఈ నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు వినతిపత్రం అందజేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కాకినాడ జిల్లా తెలుగు నాడు వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు యల్లపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘ సభ్యులందరూ కలిసి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ని కలిసి వైద్యారోగ్య శాఖలోని క్షేత్రస్థాయిలో సిబ్బంది , ఏఎన్ఎం లు ఎఫ్ ఆర్ ఎస్ వల్ల పడుతున్న ఇబ్బందులు తెలియజేసి దాని నుంచి తప్పించవలసిందిగా కోరుచున్నాము. అని సచివాలయం లో ఏఎన్ఎం ల కు వైద్యారోగ్య శాఖ విధులు కాకుండా మిగతా శాఖ ల విధులు నుండి తప్పించవలసిందిగా కోరుచున్నాము అని తెలియజేశారు.అలాగే సెకండ్ ఏఎన్ఎం లు చాలా కాలం నుండి జీతాలు పెంచకుండానే పనిచేస్తున్నారు కాబట్టి వాళ్లకి జీతాలు పెంచవలసిందిగా కోరుచున్నాము. అని ఎమ్మెల్యే కి తెలియజేశారు. చాలా మంది ఏఎన్ఎంలు, జిఎన్ఎమ్ (స్టాఫ్ నర్స్) ట్రైనింగ్ అయ్యి ఉన్నారు .వాళ్ళకి స్టాఫ్ నర్సులుగా ప్రమోషన్ ఇప్పించవలసిందిగా కోరుచున్నా%శీ%. కావున ఈ విషయాలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లవలసిందిగా శాసనసభ్యులనుకోరి వినతిపత్రం అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వై శ్రీనివాసరావు,కార్యవర్గ సభ్యులు, కే శ్రీనివాస్ , రాజా, ప్రకాష్, వై శ్రీను, ఎస్ కే వి డి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాజులూరులో ఉచిత వైద్యశిభిరం

క్యాన్సర్, కంటి, ఇతర వ్యాధులపై పరీక్షలు
రోగులకు ఉచిత మందులు పంపిణి



**విశ్వం వాయిస్ న్యూస్-కాజులూరు** కాజులూరు గ్రామంలో కాకినాడ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ తడాల బుజ్జి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు అన్యం శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో గ్లోబల్ గ్రేస్ హెల్త్ మరియు గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సహకారంతో ఉచిత వైద్య, క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 95 మందికి కాన్సర్ టెస్ట్ లు, 100 మందికి పైగా దంత పరీక్షలు, సుమారు 180 మందికి కంటి పరీక్షలు, 200 మందికి పైగా వివిధ జనరల్ టెస్టులు నిర్వహించి మందులు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని విభాగలకు చెందిన వైద్యులు రోగులకు వైద్యాసేవలందించారు. కూటమి నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది ఈ క్యాన్సర్ క్యాంపు కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన కాకినాడ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ తడాల బుజ్జి గారికి జనసేన పార్టీ సీనియర్ నాయకులుఅన్యం శ్రీరామచంద్రమూర్తి గారికి మరియు గ్లోబల్ గ్రేసీ హెల్త్ ఫౌండేషన్ వారికి స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.



# వైభవంగా శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానం నూతన కమిటీ ప్రమాణస్వీకారం

- కష్టపడిన అందరికీ తప్పని సరిగా గుర్తింపునిస్తాం
- శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** దైవంతో ఆటలాడితే ఎంతటి వారికైనా కాలం అన్నీ తిరిగి ఇచ్చేస్తుందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. ప్రజల్లో భక్తి భావాలను నెలకొల్పుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక నాళం భీమరాజు వీధిలోని ఉన్న శ్రీ విగ్నేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ప్రమాణస్వీకార మహోత్సవ సభలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ... గత ప్రభుత్వం దేవస్థాన కమిటీలను పక్కన పెట్టేసిందని, దాంతో దేవాలయాల అభివృద్ధి కుంటుపడిరదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం తర్వాత దేవస్థాన కమిటీలు వేయడానికి ఎంతో కసరత్తు చేసామన్నారు. రాజకీయాల్లో ప్రతివారు గౌరవం కోరుకుంటారని, పార్టీలో కష్టపడిన అందరికీ తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఎవరు అసంతృప్తి చెందవద్దని, త్వరలో అన్ని కమిటీలు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రాచీన దేవాలయం అయిన ఈ ఆలయంపై అందరికీ విశ్వాసం ఉంటుందని, వైసీపీ వారిన్కైనా గౌరవంగా పూజాది కార్యక్రమాలు చేయించాలని అన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన సంఘటనను వాసు గుర్తు చేస్తూ, చంద్రబాబు నాయుడును అక్రమంగా జైల్లో పెట్టినప్పుడు ఆయన సతీమణి నారా భువనేశ్వరి ఈ ఆలయాన్ని సందర్శించడానికి అప్పటి వైసీపీ నేతలు పెట్టిన నానా ఇబ్బందులు గుర్తు చేశారు. దేవుడితో ఆట్లాడిన ఎవరికైనా సరే కాలం అన్ని తిరిగి ఇచ్చేస్తుందన్నది వైసీపీ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనకు ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనకు చాలా వ్యత్యాసం ఉందని,అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి మన ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందర్నీ కలుపుకొని కమిటీలు వేయడం జరుగుతుందని, అందరికీ సమన్యాయం జరుగుతుందన్నారు. కాటన్ మహాశయుడు సేడు మహాశివుడు ఈ ఆలయానికి ఒక కంచు గంటను బహూకరించారని, ఆ గంటకు ఎంతో ఘన చరిత్ర ఉందన్నారు. ఆధ్యాత్మిక చింతన కలిగిన సభ్యులతో కమిటీని నియమించడం జరిగిందని, ఈ కమిటీ దేవాలయ అభివృద్ధికి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.
జనసేన రాజమండ్రి సిటీ అధ్యక్షులు వై శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో నిరంతరం నగరాభివృద్ధి జరుగుతోందని, అదేవిధంగా దేవాలయాల అభివృద్ధికి ట్రస్టు బోర్డ్ సభ్యులు కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం అనంతరం ఆలయంలో కొత్త కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వాసు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. సభ్యులందరికీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ నియామక పత్రాలను అందచేశారు. చైర్మన్ గా మద్ది వెంకట నాగపూర్ణ శ్రీ సత్యనారాయణ, డైరెక్టర్లుగా కురెళ్ల శిరీష, గ్రంధి ధన్య దీపిక, చౌకొండ మురళీకృష్ణ, ఉప్పు సుబ్రహ్మణ్యం, లక్కోజు వీరభద్రరావు, తాతపూడి యశోద, కొమ్మ రమేష్ బాబు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కమిటీ సభ్యులను పూలమాలతో సత్కరించి అభినందించారు. 22వ డివిజన్ ఇన్‌ఛార్జ్, నగర టీడీపీ కోశాధికారి శెట్టి జగదీష్ పర్యవేక్షణలో, నగర టీడీపీ ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కాశి నవీన్ కుమార్, వర్రే శ్రీనివాసరావు, మజ్జి రాంబాబు, రెడ్డి మణేశ్వరరావు,22వ డివిజన్ నాయకులు మాటూరి రంగారావు, మాటూరి సిద్ధు, యిన్నమూరి దీపు, బుడ్డిగ రవి, నల్లం శ్రీను, తవ్వా రాజా, నిమ్మలపూడి గోవిందు, కడలి రామకృష్ణ, కురగంటి సతీష్, మరుకుర్తి రవి యాదవ్, రుంకాని విజయ్, మొకమాటి సత్య నారాయణ,మళ్ల వెంకటరాజు, సలాది ఆనంద్,ఆడారి లక్ష్మీ నారాయణ,చాపల చిన్నరాజు, తుళ్ళి పద్మావతి,భాషా బ్రిమా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంఘాలపై ప్రభుత్వ ఆంక్షలు తొలగించాలి


- విద్యార్థి ఉద్యమ నాయకులు డా. కార్తీక్ సింగంపల్లి డిమాండ్



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన "పాఠశాలలకు తల్లిదండ్రులు, పాఠశాల నిర్వహణ సంఘ సభ్యులు మినహా ఎవరికీ ప్రవేశం ఉండకూడదు" అనే ఆదేశం కేవలం విద్యా రంగానికి కాకుండా, ప్రజాస్వామ్య పద్ధతులకు మరియు రాజ్యాంగ హక్కులకు విఘాతం కలిగించేలా ఉందని ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు, వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం రాజమహేంద్రవరం అధ్యక్షులు డా. కార్తీక్ సింగంపల్లి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయమై విద్యాశాఖ ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ మాధవి లత ని కలిసి లిఖితపూర్వక లేఖ అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 19(1)(%ఖ%) ప్రకారం ప్రతి పౌరునికి స్వేచ్ఛగా అభిప్రాయం వ్యక్తపరచుట, సమాచారాన్ని పొందుట, ఆర్టికల్ 19(1)(%ఎ%) ప్రకారం సంఘాలు, యూనియన్లు ఏర్పరచుట హక్కులు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ ఆదేశం ద్వారా విద్యార్థి సంఘాలు, సామాజిక సంస్థలు పాఠశాలలలోకి ప్రవేశించి పర్యవేక్షణ, మద్దతు, పరిపాలనా లోపాలపై ప్రశ్నించడానికి ఉన్న హక్కు హరించబడుతుందని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది రాజ్యాంగ పరిరక్షణ పొందిన ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘనగా పరిగణించాల్సిందేనని అన్నారు. వైసీపీ పాలనలో ఉత్తమ ప్రమాణాలతో అత్యంత పారదర్శకంగా విద్యా వ్యవస్థ నడిపిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికే చెల్లిందన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా జగన్ ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, ఇంగ్లీష్ మీడియం బోధన, టెక్నాలజీ ఆధారిత క్లాస్ రూమ్ లతో ప్రైవేట్ యాజమాన్యాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్ది మెరుగైన ఫలితాలు రాబట్టడంతో విద్య పేరుతో వ్యాపారం చేసే బడా బాబులకు అడ్డుకట్ట వేసింది అన్నారు. అబద్ధపు హామీలతో అందలమెక్కిన కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థ పై సమాజం మరియు విద్యార్థి సంఘాల పర్యవేక్షణ తగ్గించడం ద్వారా ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు విద్యా వ్యవస్థను శాసించే వీలు కల్పించేలా ఉత్తర్వులు జారీచేసిందని తీవ్ర అనుమానం వ్యక్తం చేశారు. పాఠశాలల్లో జరుగుతున్న అవకతవకలు, ఫీజుల దోపిడీ, నాణ్యమైన బోధన లోపం వంటి అంశాలను విద్యార్థి సంఘాలు బహిర్గతం చేయకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా కనిపిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా ఎన్నో సందర్భాల్లో విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు నిరసనలు, వినతులు, డిమాండ్ల ద్వారా పాఠశాలలు, కళాశాలలలో మెరుగైన సౌకర్యాలు, బోధన ప్రమాణాలు, పారదర్శక పరిపాలన సాధించాయనే విషయం ప్రభుత్వాలు మరువకూడదని హెచ్చరించారు. మధ్యాహ్న భోజన పథకం మెరుగులు, లైబ్రరీలు, సైన్స్ ల్యాబ్‌లు, మరుగుదొడ్లు, సురక్షిత త్రాగునీటి సదుపాయాలు వంటి అనేక సేవలకు విద్యార్థి ఉద్యమాలే కారణం అన్నారు. సుప్రీంకోర్టు పాఠశాల భద్రత, పర్యవేక్షణలో సమాజం పాత్రను ఉటంకించిందని, అలాగే జాతీయ విద్యా విధానం (1986, 1992 సవరణ) మరియు కొఠారి కమిషన్ రిపోర్ట్ కూడా పాఠశాలల పనితీరును సమాజం పర్యవేక్షించాలనే సిఫారసు చేశాయనే విషయం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు, ఉత్తర్వులు జారీ చేసిన విద్యాశాఖ అధికారులకు తెలియదా అని ప్రశ్నించారు. నారా లోకేష్ ఈ ఆదేశంపై తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ యాజమాన్యాల ప్రయోజనాల కోసం విద్యార్థి సంఘాల ప్రజాస్వామ్య హక్కులను కత్తిరించే ప్రయత్నాలను సహించబోమన్నారు. ఇదే విషయంపై డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ మరియు విద్యాశాఖ మంత్రి కి లేఖలు పంపించామని తెలిపారు. ఈ అసంబద్ధ ఉత్తర్వులు రద్దు అయ్యేవరకు పోరాటం కొనసాగుతుందని డా. కార్తీక్ సింగంపల్లి స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో సమాజ భాగస్వామ్యం కొనసాగించేందుకు, పాఠశాలలు మరింత పారదర్శకత తో పని చేసేందుకు తగిన మార్గదర్శకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# ఓటిటిలో జియోహాట్‌స్టార్, సన్ నెక్స్ట్ పీరమల్ ఫైనాన్స్ సమీక్షలో

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పీరమల్ ఫైనాన్స్ యొక్క 'సమీక్ష' ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్న వినియోగదారుల నిజజీవిత కథలను సమర్పిస్తూ,ఆర్థిక చేరికను ప్రోత్సహించడంలో మరియు దేశవ్యాప్తంగా వ్యక్తులు,చిన్న వ్యాపారాలను శక్తివంతం చేయడంలో కంపెనీ యొక్క అచంచల నిబద్ధతను హైలైట్ చేస్తుంది. ఆర్థిక అవగాహనను మరింత చేరువ చేసేందుకు ఈ చొరవ పీరమల్ ఫైనాన్స్ లక్ష్యాన్ని బలోపేతం చేస్తోంది. ఓ టి టి ప్లాట్‌ఫామ్‌లలో 'సమీక్ష' ప్రారంభించటం ద్వారా, సంస్థ ఆంధ్రప్రదేశ్‌తో సహా దేశవ్యాప్తంగా విస్తృత ప్రేక్షకులకు ఈ కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకురావడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది, వీక్షకులకు సౌలభ్యం మరియు సౌకర్యాన్ని అందించాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతోంది.
'హమ్ కాగజ్ సే జ్యాదా నీయత్ దేఖతే హై' అనే నమ్మకంతో రూపొందించిన సమీక్ష, సరైన మార్గదర్శకత్వం మరియు పట్టుదలతో తమ జీవితాలను మార్చుకున్న సాధారణ వ్యక్తుల స్ఫూర్తిదాయక ఆర్థిక ప్రయాణాలను హైలైట్ చేస్తుంది. ఓటిటి ప్లాట్‌ఫామ్‌లలో ప్రారంభించడంతో, పీరమల్ ఫైనాన్స్ మరింత విస్తృతమైన ప్రేక్షకులను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది, ముఖ్యంగా సంస్థ తన బలమైన కనెక్షన్లను నిర్మించుకున్న ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ బ్రహ్మాజీ నిర్వహించిన హృదయపూర్వక మరియు స్ఫూర్తిదాయకమైన ఇంటర్వ్యూలో, శ్రీ కాసోజు చారి జీవిత ప్రయాణం కేంద్రబిందువుగా నిలిచింది. తన సొంత ఇంటి కలను నెరవేర్చుకునేందుకు ఆయన చూపిన దృఢ సంకల్పం, నైపుణ్యం మరియు అభిరుచిని బ్రహ్మాజీ చక్కగా ప్రస్తావించారు. ఆ లోతైన సంభాషణలో, కాసోజు చారి తన కలల ఇంటిని సాకారం చేసుకునే దిశగా చేసిన శ్రమ, ఎదుర్కొన్న సవాళ్ళు, పొందిన విజయాన్ని భావోద్వేగపూరితంగా




పంచుకున్నారు.సమీక్ష యూట్యూబ్, జియోహాట్‌స్టార్ మరియు సన్ నెక్స్ట్ ఓటిటి ప్లాట్‌ఫామ్‌లలో ప్రత్యక్ష ప్రసారం చేయబడటం ద్వారా, విస్తృత ప్రేక్షకులతో కనెక్ట్ అవుతుంది అలాగే ఆర్థిక చేరిక సందేశాన్ని విస్తరిస్తుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, శ్రీ జగదీప్ మల్లారెడ్డి, చీఫ్ బిజినెస్ ఆఫీసర్,పీరమల్ ఫైనాన్స్ ఇలా అన్నారు,"మిస్టర్ చారి వంటి కథలు అభివృద్ధి చెందుతున్న భారతదేశం యొక్క ఆకాంక్షలను ప్రతిబింబిస్తాయి. చిన్న పట్టణాల నుండి వచ్చిన, నైపుణ్యంతో ఎదిగిన స్వీయ-నిర్మిత వ్యక్తులు తమ పురోగతి పట్ల గర్వపడతారు. సమీక్ష వంటి కార్యక్రమాలు ఈ ప్రేరణాత్మక ప్రయాణాలను హైలైట్ చేయడమే కాదు, ఇంటి యాజమాన్యం వంటి ఆర్థిక లక్ష్యాలు వ్యక్తిగత విజయ చిహ్నాలుగా ఎలా మారుతాయో కూడా చూపిస్తాయి."
4.2 మిలియన్లకు పైగా కస్టమర్లకు సేవలు అందిస్తూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న జాతీయ ఎన్ బి ఎఫ్ సి లలో ఒకటిగా, 1,000కు పైగా ప్రదేశాల్లో బలమైన ఉనికితో, పీరమల్ ఫైనాన్స్ ఆంధ్రప్రదేశ్ వంటి మార్కెట్లలో అపారమైన అవకాశాలను చూస్తోంది. 'సమీక్ష' కేవలం కథ చెప్పే మాధ్యమం మాత్రమే కాదు, ఇది నమ్మకాన్ని పెంపొందించడానికి, స్థానిక ఆకాంక్షలను లోతుగా అర్థం చేసుకోవడానికి, మరియు అభివృద్ధి చెందుతున్న భారతదేశం యొక్క అసలైన అవసరాలకు సమీపంగా ఉండటానికి శక్తివంతమైన మార్గాన్ని సూచిస్తుంది. శ్రీ అరవింద్ అయ్యర్, మార్కెటింగ్ హెడ్, పీరమల్ ఫైనాన్స్ ఇలా అన్నారు, "సమీక్ష కేవలం ఓ సిరీస్ మాత్రమే కాదు, ఇది మా కస్టమర్లను కాగితపు పనులకు మించి అర్థం చేసుకోవాలనే మా లోతైన నిబద్ధతకు ప్రతిబింబం. ఇది వారి నిజమైన ఉద్దేశాలు, ఆశయాలను గుర్తించడంపైనే కాకుండా, సంఖ్యల వెనుక ఉన్న మానవత్వాన్ని చూడడంపైనా ఉంది. ఇవి అనుకూల పరిస్థితులు లేనప్పటికీ, ఆర్థిక సాధికారత వైపు ఆ మొదటి అడుగు వేసి తమ కలలను నిజం చేసుకునే వ్యక్తుల అసలైన కథలు."

## రాపాక నుండి మెట్టగంగాలమ్మ గుడి వరకు బిటి రోడ్డు పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ-రుడా చైర్మన్ బొడ్డు




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలం, రాపాక నుండి మెట్టగంగాలమ్మ గుడి వరకు బిటి రోడ్డు అభివృద్ధి పనులకు (రూ. 1.25 కోట్ల అంచనా వ్యయంతో) సోమవారం రాజనగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మరియు రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి చేతుల మీదుగా శంఖుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణను మరియు రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ని గజమాలలతో సత్కరించారు. అనంతరం జాతీయ జండాలను పట్టుకొని తరంగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన , తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు పాల్గొన్నారు.

## వలవల రాజా మనువడి అన్నప్రాసన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బత్తుల రుడా చైర్మన్ బొడ్డు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి మరియు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు పోలవాల రాజా మనవడు అన్నప్రాసన కార్యక్రమానికి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మరియు రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి హాజరై నిండు మనసుతో అక్షింతలు వేసి చిరంజీవిని ఆశీర్వదించారు.

## డిఆర్‌డిఏ సెర్ప్ అధ్యక్షురాలిగా కందికట్ల అరుణ




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్** రాజానగరం నియోజకవర్గంలో ఎస్సీ మహిళకు ప్రాధాన్యం కల్పిస్తూ జిల్లా మహిళా సమాఖ్య (డిఆర్ డిఏ) అధ్యక్ష పదవిని సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన కందికట్ల అరుణకు కేటాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తులు బలరామకృష్ణకు కందికట్ల అరుణ కృతజ్ఞతలు తెలిపారు.కోరుకొండలోని పార్టీ కార్యాలయంలో అరుణను పార్టీ నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీతానగరం మండల కన్వీనర్ కారిచర్ల విజయశంకర్, సీతానగరం సొసైటీ చైర్మన్ మట్ట వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీనీ బిజెపి పార్టీ అరెస్టు చేయడం హేయమైన చర్య



**కొవ్వూరు, విశ్వంవాయిస్ న్యూస్:** ఇండియా కూటమి నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినట్లేనని కొవ్వూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మహమ్మద్ ఫసి ఉల్లాహ్ బేగ్ అన్నారు.సోమవారం కొవ్వూరు మండలం కాపవరం గ్రామంలో రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్కే మరియు ఇండియా కూటమి నాయకుల అరెస్టుకు నిరసనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పసి ఉల్లా బేగ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఎలక్షన్ కమిషన్ చేసిన తప్పులను పూర్తి సాక్షాదారులతో 70 నిమిషాల పాటు భారతదేశ మీడియా ముందు ఉంచితే దానికి సరైన సమాధానం చెప్పలేక ఎలక్షన్ కమిషన్ మరియు బిజెపి పార్టీ ఆయన అరెస్టు చేయడం హేయమైన చర్యని అన్నారు. ఒకే వ్యక్తి ఒకే ఓటు అనే నినాదంతో రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి యావత్ భారతీయులందరూ మద్దతు పలకడంతో బిజెపి ప్రభుత్వం నోచలేక అక్రమ అరెస్టు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శాఖ పుల్లారావు కొవ్వూరు పట్టణ అధ్యక్షులు బొచ్చు బుచ్చు బాబు చాగల్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మట్ట సుబ్బారావు తాళ్లపూడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడమంచిలి చంద్రశేఖర్ కొవ్వూరు నియోజకవర్గం అయినం సుబ్రహ్మణ్యం కొవ్వూరు నియోజకవర్గం మైనార్టీ చైర్మన్ అబ్దుల్ బదుశా, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధితురాలి కుటుంబానికి పూర్తి న్యాయం చేస్తాం

**నిందితులకు కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం తరపున చర్యలు..**

**వరకట్న వేధింపులతో ఇటీవల మరణించిన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ధైర్యం చెప్పిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ**



**కొండవరం(మొవ్వ):** వరకట్న వేధింపులకు బలైన పల్లికొండ శ్రీవిద్య ఆత్మకు శాంతి చేకూర్చేలా కుటుంబ సభ్యులకు పూర్తి న్యాయం చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ భరోసా ఇచ్చారు. ఇటీవల వరకట్న వేధింపులకు ఉయ్యూరులో అత్త వారింటి వద్ద ఈ నెల మూడవ తేదీన మరణించిన పల్లికొండ శ్రీవిద్య వారి కుటుంబ సభ్యులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సోమవారం ఉదయం మొవ్వ మండలం, కొండవరం గ్రామంలో వారి గృహం వద్ద పరామర్శించి, జరిగిన సంఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను బాధితురాలి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని చర్యలు చేపట్టి నిందితులకు కఠిన శిక్షపడేలా బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయంలో రాష్ట్ర మహిళా కమిషన్ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. తమ కుమార్తె చనిపోయేంత పిరికిది కాదని, పూర్తి విచారణ చేపట్టి న్యాయం చేయాలని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కోరారు. అనంతరం ఏపీ మహిళా కమిషన్ చైర్పర్సన్ మీడియాతో మాట్లాడుతూ కొండవరం గ్రామానికి చెందిన పల్లికొండ నాగరాజు, శివ నందీశ్వరమ్మల 23 ఏళ్ల కుమార్తె వివాహం జరిగిన మూడు నెలలకే చనిపోవడం చాలా బాధాకరమన్నారు. భర్తతో పాటు అత్తింటి వారు అదనపు కట్నం కోసం ఆమెను మానసికంగా, శారీరకంగా హింసించి మరణానికి గురిచేసిన వారిని క్షమించరాని తీవ్రమైన నేరంగా పేర్కొంటూ ప్రస్తుతం కేసుకు సంబంధించిన విచారణ పూర్తి కాగానే నిందితులకు కఠిన శిక్ష విధిస్తామన్నారు. విద్యార్థి దశలో ఎంతో ప్రతిభ కలిగి కృష్ణా విశ్వవిద్యాలయం నుంచి ఎమ్మెస్సీ కెమిస్ట్రీలో బంగారు పతకం సాధించిన శ్రీవిద్య, ప్రైవేట్ కళాశాల నుంచి ఉద్యోగ అవకాశాన్ని పొందడంతో పాటు ఇటీవల రాసిన ఆర్ ఆర్ బి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి తన సత్తా నిరూపించుకుందని, ఎంతో బంగారు భవిష్యత్తు కలిగిన ఆమె జీవితం విషాదకరంగా ముగియటం జీర్ణించుకోలేని సంఘటన అన్నారు. ఏ ఆడపిల్లకైనా పెళ్లి అనేది ఎన్నో ఆశలు, కలలతో కొత్త జీవితాన్ని ప్రసాదిస్తుందని, అయితే కాళ్ల పారాణి ఆరకముందే అత్తింటి వారి వరకట్న వేధింపులకు గురై విషాదంతో మరణించడం చాలా బాధాకరమన్నారు. బాధితురాలి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుపై జాప్యం చేయకుండా పోలీసులు వెంటనే స్పందించి కేసు నమోదు చేశారని, ప్రస్తుతం కేసు విచారణ కొనసాగుతోందని, దీనిని మరింత వేగవంతం చేసి బాధితురాలి కోరిక మేరకు నిందితులకు కఠిన శిక్షపడేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో మరి ఏ మహిళకు ఇలాంటి పరిస్థితులు రాకుండా ఉండేందుకు, అత్తింటి వారింట్లో ఆడపిల్లలకు ఎదురయ్యే సమస్యలను తల్లిదండ్రుల దృష్టికి తీసుకురావాలని, అందుకు రక్షణ కల్పించడానికి వన్ స్టాప్ సెంటర్లు, మహిళా పోలీస్ స్టేషన్, మహిళా కమిషన్ వంటివి అండగా ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆడపిల్లలు ఫిర్యాదు చేయడంలో సంకోచించవద్దని, సమస్యలను ఎదుర్కోవడంలో ధైర్యంగా ఉండాలని, సొంత కాళ్ళ మీద నిలబడేందుకు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. ఉయ్యూరు ఆర్డీవో బీఎస్ హేలా షారోన్, డి.ఎస్.పి ధీరజ్ వినీల్, తహసిల్దార్ మస్తాన్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు తదితరులు ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ తో పాటు ఉన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలి

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య**



**హైదరాబాద్ :** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు ఎట్టి పరిస్థితులలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తూ ఎన్నికలకు వెళ్లాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాం. 18 బిసి సంఘాల సమావేశం జరిగింది. ప్రభుత్వం ఘర్షణ వైఖరితో కాకుండ ప్రత్యామ్నాయ పద్ధతి ఆలోచించి రిజర్వేషన్లు పెంచే మార్గాలు ఆలోచించాలి. కేంద్రంపై యుద్ధం ప్రకటించి ధర్నాలు చేస్తే సరిపోదు. దీ సంఘాలు, ప్రజాసంఘాలు చేయవలసిన కార్యక్రమం బీసీ రిజర్వేషన్లు సాదించాలంటే, పాసుకూలంగా కేంద్రంలో ఉండి అఖిలపక్షం తో అన్నీ రాజకీయ పార్టీలతో మాట్లాడి పరిష్కరించాలి - సాధించాలి. కేంద్రంలో ఘర్షణ వైఖరితో ఉండడం, కేంద్ర మంత్రులను విమర్శించడం లాంటి చర్యలు రిజర్వేషన్లు సాధించడానికి ఎలా సాధ్యం ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్ సాధించడానికి మార్గాలు పితకాలి ఘర్షణ వైఖరి కాదు. అవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి ఇష్టం లేక సమస్య ఎక్కదారి పట్టించడానికి ప్రయత్నం చేస్తుంది. కేంద్రంపై వ్యతిరేక ప్రచారం చేస్తుందని ప్రజలు భావిస్తున్నారు. కేంద్రంపై నెట్టి తప్పించుకొని ప్రయత్నం చేస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికలు జరిపే అధికారం ఎవరికి యుంది. రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి యుంది. బీసీ రిజర్వేషన్లు కూడా నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి యుంది. 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్ ఎవరు చేసారు. కాంగ్రెస్ చేసింది. అమలు చేసే భాధ్యత కాంగ్రెసుది. బిజెపి పై పెట్టి తప్పించుకొనే ఆలోచన మానుకోవాలి. అన్ని పార్టీల మద్దతు కూడా తీసుకొని 42 శాతం రిజర్వేషన్ సాదించాలి, రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డి6, టి6, ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశాడు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు ఏమైనా న్యాయమైన సమస్యలు భావిస్తే సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీలు, కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాత్తం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారమైన న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు అసెంబ్లీలో చట్టం చేశారు జీవో తీయకుండా కోర్టు కొట్టి వేస్తుందని ఊహాగానాలతో పెండింగ్లో పెట్టారు. జీవో తీసి ముందుకు వెళ్ళాలి. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వద్దేపల్లి హనుమంతు, సి. రాజేందర్, భూపేష్ సాగర్, రమాదేవి, నిఖిల్, ప్రవీణ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీ ప్రణాళిక తో కరీంనగర్ అభివృద్ధి మానేరు రివర్ ఫ్రంట్ పనులు పూర్తి చేస్తాం



**కరీంనగర్ :** నగరంలో మిగిలిపోయిన పనులు పూర్తి చేసేందుకు కార్యాచరణశాతవాహన యూనివర్సిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి. ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు. ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలతో కలిసి పలు అభివృద్ధి పనుల ప్రారంభం. సుడా వాణిజ్య భవన సముదాయ నిర్మాణం, ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన. పకడ్బందీ ప్రణాళికతో కరీంనగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, ఒక మాడల్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన సుడా వాణిజ్య భవన సముదాయ నిర్మాణం, ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ ఆధునీకరణ పనులకు మంత్రి శ్రీధర్ బాబు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ హాజరయ్యారు. దాదాపు 4.79 కోట్లతో మౌలిక వసతుల కల్పన. ఆధునీకరణ పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. కరీంనగర్ నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి ప్రణాళిక బద్దంగా ముందుకు వెళు న్నామని పేర్కొన్నారు. నాలుగు కోట్లతో సుడా వాణిజ్య భవన నిర్మాణాన్ని చేపడుతు న్నామని తెలిపారు. ప్రస్తుతం రెండు కోట్లు మంజూరు అయ్యాయనీ, వాటితో పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ పనులు 79 లక్షలతో చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించిన పనులు నాణ్యతతో చేపట్టేలా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ జరపాలని సూచించారు. పనులు వేగవంతంగా చేపట్టి త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో నగరంలో మిగిలిపోయిన పనులకు ఒక ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామనీ, ఆ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చూస్తామన్నారు. అదేవిధంగా కరీంనగర్ కు తలమానికంగా నిలిచే మానేర్ రివర్ ఫ్రంట్ పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కరీంనగర్ శాతవాహన యునివర్సిటీ లో తాము ఏర్పాటు చేసిన గ్రూపులతోనే యూనివర్సిటీ రన్ అయిందనీ, తమ ప్రభుత్వం వచ్చాక శాతవాహన యూనివర్శిటీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, మహేశ్వర్ మాజీ ఎమ్మెల్యేలు ఆరెపల్లి మోహన్, మృత్యుంజయం, జిల్లాఅధికారులు, , మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులలో ఎన్నికల్లో చట్టాలు పని చేయట్లేదు.

**- కానుబోయిన సాగర్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** “బీహార్ రే బెటర్” ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పులివెందులలో జరుగుతున్న ఒక చిన్న ఎన్నిక జడ్పిటిసి ఉపఎన్నికలలో చట్టాలు ఎక్కడ పని చేయట్లేదు. నిన్న పులివెందులలో ఉపఎన్నికను తీరుతన్నులు పరిశీలించేం దుకు వెళ్లగా అక్కడ ప్రజాస్వామ్యం పద్ధతిలో జరగాల్సిన ఎన్నికలు తప్పుదోవ పడుతున్నాయి సక్రముగా నడిపించాల్సిన ఎన్నికల కమిషన్ వారు సైతం చూసి చూడనట్లుగా పాటిస్తున్నట్టుగా పరిస్థితిని అక్కడ తీరుతున్నలను చూస్తే అర్థమవుతుంది. పులివెందులకు వెళ్లి అక్కడ పరిస్థితుల్ని తెలుసుకొని స్థానిక ఓటర్లను అడిగినప్పుడు ఇప్పటివరకు ప్రజాస్వామ్యంలో ఎప్పుడు ఇలా జరగలేదని మా ఊరిలో వేయాల్సిన ఓట్లు ఇంచుమించుగా నాలుగైదు కిలోమీటర్ల వెళ్లి వేయాలని అంటే ముసలి ,ముతక, వికలాంగులు, అంధులు ఎలా వేస్తారు అని మా ఓటు హక్కులని, ప్రజాస్వామ్యం హక్కు నీ కాల రాస్తున్నట్లు అన్ని ఎన్నికల కమిషన్ వారు పకడ్బందీగా ప్రజాస్వామ్య పద్ధతులో చేయాల్సినా ఎన్నికలు ఎక్కడ చేసే పరిస్థితులు కాన రావట్లేదని అక్కడ ప్రజలు తెలియజేశారని. ప్రతిచోట ప్రభుత్వ అధికార దుర్వినియోగం ,ఎలక్షన్ కు విరుద్ధంగా పోలింగ్ కేంద్రాలు మార్చి వేయడం ఇలాంటివి ఎన్నికల కమిషనర్ వారికి ఎంత చెప్పినా ఈ అంశాలను పరిశీలన తీసుకోవట్లేదని అలా విని అలా ఆదేశాలు జారీ చేస్తున్నారు తప్పితే పరిగణలోకి తీసుకోవట్లేదు. పులివెందులలో ప్రజాస్వామ్య పద్ధతిలో రేపు జరగబోవు ఎన్నికలు జరపాలని ప్రజాస్వామ్యం నీ కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఎన్నికల కమిషన్ మీద ఉన్నదని స్థానిక ప్రజలు ఎంత విన్నవించుకుంటున్న ఎక్కడ జరగట్లేదు. కేవలం ఇంచుమించుగా 11000 లోపు ఓట్లు పోలయ్యే ఈ జెడ్పిటిసి ఎన్నికలకు టిడిపి వర్గాలు ఇంత చేయడం రాష్ట్ర ప్రజలందరూ కూడా గమనిస్తున్నారని, ఎన్నికల కమిషన్ వారికి స్వతంత్రం గా నిర్ణయాలు తీసుకుని అధికారాలు ఉన్నాయని ఎందుకిలా చేస్తున్నారని ప్రజలందరూ ఆలోచించే స్థాయికి దిగజారిపోతున్నాయని రాష్ట్రంలో ఎన్నికలు భవిష్యత్తులో ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్యం విలువలు లో బీహార్లో చట్టాలే పని చేయవని నానుడు ఉంది ఆంధ్రప్రదేశ్లో చట్టాలు లేవని దిశగా పరిస్థితులు అర్థమవుతున్నాయని అక్కడ తీరుతున్నలు చూస్తే తెలుస్తుంది , కేవలం వైయస్సార్సీపిని “ పులివెందులలో ఓడిస్తే రాష్ట్రంలో పార్టీ వికైపోయినట్టు” ఒక సంకేతాలు తీసుకురావాలని ప్రయత్నాలు చేస్తున్నారు అది మాటికి జరగదని స్థానిక పులివెందుల ప్రజలు తేల్చేస్తున్నారు. అక్కడ ఎన్ని చేసిన, ఎన్ని కుతంత్రాలు చేసినా , గెలిచేది ప్రజల్లో నుంచి పుట్టుకొచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని విజయ కేతనం ఎగరవేస్తుంది ప్రజా మద్దతుతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లుతుందని తెలియజేశారు. కేవలం టిడిపి వారు ధన బలంతో, అధికార బలంతో, గెలవాలని చూస్తున్నారు అది ముమ్మాటికీ పులివెందుల ప్రజలు జరగనివ్వరని ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ మాజీ స్టేట్ డైరెక్టర్ కానుబోయిన సాగర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## కోటికేశవరంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్.

**- నులుపురుగుల వారోత్సవాలు జయప్రదం చేయండి.**



**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్:** కోటికేశవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో ఉన్న గర్భిణీలు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ పథకం కింద ఉచిత పరీక్షలు చేయించుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షిత కాన్పులు చేయించుకోవాలని ప్రాథమిక వైద్య అధికారిణి కిల్లి కృష్ణవేణి అన్నారు. సోమవారం కోటికేశవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గర్భిణీలకు ఉచిత పరీక్షలు చేసి, సురక్షిత కాన్పులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ గర్భిణీలు సకాలంలో పరీక్షలు చేయించుకొని, మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని తద్వారా సుఖప్రసవానికి ఆస్కారం ఉంటుందన్నారు. అదే విధంగా నేటి నుండి నులుపురుగుల నివారణ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు చేసి నులిపురుగుల నివారణకు ఆల్బెండంజల్ పంపిణీ చేస్తామన్నారు. గర్భిణీలు ప్రభుత్వ ఆస్పత్రిలో సుఖప్రసవాలు చేయించుకొని, పుట్టిన వెంటనే బిడ్డకు మురిపాలు పట్టించడం వల్ల కలిగే ప్రయోజనం వివరించారు. మురిపాల వల్ల చిన్నపిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి బాగా పెరుగుతుందని తద్వారా తల్లి బిడ్డలు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సిబ్బంది, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పదవి ముఖ్యం కాదు.. అవినీతి రహిత పాలన అందించాలి

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**హైదరాబాద్ :** మంత్రి పదవి ఇస్తామన్న హామీని అధిష్టానం అమలు చేయలేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మంత్రి పదవి హామీ వాస్తవమేనని తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చెప్పారని అన్నారు. భట్టి విక్రమార్క వ్యాఖ్యలపై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్పందించారు. రాష్ట్ర ముఖ్యనేతలు అడ్డుకుంటూ, అవమానిస్తున్నారన్న వాస్తవాన్ని మీడియా ద్వారా ప్రజలకు వివరించిన భట్టికి ధన్యవాదాలు తెలియజేశారు. తనకు మంత్రి పదవి ముఖ్యం కాదని, తెలంగాణ సమాజ ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన ఉండాలని ఆశిస్తున్నాని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను సర్కారు అమలు చేయాలని, అవినీతి రహిత పాలన అందించాలని కోరుతున్నానని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

## సివిల్స్‌కు సన్నద్ధమయ్యే వారికి సాయం చేస్తాం : భట్టి

**హైదరాబాద్:** రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ద్వారా సాయం అందిస్తున్నామని తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. సివిల్స్ కు సన్నద్ధమయ్యే వారికి ఎంతో కొంత సాయం చేయాలని అన్నారు. ప్రజాభవన్ రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం ద్వారా చెక్కుల పంపిణీ చేశారు. సివిల్స్- 2025 మెయిన్స్ కు ఎంపికైన అభ్యర్థులకు రూ. లక్ష చెక్కుల పంపిణీ అందజేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్- 2024 విజేతలకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు.

# ఇక కొత్త ఆదాయ పన్ను చట్టం

న్యూఢిల్లీ

ఆదాయ పన్ను (ఐటీ) చట్టం మరింత సులభతరంకానుంది. ఇందుకోసం ఆదాయ పన్ను బిల్లు, 2025 పేరుతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బిల్లును లోక్‌సభ సోమవారం మూజువాణి ఓటుతో ఆమోదించింది. పన్ను చెల్లింపుదారుల ందరికీ సులభంగా అర్థమయ్యేలా ఈ బిల్లును రూపొందించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. రాజ్యసభ ఆమోదం తర్వాత రాష్ట్రపతి ఆమోద ముద్ర వేస్తే వచ్చే ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ బిల్లు 'ఆదాయ పన్ను చట్టం, 2025' పేరుతో అమల్లోకిరానుంది. ఈ బిల్లులోని ప్రధానాంశాలు ఏమిటంటే..



**రిఫండ్స్‌పై ఊరట..**

కొత్త ఐటీ చట్టంలో ఆలస్యంగా ఐటీ రిటర్న్‌లు దాఖలు చేసే వారికి రిఫండ్స్ రద్దు చేస్తారనే ప్రచారం జరిగింది. అయితే అలాంటిదేమీ లేకుండా ఆలస్యంగా రిటర్న్‌లు ఫైల్ చేసే వారికీ రిఫండ్స్‌ను అనుమతించబోతున్నారు. అనారోగ్యం, సాంకేతిక సమస్యలతో సకాలంలో ఐటీ రిటర్న్‌లు ఫైల్ చేయలేని వారికి ఇది పెద్ద ఊరట కానుంది. ఇక టీడీఎస్ చెల్లింపుదారులకూ కొత్త ఐటీ చట్టం ఊరట కల్పించనుంది. ఈ వివరాలు ఆలస్యంగా ఫైల్ చేసినా జరిమానాలు ఉండవు. అలాగే టీడీఎస్ చెల్లింపు భారం లేని పన్ను చెల్లింపుదారులు ముందుగానే 'నిల్ టీడీఎస్' సర్టిఫికెట్ పొందేందుకూ అవకాశం లభించనుంది.

**కమ్యూటెడ్ పెన్షన్‌పై..**

ప్రస్తుతం ఉద్యోగులకు కమ్యూటెడ్ పెన్షన్‌పై పన్ను మినహాయింపు సదుపాయం ఉంది. ఇప్పుడు ఈ ప్రయోజనాన్ని ఉద్యోగేతరులకూ విస్తరించబోతున్నారు. ఎల్ఐసీ పెన్షన్ ఫండ్ వంటి ప్రత్యేక ఫండ్స్ నుంచి ఒకేసారి ఏక మొత్తంలో పెన్షన్ అందుకునే వారికీ ఈ ప్రయోజనం లభిస్తుంది.

**ప్రాపర్టీ ట్యాక్స్‌పై స్పష్టత**

గృహ ఆస్తుల ఆదాయం పన్ను మదింపుపైనా కొత్త చట్టంలో ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. మునిసిపల్ ట్యాక్స్‌లు పోగా వచ్చే వార్షిక ఆదాయం నుంచి 30 శాతాన్ని స్టాండర్డ్ డిడక్షన్‌గా అనుమతిస్తారు. ఇల్లు కొనేందుకు, నిర్మించేందుకు లేదా మరమ్మతు చేయించేందుకు చేసిన అప్పులపై చెల్లించే వడ్డీకి కూడా గృహ యజమానులు ఈ ఆదాయం నుంచి డిడక్షన్ పొందవచ్చు. గృహాస్తి మొత్తాన్ని లేదా కొంత భాగాన్ని మాత్రమే అద్దెకు ఇస్తే.. సముచిత లేదా వాస్తవ అద్దె ఆదాయం.. ఈ రెండింటిలో ఏది ఎక్కువైతే దాన్ని మాత్రమే గృహాస్తి ఆదాయంగా పరిగణిస్తారు. కాగా, కొత్త చట్టంలో ప్రస్తుత ఆదాయ శ్లాబులు యథాతథంగా ఉండనున్నాయి.

# పదిలో ముగ్గురే గ్రాడ్యుయేట్లు!

పదిలో ముగ్గురే.. అవును మీరు చదువుతున్నది నిజమే. దేశంలో పది మంది యువతలో ముగ్గురు మాత్రమే డిగ్రీ, ఆపై వరకు చదువుకున్నారు. మిగిలిన వారంతా ఇంటర్/డిప్లొమాకే పరిమితమవుతున్నారు. దేశంలో 15%–%29 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత సుమారు 42 కోట్ల మంది ఉన్నారు. మొత్తం జనాభాలో వీరి వాటా దాదాపు 29%. వీరిలో సుమారు కోటికిపైగా నిరక్షరాస్యులు ఉన్నారు. ఒక వ్యక్తి ఆలోచనలను తీర్చిదిద్దడంలో సహాయపడే కీలక అంశాల్లో విద్య ఒకటి. ముఖ్యంగా యువత.. దేశంలో ఉత్పాదక శక్తులుగా, విలువైన మానవ వనరులుగా, వినూత్న పౌరులుగా మారడానికి వీలు కల్పించే ఆయుధం కూడా అదే. అలాంటి విద్య.. ప్రత్యేకించి ఉన్నత విద్య మనదేశంలో ఇప్పటికీ గ్రామీణులకు అందని ద్రాక్షలానే ఉంది. అక్షరాస్యత స్థాయిలు స్థిరంగా పెరుగుతున్నప్పటికీ దేశవ్యాప్తంగా సమాజంలోని అన్ని వర్గాలకు అందుబాటులో ఉన్న విద్య నాణ్యత ఇప్పటికీ ఆశించిన స్థాయిలో లేదని 'పీపుల్ రీసెర్చ్ ఆన్ ఇండియాస్ కంజ్యూమర్ ఎకానమీ' (పీఆర్ఐసీఈ) విడుదల చేసిన 'నావిగేటింగ్ ది యూత్ ఫ్రాంటియర్' అనే పరిశోధనా పత్రం వెల్లడించింది. ఈ విషయంలో పట్టణాలకు, పల్లెలకు మధ్య అసమానత స్పష్టంగా కనిపిస్తోందని తెలిపింది.

**ఉన్నత చదువులు పట్టణాలకే..**

దేశవ్యాప్తంగా 2024%–%25 నాటికి మొత్తం యువతలో 24% మంది.. అంటే సుమారు 9.9 కోట్ల మంది డిగ్రీ పూర్తి చేశారు. వీరిలో గ్రామీణ ప్రాంతాల వారి వాటా 52 శాతం. పోస్ట్ గ్రాడ్యుయేషన్ పట్టా దాదాపు 3 కోట్ల మంది అందుకున్నారు. వీరిలో 66 శాతం పట్టణవాసులే కావడం గమనార్హం. ఇతర ఉన్నత చదువులు చదివిన 20 లక్షల మంది యువతలో పట్టణ ప్రాంతాలవారు ఏకంగా 85 శాతం ఉన్నారు. అంటే ఉన్నత చదువులు పట్టణాలకే పరిమితం అవుతున్నట్టు స్పష్టం అవుతోంది. మొత్తం యువతలో ప్రాథమిక విద్య అభ్యసించిన వారు 7.3 కోట్లు (17%), మెట్రిక్ 7.6 కోట్లు (18%), ఇంటర్ 9.3 కోట్లు (22%),



టెక్నికల్/డిప్లొమా చేసినవారు 3.6 కోట్లు (9%) ఉన్నారు. యూత్‌లో 3% అంటే 1.3 కోట్ల మంది నిరక్షరాస్యులుగా మిగిలిపోయారు. ప్రాంతాలవారీగా చూస్తే డిగ్రీ, ఆపై చదువులు చదివిన వారు దక్షిణాది రాష్ట్రాల్లో అధికంగా ఉన్నారు.

# కదం తొక్కిన విపక్షం

న్యూఢిల్లీ

ఎన్నికల కమిషన్ తీరును నిరసిస్తూ ఢిల్లీలో ప్రతిపక్ష పార్టీల ఎంపీలు కదం తొక్కారు. బిహార్‌లో ఓటర్ల జాబితా విస్తృత సవరణ పేరుతో భారీగా ఓట్లను తొలగిస్తున్నారని, దేశవ్యాప్తంగా ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపిస్తూ.. సోమవారం నిరసన చేపట్టారు. పార్లమెంట్ భవనం నుంచి ఈసీ కార్యాలయం దాకా ఎంపీలు ప్రదర్శన చేపట్టగా.. వారిని ఢిల్లీ పోలీసులు మార్గమధ్యంలోనే అడ్డుకొని నిర్బంధించారు. ఈ క్రమంలో పోలీసులు, ఎంపీల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కొందరు నేతలు బారికేడ్లు ఎక్కి ముందుకెళ్లే యత్నం చేయడం, పోలీసులు వారిని అదుపులోకి తీసుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. ఇద్దరు మహిళా ఎంపీలు కళ్లుతిరిగి పడిపోయారు. ఎంపీల శాంతియుత నిరసనను అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని పలువురు నేతలు మండిపడ్డారు. సోమవారం ఉదయం పార్లమెంట్ సమావేశం కాగానే.. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)ను రద్దు చేయాలి.. ఓట్ల చోరీని నిలిపివేయాలి అని నినాదాలు చేస్తూ ప్రతిపక్ష సభ్యులు ఉభయ సభలను స్తంభింపజేశారు. దీంతో సభలు వాయిదా పడ్డాయి. అనంతరం ఉభయ సభలకు చెందిన దాదాపు 300 మంది ఇండియా కూటమి ఎంపీలు అక్కడి నుంచి ఎన్నికల కమిషన్ కార్యాలయానికి ప్రదర్శనగా బయలుదేరారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, ఎంపీ ప్రియాంకగాంధీ, సమాజ్‌వాది పార్టీ నేత అఖిలేశ్, ఎన్సీపీ–ఎస్పీ నేత శరద్‌పవార్, శివసేన నేతలు సంజయ్ రౌత్, ప్రియాంక చతుర్వేది, డీఎంకే నేత టీఆర్ బాలు, తృణమూల్ నేత డెరెక్ ఒబ్రెయిన్ సహా ఆర్జేడీ, లెఫ్ట్, ఆప్ నేతలు సైతం ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వంతో ఎన్నికల కమిషన్ కుమ్మక్కై బీజేపీని గెలిపిస్తోందని ఆరోపించారు. పార్లమెంట్ మకర ద్వారం నుంచి బయలుదేరి ప్రదర్శనగా వెళుతుండగా.. పోలీసులు అడుగడుగునా బారికేడ్లు ఏర్పాటు చేసి వారిని అడ్డుకున్నారు.





**బారికేడ్లు ఎక్కి నినాదాలు..**

సమాజ్‌వాది పార్టీ నేత అఖిలేశ్ యాదవ్, కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, మహిళా ఎంపీలు మహువా మోయిత్రా, సంజనా జాదవ్, జ్యోతిమణి, ఎన్సీపీ నేత సుప్రియా సూలే.. బారికేడ్ల పైకెక్కి ఎన్నికల కమిషన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకగాంధీ.. నిరసన జరిగినంతసేపు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చివరకు రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంకగాంధీ వాద్రా, అఖిలేశ్ యాదవ్, సంజయ్ రౌత్, ప్రియాంక చతుర్వేది సహా పలువురిని పోలీసులు బస్సుల్లోకి ఎక్కించి పార్లమెంట్ వీధిలో ఉన్న పోలీసస్టేషన్‌కు తరలించారు. ఆ తరువాత కొద్దిసేపటికి విడుదల చేశారు. కాగా, 30 మంది ఎంపీలను కలుసుకునేందుకు మాత్రమే ఎన్నికల కమిషన్ అనుమతి ఇచ్చిందని, కానీ.. 200 మందికి పైగా నేతలు ర్యాలీలో పాల్గొన్నారని డిప్యూటీ పోలీస్ కమిషనర్ దేవేశ్‌కుమార్ మహా తెలిపారు. శాంతిభద్రతలను పరిరక్షించేందుకు వారిని నిలువరించి నిర్బంధించాల్సి వచ్చిందన్నారు. బారికేడ్లు దాటి ముందుకెళ్లే ప్రయత్నంలో పోలీసులతో ఘర్షణ పడిన తృణమూల్ ఎంపీలు మహువా మోయిత్రా, మిథాలీ బాగ్ స్పృహ తప్పి పడిపోయారు. వారికి రాహుల్‌గాంధీ సాయం అందించడంతో మహువా తేరుకున్నారు. మిథాలీ తేరుకోకపోవడంతో ఆమెను లోహియా ఆస్పత్రికి తరలించారు.

**రాజకీయ యుద్ధం కాదు..**

తమది రాజకీయ పోరు కాదని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు చేస్తున్న యుద్ధమని రాహుల్‌గాంధీ అన్నారు. దేశంలో ఓట్లను కొల్లగొట్టి బీజేపీకి అనుకూలంగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తున్న తీరుపై తాము పోరాడుతున్నామని చెప్పారు. ఎన్నికల కమిషన్‌తో తాము మాట్లాడలేకపోతున్నామనేది వాస్తవమని, తమకు స్వచ్ఛమైన, నిజమైన ఓటర్ల జాబితా కావాలని డిమాండ్ చేశారు. ఒకే వ్యక్తికి ఒకే ఓటు ఉండాలన్న దానిపై తాము పోరాడుతున్నామని, వాస్తవాలను దేశ ప్రజలకు తెలియజేశామని పేర్కొన్నారు. కాగా, ఓట్ల చోరీపై తాము శాంతియుతంగా ప్రదర్శన చేస్తుంటే ప్రభుత్వం ఎందుకు భయపడుతోందో తెలియడం లేదని ఖర్గే అన్నారు. మరోవైపు రాహుల్‌గాంధీ లేవనెత్తిన ప్రశ్నలకు ఎన్నికల కమిషన్ జవాబు ఇవ్వకుండా.. ప్రమాణం చేయడాలనడం విడ్డూరమని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ వ్యాఖ్యానించారు. పోలీసులతో నిర్బంధించడం ద్వారా ప్రతిపక్షాల గొంతు నొక్కలేరని అఖిలేశ్ యాదవ్ అన్నారు.

## నేడే పార్లమెంట్ నిరవధిక వాయిదా

న్యూఢిల్లీ

పార్లమెంటు ఉభయ సభలను మంగళవారం నిరవధికంగా వాయిదా వేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. వర్షాకాల సమావేశాలను ఈ నెల 21 వరకు కొనసాగించాలని కేంద్రం ముందుగా నిర్ణయించినా.. వారం రోజుల ముందే వాయిదా వేయనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. బిహార్‌లో ఓటర్ల జాబితా విస్తృత సవరణ (ఎస్ఐఆర్), దేశవ్యాప్తంగా ఓట్ల చోరీపై ప్రతిపక్షాల నిరసన ఉధృతం కావడం, గత మూడు వారాలుగా ఉభయ సభలు స్తంభించిపోవడంతో ఆత్మరక్షణలో పడిన కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. సోమవారం ఉభయ సభల్లో ప్రతిపక్ష సభ్యులు గందరగోళం సృష్టించి ఎన్నికల కమిషన్ కార్యాలయానికి ప్రదర్శనగా వెళ్లడంతో.. కీలకమైన బిల్లులను ఎన్డీయే భాగస్వామ్య పార్టీల మద్దతుతో ఆమోదించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అత్యంత కీలకమైన జాతీయ క్రీడా పాలనా బిల్లు, జాతీయ యాంటీ డోపింగ్ (సవరణ) బిల్లు, ఆదాయ పన్ను బిల్లు వంటి వాటిని లోక్‌సభ ఆమోదించింది. మరోవైపు రాజ్యసభలో మర్చంట్ షిప్పింగ్ బిల్లు, గోవాలో అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎస్టీ ప్రాతినిధ్యాన్ని సవరించే బిల్లును ఆమోదించారు. కాగా, సమైక్య పింఛన్ పథకం చందాదారులకు పన్ను మినహాయింపులు కల్పిస్తూ పన్ను చట్టాలను, ముఖ్యంగా ఆదాయ పన్ను బిల్లును సవరిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో బిల్లును ప్రవేశ పెట్టారు. దీనిపై కొంతసేపు చర్చ జరిగిన అనంతరం సభను వాయిదా వేశారు. ఇక జాతీయ క్రీడాపాలనా బిల్లు, యాంటీ డోపింగ్ సవరణ బిల్లును మధ్యాహ్నం 2గంటల తర్వాత వరుసగా ఈ బిల్లులను ప్రవేశపెడుతూ.. ఒకదాని తర్వాత మరొకటి ఆమోదిస్తూ వచ్చారు. సాయంత్రం 4గంటల ప్రాంతంలో ఆదాయపన్ను బిల్లు, పన్ను చట్టాల సవరణ బిల్లును ఆమోదించగానే సభను మంగళవారానికి వాయిదా వేశారు

## సైబర్ మోసాలపై కేంద్రం నజర్



న్యూఢిల్లీ

ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు.. సైబర్ మోసాల కట్టడిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ తెలిపారు. సైబర్ కేటుగాళ్లల నేరాలకు ఉపయోగించే సిమ్‌కార్డులను తక్షణమే బ్లాక్ చేసే అధికారాలను జిల్లా స్థాయిలో ఎస్పీలకు దఖలుపరచాలని నిర్ణయించినట్లు వివరించారు. కేటుగాళ్ల లొకేషన్లు, బ్యాంకింగ్, టెలికాం సోర్సుల వివరాలను దేశంలోని అన్ని పోలీసస్టేషన్లకు అందజేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. సోమవారం ఆయన ఢిల్లీలోని తన కార్యాలయంలో 14సీ (భారత సైబర్ నేరాల సమన్వయ కేంద్రం) ఆధ్వర్యంలో అమల్లోకి తీసుకొచ్చిన సమన్వయ్ ప్లాట్‌ఫాం, సైబర్ కమాండో ప్రోగ్రామ్‌పై హోంశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. వివిధ రాష్ట్రాల పోలీసు విభాగాల మ?ధ్య సమన్వయానికి 'సమన్వయ్ ప్లాట్‌ఫాం' దోహదపడుతుందని అధికారులు బండి సంజయ్‌కి వివరించారు. దీనిపై సంజయ్ మాట్లాడుతూ.. గ్రామగ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని, ఇందుకోసం తెలంగాణ ను పైలట్‌ప్రాజెక్టుగా తీసుకున్నట్లు చెప్పారు. త్వరలో తెలంగాణలో ఒక రోజంతా సెమెనార్‌ను ఏర్పాటు చేస్తామన్నా రు. సైబర్ నేరాలపై అవగాహన ఉన్న హోంగార్డు మొద లు, ఎస్పీస్థాయి అధికారితో కలిపి.. ఒక్కో జిల్లా నుంచి 10 మందిని ఎంపిక చేసి, వారికి అవగాహన కల్పిస్తామన్నారు. వీరంతా టీచర్లు, న్యాయవాదులు, ఇంజనీర్లు, డాక్టర్లు, జర్నలిస్టులు, ప్రొఫెసర్లు.. ఇలా వివిధ రంగాల వారి కోసం సెమినార్లను ఏర్పాటు చేస్తారని తెలిపారు. ఈ బృందాలు గ్రామ స్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పిస్తాయన్నారు.

## ఎస్పీజీలో తొలి మహిళా ఆఫీసర్..
## ఎవరీ అదాసో కపేసా?

**ఇంటర్నెట్ డెస్క్:** దేశంలో అత్యంత కట్టుదిట్టమైన భద్రత పొందే ఏకైక వ్యక్తి ప్రధాని మోదీ. స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ ఆయన్ను అనుక్షణం కంటికిరెప్పలా కాపాడుతుంది. ఇటీవల మోదీ బ్రిటన్ పర్యటనలో భాగంగా ఓ ఫొటో వైరలైంది. ప్రధాని వెనుకాల ఉన్న మహిళా ఎవరనే విషయం ఆసక్తిగా మారింది. ఆమె పేరు అదాసో కపేసా ఎస్పీజీలో తొలి మహిళా ఆఫీసర్‌గా ఘనత సాధించారు. ఆమె గురించి కొన్ని విశేషాలివీ..!



మణిపుర్ సేనాపతి జిల్లాలోని కైబీ గ్రామం అదాసో కపేసా స్వస్థలం. సశస్త్ర సీమా బల్ లో చేరిన ఆమె.. ఉత్తరాఖండ్ పిథోడ్‌గఢ్‌లోని 55వ బెటాలియన్‌లో సేవలందించే వారు. ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారిణి అయిన ఆమె ఎస్పీజీలో డిప్యుటేషన్‌పై విధులు నిర్వర్తిస్తున్నారు. ఇందులోకి ప్రవేశించడం ఆషామాషీ వ్యవహారం కాదు. యుద్ధ మెలకువలు, వ్యూహాత్మక నిఘా, హై సెక్యూరిటీ ప్రొటోకాల్ నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే తీరు అంశాల్లో కచ్చితత్వం కనబర్చిన కపేసా ఇందులో అడుగుపెట్టారు. కఠినమైన ప్రమాణాలతో ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన భద్రతాదళాల్లో ఒకటిగా పేరుపొందిన ఎస్పీజీ బృందంలో కపేసా ప్రవేశించడం వ్యూహాత్మకం, చరిత్రాత్మకంగానూ భావిస్తున్నారు. ముఖ్యంగా భద్రతా బలగాల్లో స్త్రీ, పురుష భేదం లేదని నిరూపించే ప్రయత్నం చేశారు. 1985లో ఎస్పీజీ ఏర్పాటైనప్పటి నుంచి ఓ మహిళా అధికారిణి ఇందులో విధులు నిర్వర్తించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ప్రధాని బ్రిటన్ పర్యటనలో కపేసా విధుల్లో ఉండటంతో ఆమెపై సోషల్ మీడియాలో ప్రశంసలు కురిశాయి. ఆమె సరికొత్త ఘనత సాధించారని, శక్తికి ప్రతిరూపంగా, ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారంటూ నెటిజన్లు స్పందించారు.

## 2024-25 ఆర్థిక సంవత్సరంలో..
## 2.17 లక్షల నకిలీ కరెన్సీ నోట్లు గుర్తింపు

**న్యూఢిల్లీ:** 2024–25 ఆర్థిక సంవత్సరంలో వివిధ డినామినేషన్లకు చెందిన 2.17 లక్షలకు పైగా నకిలీ కరెన్సీ నోట్లను గుర్తించారు. ఇందులో 1.17 లక్షలకుపైగా కొత్త రూ.500 నకిలీ నోట్లు ఉన్నాయి. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం లోక్‌సభకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2023–24 ఆర్థిక సంవత్సరంలో 2.23 లక్షలకుపైగా నకిలీ నోట్లను గుర్తించినట్లు తెలిపారు. అయితే 2024–25 ఆర్థిక సంవత్సరంలో వివిధ డినామినేషన్లకు చెందిన 2.17 లక్షలకు పైగా నకిలీ నోట్లు బయటపడినట్లు చెప్పారు. ఇందులో అత్యధికంగా కొత్త రూ.500కు చెందిన 1,17,722 నకిలీ నోట్లు ఉన్నాయని అన్నారు.

# డ్రాగన్ ఫ్రూట్ వీళ్లకు వెరీ డేంజర్!



పండ్లు ఆరోగ్యానికి చాలా మంచివి. పండ్లు తీసుకోవడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి. ఇటీవలి కాలంలో ఫ్రూట్ డైట్ చాలా పాపులర్ అవుతుంది. ఈ నేపథ్యంలోనే ప్రతి చోట అన్ని రకాల పండ్లు అందుబాటులో ఉంటున్నాయి. ఆరోగ్యకరమైన పండ్లలో ఎర్రగా కనిపించే ఈ పండు తినడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. అయితే, కొందరు మాత్రం డ్రాగన్ ఫ్రూట్ పొరపాటున కూడా తినకూడదని అంటున్నారు. అలెర్జీ సమస్య ఉన్నవారు డ్రాగన్ ఫ్రూట్ తింటే దద్దుర్లు, దురద, వాపు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలను కలిగిస్తుంది.అలెర్జీ సమస్య ఉన్నవారు డ్రాగన్ ఫ్రూట్ తింటే దద్దుర్లు, దురద, వాపు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలను కలిగిస్తుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారికి ఇది ఉబ్బరం, గ్యాస్, కడుపులో అసౌకర్యం వంటి సమస్యలు వస్తాయి.డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారికి ఇది ఉబ్బరం, గ్యాస్, కడుపులో అసౌకర్యం వంటి సమస్యలు వస్తాయి. కడుపు సంబందించిన సమస్యలు ఉన్నవారి డ్రాగన్ ఫ్రూట్ తింటే కడుపు నొప్పి, వికారం, వాంతులు వంటి సమస్యలు వస్తాయి.డ్రాగన్ ఫ్రూట్‌లో ఉన్న సహజ చక్కెరలు ఉన్నందున డయాబెటిస్ ఉన్నవారిలో రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి.డ్రాగన్ ఫ్రూట్‌లో ఉన్న సహజ చక్కెరలు ఉన్నందున డయాబెటిస్ ఉన్నవారిలో రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. ఇప్పటికే కొన్ని సమస్యలకు మెడికేషన్ తీసుకొంటున్నవారు డ్రాగన్ ఫ్రూట్ తీసుకోవద్దు. ఇది వారి రక్తాన్ని పలుచన చేస్తుంది.ఇప్పటికే కొన్ని సమస్యలకు మెడికేషన్ తీసుకొంటున్నవారు డ్రాగన్ ఫ్రూట్ తీసుకోవద్దు. ఇది వారి రక్తాన్ని పలుచన చేస్తుంది. గట్ సమస్యలు ఉన్నవారు డ్రాగన్ ఫ్రూట్ తింటే ఇందులో అధిక ఫైబర్, చెక్కరలు కారణంగా గట్ బాక్టీరియాలో మార్పులు, అసౌకర్యం కలగవచ్చు. అంతేకాదు..కిడ్నీ సమస్యలు ఉన్నవారు కూడా డ్రాగన్ ఫ్రూట్ తినవద్దు. ఇందులో అధిక ఫైబర్, పొటాషియం కంటెంట్ వ్యాధిని మరింత పెంచవచ్చు. డ్రాగన్ ఫ్రూట్‌లో కేలరీలు, చక్కెర అధికంగా ఉన్నందున అధిక బరువు సమస్య ఉన్నవారు వీటికి దూరంగా ఉండండి. లేదంటే సమస్య పెరుగుతుంది.

## ఉదయాన్నే బొప్పాయి తింటున్నారా?



ఎందుకంటే బొప్పాయిలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మీ శరీరంలో వాపుని తగ్గిస్తాయి. తద్వారా నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎవరైతే మొలల వ్యాధితో బాధపడుతున్నారో వారికి బొప్పాయి పండు ఒక వరం. బొప్పాయిలో ఉండే ఫైబర్ మొలలను తగ్గించడానికి ఉపయోగపడుతుంది. బొప్పాయి పండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయి తింటే జీర్ణక్రియకు ప్రయోజనకరంగా ఉంటుంది. ప్రతిరోజు ఉదయం లేవగానే బొప్పాయి పండు తింటే మీ లివర్ కు చాలా మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. బొప్పాయి పండు మీ లివర్ ను డిటాక్సిఫై చేసేందుకు ఉపయోగపడుతుంది. మలబద్ధకంతో బాధపడుతున్నారు వారికి బొప్పాయి పండు ఒక వరం అనే చెప్పవచ్చు. బొప్పాయి పండు తింటే ఇందులోని ఫైబర్ వల్ల పేగుల్లో కదలికలు జరిగి మలబద్ధకం సమస్య తగ్గిపోతుంది. షుగర్ వ్యాధిగ్రస్తులు తినగలిగే పండ్లలో బొప్పాయి ఒకటి. బొప్పాయి పండులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే డయాబెటిస్ ఉన్నవారు సైతం ఈ పండును తినవచ్చు. బొప్పాయి పండులో పెద్ద మొత్తంలో సాల్యుబుల్ ఫైబర్ ఉంటుంది. ఇది రక్తంలోని కొలెస్ట్రాల్ ను తొలగించడానికి ఉపయోగపడుతుంది. బొప్పాయిలో ఉండే ఫైబర్ మీ కొవ్వును కరిగించడానికి ఉపయోగపడుతుంది. బొప్పాయిలో ఉండే పొటాషియం రక్తంలో ఉండే సోడియం నిలువలను తగ్గిస్తుంది. ఇలా చేయడం ద్వారా బ్లడ్ ప్రెషర్ కంట్రోల్ అవుతుంది. బొప్పాయి పండును తినడం వల్ల థైరాయిడ్ సమస్య నుంచి బయటపడవచ్చు. ముఖ్యంగా హైపర్ థైరాయిడిజం తగ్గించుకునే అవకాశం లభిస్తుంది. బొప్పాయి పండును మీరు తినడం వల్ల మోకాళ్ల నొప్పుల నుంచి కూడా బయటపడవచ్చు. ఎందుకంటే బొప్పాయిలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మీ శరీరంలో వాపుని తగ్గిస్తాయి. తద్వారా నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎవరైతే మొలల వ్యాధితో బాధపడుతున్నారో వారికి బొప్పాయి పండు ఒక వరం. బొప్పాయిలో ఉండే ఫైబర్ మొలలను తగ్గించడానికి ఉపయోగపడుతుంది. బొప్పాయి పండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయి తింటే జీర్ణక్రియకు ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే కొందరూ బొప్పాయి ఖాళీ కడుపుతో తినొద్దని చెబుతారు. బొప్పాయిలో పపైన్ అనే ప్రత్యేక ఎంజైమ్ ఉంటుంది. ఇది కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఈ పండులో ఎంజైమ్‌లు బీటా-కెరోటిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు కాలేయం ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. శరీరం డీటాక్స్ ప్రక్రియ ఉదయం పూట చాలా చురుగ్గా ఉంటుంది. బొప్పాయి ఈ ప్రక్రియలో సహాయపడుతుంది.

## వైట్ రైస్, బ్రౌన్ రైస్.. రెండింటిలో ఏది మంచిది?



బ్రౌన్, వైట్ రైస్ రెండూ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కానీ ప్రతి వ్యక్తి తమ శరీర అవసరాలకు అనుగుణంగా దీనిని తీసుకోవాలి. బియ్యం భారతీయ ఆహారంలో ముఖ్యమైన భాగం. భారతీయులకే ఇదే ప్రధాన ఆహారం. కొంతమందికి ప్లేట్‌లో ఎన్ని ఉన్నా.. అన్నం లేకపోతే కడుపు నిండదు. అన్నంలో అనేక రకాల పోషకాలు ఉంటాయి. ఇది సులభంగా జీర్ణమవుతుంది. బియ్యంలోనే అనే రకాల బియ్యం ఉన్నాయి. వాటిని ఆకృతి, పరిమాణం, ఉపయోగం ఆధారంగా విభజించారు. బియ్యం ఎక్కువగా తెలుపు, గోధుమ రంగులో ఉంటుంది. బ్రౌన్ రైస్ తెల్ల బియ్యం కంటే ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది. వైట్ రైస్, బ్రౌన్ రైస్ రెండింటికీ వాటి స్వంత విభిన్న ప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇందులో ఊక, ఎండోస్పెర్మ్ ఉన్నాయి. ఫైబర్, విటమిన్లు, ఖనిజాల పరంగా ఇది తెల్ల బియ్యం కంటే ఎక్కువ పోషకమైనది. బ్రౌన్ రైస్‌లో మంచి మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియకు, రక్తంలో చక్కెర నియంత్రణకు సహాయపడుతుంది. బ్రౌన్ రైస్‌లో తెల్ల బియ్యం కంటే మాంగనీస్, సెలీనియం, మెగ్నీషియం ఎక్కువగా ఉంటాయి. బ్రౌన్ రైస్‌లో తెల్ల బియ్యం కంటే తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. బ్రౌన్ రైస్‌లో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. అందువల్ల డయాబెటిస్, ప్రీ-డయాబెటిస్ రోగులు దీనిని తినడం సరైనది. ఇందులో మంచి మొత్తంలో ఫైబర్ ఉంటుంది. అధిక ఫైబర్ ఆహారాలు తినమని సూచించే వ్యక్తులకు బ్రౌన్ రైస్ కూడా ఉత్తమ ఎంపిక. దీంతో పాటు కొంతమంది బ్రౌన్ రైస్ తినకుండా ఉండాలి. ఇందులో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది.. కాబట్టి ×దీూ వ్యాధి వంటి జీర్ణ రుగ్మతలను పెంచుతుందని నిపుణులు అంటున్నారు. ఫైటిక్ యాసిడ్, ఐరన్, జింక్ వంటి కొన్ని ఖనిజాల శోషణను నిరోధిస్తుంది. అందువల్ల శరీరంలో ఐరన్, జింక్ లోపం ఉంటే దానిని నివారించాలి. వైట్ రైస్ తయారు చేసేటప్పుడు.. ఊక దాని నుండి తొలగిస్తారు. దీని కారణంగా దీంట్లో ఖాళీ కేలరీలు ఉంటాయి. కానీ దీని తరువాత కూడా మంచి శక్తికి మూలం. మంచి పోషకాలతో సమతుల్య ఆహారంలో భాగం అవుతుంది. తెల్ల బియ్యం సాధారణంగా బ్రౌన్ రైస్ కంటే జీర్ణం కావడం సులభం. కడుపు నొప్పి లేదా దానికి సంబంధించిన ఏదైనా సమస్యకు ఇది మంచి ఎంపిక కావచ్చు. తెల్ల బియ్యంలో గ్లైసెమిక్ సూచిక ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఇది శక్తికి మంచి వనరుగా పేరుగాంచింది. తెల్ల బియ్యం యొక్క గ్లైసెమిక్ సూచిక ఎక్కువగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో షుగర్ ఉన్నవాళ్లు దీనిని తినకపోవడం బెటర్. బ్రౌన్ రైస్ కంటే తెల్ల బియ్యం జీర్ణం కావడం సులభం. అటువంటి పరిస్థితిలో, బలహీనమైన జీర్ణక్రియ లేదా జీర్ణ సమస్యలు ఉన్న సందర్భంలో దీనిని తినడం సరైనది.



## బత్తాయి జ్యూస్‌తో బోలెడన్నీ లాభాలు..

మొసాంబి రసంలోని పొటాషియం కంటెంట్ రక్తపోటును నియంత్రించడానికి, అధిక రక్తపోటు ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. మొసాంబి రసంలో కేలరీలు తక్కువగా ఉంటాయి. దాంతో కడుపు నిండిన అనుభూతిని కలిగించడానికి సహాయపడుతుంది. ఇది బరువు తగ్గించే ఆహారానికి గొప్ప అదనంగా ఉంటుంది. బత్తాయి జ్యూస్‌ని క్రమం తప్పకుండా తాగడం వల్ల అజీర్ణ సమస్యలు, ప్రేగు కదలికలు, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి.వర్షాకాలంలో బత్తాయిలను తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. జ్యూస్ గా లేదా పండును నేరుగానైనా తీసుకోవచ్చు. బత్తాయిలో విటమిన్ సీ, ఫాస్పరస్, పొటాషియం వంటివి పుష్కలంగా ఉంటాయి. వీటివల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వర్షాకాలం సీజనల్ గా కొన్ని అనారోగ్య సమస్యలు వస్తాయి. కాబట్టి ఈ జ్యూస్ ను తీసుకోవటం వల్ల హానికరమైన ఇన్ఫెక్షన్ల నుంచి మీ శరీరాన్ని రక్షించడంలో సహాయం చేస్తుంది.బత్తాయి జ్యూస్‌ని క్రమం తప్పకుండా తాగడం వల్ల అజీర్ణ సమస్యలు, ప్రేగు కదలికలు, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. విసర్జన వ్యవస్థలో ఉన్న టాక్సిన్స్ తొలగించడానికి బత్తాయి జ్యూస్ సహాయం చేస్తుంది. విరేచనాలు, వాంతులు, వికారాన్ని కూడా తగ్గిస్తాయి. బత్తాయి జ్యూస్ లో యాంటీ ఆక్సిడెంట్లు యాంటీ ఫంగల్ లక్షణాలు ఉండటంతో కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. బత్తాయి గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. మీ రక్తపోటును తగ్గించడంలో కూడా సహాయం చేస్తుంది. హృదయ సంబంధ వ్యాధుల బారిన పడకుండా మిమ్మల్ని కాపాడుతుంది. మొసాంబి రసంలోని విటమిన్ జ, యాంటీఆక్సిడెంట్లు వృద్ధాప్య సంకేతాలను తగ్గించడం, కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడం, పర్యావరణ కారకాల వల్ల చర్మం దెబ్బతినకుండా నిరోధించడం ద్వారా ఆరోగ్యకరమైన చర్మాన్ని ప్రోత్సహించడానికి సహాయపడతాయి. మొసాంబి రసంలోని పొటాషియం కంటెంట్ రక్తపోటును నియంత్రించడానికి, అధిక రక్తపోటు ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది.

బిజినెస్ వాయిస్

## మారుతి కార్ల భద్రతపై కీలక ముందడుగు

### తగ్గిన బంగారం ధరలు



బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు దూసుకెళ్తున్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి, వెండి ధరలు రికార్డు స్థాయిలో పెరిగిన విషయం తెలిసిందే.. బంగారం ధర పదిగ్రాములు ఏకంగా లక్షా 3 వేలు దాటింది. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు దూసుకెళ్తున్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి, వెండి ధరలు రికార్డు స్థాయిలో పెరిగిన విషయం తెలిసిందే.. బంగారం ధర పదిగ్రాములు ఏకంగా లక్షా 3 వేలు దాటింది.. ఈ క్రమంలోనే.. బంగారం ధరలు తాజాగా తగ్గాయి.. ఆగస్టు 11 సోమవారం ఉదయం నమోదైన ధరల ప్రకారం.. దేశియంగా బంగారం ధర పది గ్రాములపై రూ.760 మేర ధర తగ్గింది.24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.760 మేర ధర తగ్గి.. రూ.1,02,280 గా ఉంది..22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.700 మేర ధర తగ్గి.. రూ.93,750 కి చేరుకుంది.వెండి కిలో ధర రూ.1,17000 లుగా ఉంది. సిల్వర్ ధర స్థిరంగా కొనసాగుతోంది. అయితే, ప్రాంతాల వారిగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,02,280 ఉంటే.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.93,750 ఉంది. కిలో వెండి ధర రూ.1,27,000 గా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,02,280, 22 క్యారెట్ల ధర రూ.93,750 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,27,000 లుగా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,02,430, 22 క్యారెట్ల ధర రూ.93,900 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,17,000 ఉంది.ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,02,280, 22 క్యారెట్ల ధర రూ.93,750 ఉంది. వెండి ధర కిలో రూ.1,17,000 ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,02,280 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.93,750 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,27,000 ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,02,280, 22 క్యారెట్ల ధర రూ.93,750 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,17,000 ఉంది.

### చిన్న పరిశ్రమలకు శరాఘాతం

భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)లకు శరఘాతంగా మారాయి. యూఎస్ విధించిన 50 శాతం భారీ సుంకాలతో ఎంఎస్ఎంఈ ఎగుమతి దారులు తీవ్ర ఆందోళనకు గురవుతోన్నారు. ఇప్పటికే వేసిన సుంకానికి మరో 25 శాతం పెంచడంతో మొత్తం 50 శాతానికి చేరిన విషయం తెలిసిందే. ట్రంప్ చర్యలు అత్యంత షాకింగ్‌గా ఉన్నాయని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ఐఈఓ) పేర్కొంది. ”ట్రంప్ చర్యలు భారత ఎగుమతులకు తీవ్రమైన ఎదురుదెబ్బ. యూఎస్ మార్కెట్‌కు వెళ్తున్న మన ఎగుమతులలో దాదాపు 55 శాతం నేరుగా ప్రభావితమవుతాయి. ఎగుమతిదారులపై ఖర్చు భారం పెరగనుంది. దీనివల్ల తక్కువ సుంకాలను ఎదుర్కొనే దేశాల ఎగుమతిదారులతో పోలిస్తే మన ఎగుమతిదారులు 30-35 శాతం పోటీతత్వ నష్టాన్ని చవి చూడాల్సి ఉంటుంది’ అని ఎఫ్ఐఈఓ డైరెక్టర్ జనరల్ అజరు సహారు తెలిపారు. అధిక టారిఫ్‌లు ముఖ్యంగా టెక్స్‌టైల్స్, మెరైన్ ఉత్పత్తులు (రొయ్యలు), లెదర్ రంగాలను తీవ్రంగా దెబ్బతీయనున్నాయి. ఆగస్టు 7 నుంచే తొలి దశ 25 శాతం సుంకాలు అమల్లోకి రావడంతో ఇప్పటికే అనేక ఆర్డర్లు నిలిచిపోయాయని పారిశ్రామిక వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ కొత్త సుంకాలతో భారతీయ వస్తువులు అమెరికాలో అత్యధిక దిగుమతి సుంకం రేటును ఎదుర్కొంటున్నాయి. ఇది బ్రెజిల్‌తో సమానంగా ఉంది. ”ఎంఎస్ఎంఈలు నడిపే అనేక రంగాలకు ఈ ఆకస్మిక వ్యయాలు, టారీఫ్‌ల పెరుగుదలను భరించడం సాధ్యం కాదు. లాభాలు ఇప్పటికే తక్కువగా ఉన్నాయి. ఈ అదనపు దెబ్బ వల్ల ఎగుమతిదారులు దీర్ఘకాల క్లయింట్‌లను కోల్పోయే ప్రమాదం ఉంది.

భారతదేశపు అగ్రగామి కార్ల తయారీదారు మారుతి సుజుకి భద్రత విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా, కంపెనీ నెక్సా మరియు అరీనా సెగ్మెంట్లకు సంబంధించి అధునాతన భద్రతా ఫీచర్లను తీసుకొచ్చింది. ముఖ్యంగా, వారి తాజా డిజైర్ మోడల్ దీబీజుూా నుంచి 5-స్టార్ రేటింగ్‌ను సొంతం చేసుకోవడం గర్వకారణం. ఇది భారతదేశంలో అతి మొదటి 5-స్టార్ సేఫ్టీ రేటింగ్ పొందిన సెడాన్‌గా నిలిచింది. నెక్సా రిటైల్ చానెల్ 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మారుతి రెండు సేఫ్టీ ఇనిషియేటివ్‌లను లాంచ్ చేసింది ః ‘నెక్సా సేఫ్టీ షీల్డ్’ మరియు ‘అరీనా సేఫ్టీ షీల్డ్’. ఈ సందర్భంగా మారుతి సుజుకి సీనియర్ ఎగ్జిక్యూటివ్ పార్థో బెనర్జీ మాట్లాడుతూ, ‘వాహన భద్రతకు కంపెనీ ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తోంది. కొత్త నిబంధనలు రావడానికి ముందే మేము చర్యలు చేపట్టాం,’ అని తెలిపారు. ఇప్పటికే 14 మోడళ్లలో 6 ఎయిర్‌బ్యాగ్‌లను స్టాండర్డ్‌గా అందిస్తోంది మారుతి. దీనితో పాటు ఈఎస్‌పీ (ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్), హిల్ హోల్డ్ అసిస్ట్, ఏబీఎస్ విత్ ఈబీడీ, రివర్స్ పార్కింగ్ సెన్సార్లు వంటి కీలక భద్రతా ఫీచర్లు అందుబాటులో ఉన్నాయి. %×ూాఫీ×శ% చైల్డ్ సీటింగ్ యాంకరేజ్‌లు కూడా అన్ని కార్లలో ఉండటం విశేషం.ఇన్విక్టో, గ్రాండ్ విటారా వంటి ప్రీమియం వేరియంట్లలో మరింతగా సేఫ్టీ అప్గ్రేడ్ చేశారు. ఇందులో లెవెల్-2 ూాణూూా, 360 డిగ్రీ కెమెరా, హెడ్స్-అప్ డిస్‌ప్లే వంటి అత్యాధునిక ఫీచర్లు ఉన్నాయి. ఇవి డ్రైవింగ్‌ను స్మార్ట్‌గా, సురక్షితంగా మార్చేలా పనిచేస్తాయి. అత్యధికంగా ఎదురుచూసిన డిజైర్ 5-స్టార్ రేటింగ్ సాధించింది. ఇది మారుతి భద్రతా ప్రమాణాల పట్ల చూపుతున్న నిబద్ధతను నిరూపిస్తుంది. బాలెనో మోడల్ కూడా



4-స్టార్ రేటింగ్ సాధించడం గమనార్హం. ఈ విజయాల వెనుక కంపెనీ కఠినమైన టెస్టింగ్ విధానాలు ఉన్నాయి.రోహ్‌తక్‌లోని మారుతి యొక్క =డఱ సెంటర్‌లో ప్రతి మోడల్‌ను 50కిపైగా క్రాష్ టెస్టులకు గురిచేస్తున్నారు. ఇందుకు కంపెనీ రూ. 3,800 కోట్లు వెచ్చించింది. హ్యాచ్‌బ్యాక్‌లు నుండి ఎస్‌యూవీల వరకు అన్ని వాహనాలను తగిన భద్రతా ప్రమాణాలతో మార్కెట్లోకి తీసుకురావడమే మారుతి లక్ష్యం.మారుతి సుజుకి తీసుకుంటున్న ఈ చర్యలు వినియోగదారుల భద్రతకు పెద్ద బూస్ట్. ప్రతి ప్రయాణం సురక్షితంగా సాగాలన్న ధ్యేయంతోనే మారుతి ముందడుగు వేస్తోంది. వారి మాటలకంటే, తీసుకుంటున్న చర్యలే దీనికి నిదర్శనం.

## ఈ వారం 4 కొత్త ఐపీఓలు

ఈ వారం మార్కెట్‌లోకి నాలుగు కొత్త తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)లు రానున్నాయి. ప్రధాన విభాగంలో పటేల్ రిటెయిల్, శ్రీజీ షిప్పింగ్ గ్లోబల్, రీగల్ రీసోర్సెస్, బ్లూస్టోన్ జువెలరీ అండ్ లైఫ్‌స్టైల్ కంపెనీలు నిధులు సమీకరించనున్నాయి.గత వారం ప్రారంభమైన జేఎస్‌డబ్ల్యూ సిమెంట్, ఆల్ టైమ్ ప్లాస్టిక్స్ ఐపీఓలు నేడు ముగియనున్నాయి. ఇక గత వారం ఐపీఓలు ముగించుకున్న నాలెడ్జ్ రియాల్టీ ట్రస్ట్, హైవే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్‌లు ఎక్స్ఛేంజీల్లో అరంగేట్రం చేయనున్నాయి.సూపర్‌మార్కెట్ స్టోర్లు నిర్వహించే పటేల్ రిటెయిల్ ఐపీఓ ఆగస్టు 19న ప్రారంభమై 21న ముగియనుంది. ఇష్యూలో భాగంగా 85.18 లక్షల తాజా షేర్లను, ఆఫర్ ఫర్ సేల్‌లో 10.02 లక్షల షేర్లను ప్రమోటర్లు విక్రయించనున్నారు. ఈ ఐపీఓ పరిమాణం రూ.250- 300 కోట్లుగా ఉండొచ్చని మర్చంట్ బ్యాంకింగ్ వర్గాలు తెలిపాయి. షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్ సొల్యూషన్స్ అందించే శ్రీజీ షిప్పింగ్ గ్లోబల్ ఐపీఓ 19న ప్రారంభమై 21న ముగుస్తుంది. పూర్తిగా తాజా షేర్ల ఇష్యూ అయిన ఈ ఐపీఓలో కంపెనీ 1.63 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయించనుంది.బ్లూస్టోన్ జువెలరీ అండ్ లైఫ్‌స్టైల్ ఐపీఓ 11న ప్రారంభమై 13న ముగుస్తుంది. ఇందుకు ధరల శ్రేణిగా రూ.492-517 నిర్ణయించారు. కంపెనీ ఐపీఓ ద్వారా రూ.1540.65 కోట్లు సమీకరించనుంది. రిటెయిల్ మదుపర్లు కనీసం 29 షేర్లకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.ః రీగల్ రీసోర్సెస్ ఐపీఓ 12న ప్రారంభమై 14న ముగియనుంది. ఇందుకు ధరల శ్రేణిగా రూ.96-102 నిర్ణయించారు. రిటెయిల్ మదుపర్లు కనీసం 144 షేర్లకు దరఖాస్తు చేసుకోవాలి. కంపెనీ ఐపీఓ ద్వారా రూ.306 కోట్లు సమీకరించనుంది.




ఐపీఓకు రావడానికి ముందు నిధులు సమీకరించనున్నట్లు భారత్‌పే సీఈఓ నళిన్ నేగి పేర్కొన్నారు. అయితే మార్కెట్ పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడే ఐపీఓకు వస్తామని, ఈ ఆర్థిక సంవత్సరంలో ఐపీఓ ఉండకపోవచ్చని స్పష్టం చేశారు. ఉద్యోగుల స్టాక్ ఓనర్‌షిప్ ప్రణాళికను మినహాయించిన తర్వాత నిర్వహణ లాభాన్ని కంపెనీ ప్రకటించిన విషయం తెలిసిందే.

## ‘అతడొక టాలెంటెడ్ ప్లేయర్.. చేజేతులా కెరీర్ నాశనం చేసుకున్నాడు’

‘అతడి బ్యాటింగ్‌ను చూస్తుంటే సచిన్, సెహ్వాగ్‌లు గుర్తొస్తున్నారు. అతడు తన టెక్నిక్‌తో బ్రియాన్ లారాను తలపించాడు’ పృథ్వీ షా తన అరంగేట్ర టెస్టులో సెంచరీ సాధించిన తర్వాత అప్పటి భారత ప్రధాన కోచ్ రవిశాస్త్రి నోటి నుంచి వచ్చిన మాటలవి. కానీ రవిశాస్త్రి నమ్మకాన్ని పృథ్వీ షా ఏ మాత్రం నిలబెట్టుకులేకపోయాడు. తన కెరీర్‌ను అద్భుతంగా ఆరంభిచిన ఈ ముంబై క్రికెటర్.. క్రమంగా ఫిట్‌నెస్, ఫామ్ లేమితో భారత జట్టుకు దూరమయ్యాడు. తన ఏడేళ్ల కెరీర్‌లో భారత్ తరపున అన్ని ఫార్మాట్లలో కలిపి 12 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. అంతర్జాతీయ క్రికెట్ విషయాన్ని పక్కన పెడితే ప్రొఫెషనల్ క్రికెట్‌కే అతడు 8 నెలలగా దూరంగా ఉన్నాడు. అండర్-19 ప్రపంచకప్‌లో పృథ్వీషా సారథ్యంలో ఆడిన శుబ్‌మన్ గిల్, అర్ష్‌దీప్ సింగ్, ఇషాన్ కిషన్‌లు సూపర్ స్టార్లగా ఎదిగితే.. ఈ ముంబైకర్ మాత్రం అధ:పాతాళానికి దిగజారిపోయాడు. రాబోయే రంజీ సీజన్‌కు ముందు ముంబై క్రికెట్ ఆసోషియేషన్‌తో తెగదింపులు




చేసుకున్న పృథ్వీ షా తన మకాంను మహారాష్ట్రకు మార్చాడు. ఇక తాజాగా పృథ్వీ షా కెరీర్ పతనంపై రోహిత్ శర్మ చిన్ననాటి కోచ్ దినేష్ లాడ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. పృథ్వీ షా కెరీర్ ఇలా అవ్వడం తనకు ఎంతో బాధ కలిగిస్తుందని ఆయన అన్నారు. “పృథ్వీ షా తన 10 సంవత్సరాల వయస్సు నుంచి నాకు తెలుసు. అతడు చాలా ప్రతిభావంతుడైన ఆటగాడు. అయితే కెరీర్‌ను విజయవంతంగా మలుచుకోవడం మన చేతుల్లోనే ఉంటుంది. పృథ్వీ విషయంలో ఏమి జరిగిందో నాకు అయితే స్పష్టంగా తెలియదు. కానీ ఇప్పటికీ అతడు టాలెంటెడ్ క్రికెటరే. . దురదృష్టవశాత్తు తప్పుడు మార్గంలో వెళ్లి తన క్రికెట్ కెరీర్‌ను నాశనం చేసుకున్నాడు. పృథ్వీ షా లాంటి బ్యాటర్లు భారత క్రికెట్‌లో ఇప్పుడూ చాలా మంది ఉన్నారు. వైభవ్ సూర్యవంశీ,ఆయుష్ మాత్రే యువ సంచలనాలు ఈ కోవకు చెందిన వారే. వీరు కచ్చింగా ఫ్యూచర్ స్టార్లగా ఎదుగుతారు. భారత క్రికెట్ ప్రస్తుతం టాప్‌లో ఉందని” గౌరవ్ మంగళాని పాడ్‌కాస్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో లాడ్ పేర్కొన్నాడు.

## ఫిట్‌నెస్‌పై పాండ్యా ఫోకస్.. ఆసియా కప్ స్క్వాడ్‌లో ఉంటాడా!

టీ20 వరల్డ్ కప్ హీరో హార్దిక్ పాండ్యా పునరాగమనానికి సిద్ధమవుతున్నాడు. వచ్చే నెలలో ప్రారంభం కానున్న ఆసియా కప్ స్క్వాడ్‌లో చోటు దక్కించుకునేందుకు ఫిట్‌నెస్‌పై దృష్టి సారించాడు. యూఏఈ వేదికగా జరుగబోయే ఈ టోర్నీకి సమయం దగ్గరపడుతుండడంతో ఫిట్‌నెస్ టెస్టులో పాస్ అయ్యేందకు చెమటోడ్చుతున్నాడు పాండ్యా. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో పాండ్యా తన ఫిట్‌నెస్‌కు మెరుగులు దిద్దుకోనున్నాడు. ఆగస్టు 11, ఆగస్టు 12.. రెండు రోజులు ఎన్సీఏలోని బృందం ఈ పేస్ ఆల్‌రౌండర్ పరీక్షలు నిర్వహించింది. అన్ని టెస్టుల్లోనూ సత్తా చాటితే ఆసియా కప్ ఎంపికకు పాండ్యా అందుబాటులో ఉండే అవకాశముంది. టైమ్స్ ఆఫ్ ఇ ఇండియా కథనం ప్రకారం.. జూలై మధ్య నుంచే పాండ్యా ముంబైలో తన వర్కవుట్ రొటీన్‌ను షురూ చేశాడు. ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్ పోస్ట్ ద్వారా అభిమానులకు హింట్ ఇచ్చాడీ స్టార్ ప్లేయర్. ఎన్సీఏలో చిన్న ట్రిప్ ఉంది అని ఆదివారం ఒక క్యాప్షన్ పెట్టిన పాండ్యా.. తన పునరాగమనంపై అప్డేట్ ఇచ్చాడు. నిరుడు పొట్టి ప్రపంచ కప్, ఈ ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ విజయంలో పాండ్యా కీలక పాత్ర పోషించాడు. టీ20 ఫార్మాట్‌లో జరుగబోయే ఆసియా కప్ సెప్టెంబర్ 9న ప్రారంభం కానుంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా మొదలవ్వనున్న ఈ టోర్నీకి స్క్వాడ్ ఎంపిక భారత సెలెక్టర్లకు సవాల్‌గా మారింది. ఎందుకుంటే.. జూన్‌లో స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ చేయించుకున్న సూర్యయాదవ్ యాదవ్ కోలుకునే దశలో ఉన్నాడు. ఈ మిస్టర్ 360 సైతం ఫిట్‌నెస్ కోసం ఎన్సీఏలో చేరాడు. మ్యాచ్ విన్నర్ అయిన పాండ్యా సైతం ఫిట్‌నెస్



చాటుకోవాల్సి ఉంది. ఇద్దరూ కీలక ఆటగాళ్లు కావడంతో.. త్వరగా ఫిట్‌నెస్ నిరూపించుకోవాలని యావత్ క్రీడాలోకం కోరుకుంటోంది.

క్రీడా వాయిస్

### చీఫ్ సెలెక్టర్‌గా ఉంటే అంబానీని ఒప్పించేవాడిని.. బుమ్రా ఐదు టెస్టులు ఆడేవాడు..!



భారత జట్టుతో సిరీస్ అంటే చాలు ‘అయ్యో జస్ప్రీత్ బుమ్రా’ ఉన్నాడని ప్రత్యర్థులు బెంబేలెత్తిపోతారు. అలాంటిది ఈ యార్కర్ కింగ్ తరచూ గాయాలపాలవ్వడంతో పాటు కొన్ని మ్యాచ్‌లే ఆడుతుండడం టీమిండియాను దెబ్బతీస్తోంది. ఈమధ్యే ముగిసిన అండర్సన్ -టెండూల్కర్ ట్రోఫీలో అదే జరిగింది. ప్రధాన పేసర్ అయిన బుమ్రా మూడు మ్యాచ్‌లే ఆడడంతో శుభ్‌మన్ గిల్ సేన సిరీస్ పంచుకోవాల్సి వచ్చిందని పలువురు మాజీలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వెటరన్ ప్లేయర్ దిలీప్ వెంగ్‌సర్కార్ సైతం ఇదే మాట అంటున్నాడు. ఇంగ్లండ్ పర్యటనలో బుమ్రా మూడు మ్యాచ్‌లకే పరిమితం అయ్యాడు. దాంతో, బౌలింగ్ భారం సిరాజ్‌తో పాటు ఆకాశ్ దీప్, ప్రసిధ్‌లపై పడింది. ఒకవేళ బుమ్రా అన్ని టెస్టులు ఆడిఉంటే సిరీస్ భారత్ సొంతమయ్యేదని వెంగ్‌సర్కార్ అభిప్రాయపడుతున్నాడు. ‘బుమ్రా ఐపీఎల్‌లో ఎవర్‌గ్రీన్ బౌలర్. కానీ, ఐపీఎల్ ప్రదర్శనను ఎవరు గుర్తుపెట్టుకుంటారు. సిరాజ్‌నే చూడండి.. ఓవల్ టెస్టులో అతడి సింహ గర్జనను అభిమానులు కలకాలం యాది చేసుకుంటారు. అలానే.. బ్యాటింగ్‌లో కెప్టెన్ గిల్, రాహుల్, యశస్వీ, పంత్‌ల ఆట ఎప్పటికీ చిరస్మరణీయమే. వాషింగ్టన్ సుందర్ ఆల్‌రౌండర్‌గా గొప్ప ప్రదర్శన కనబరిచాడు. బుల్లెట్ బంతులతో ప్రత్యర్థి బ్యాటర్లను వణికించాల్సిన బుమ్రా మాత్రం మూడు మ్యాచ్‌లకే పరిమితం అయ్యాడు. అతడు గనకు ఐదుకు ఐదు టెస్టులు ఆడిఉంటే సిరీస్ గిల్ సేన చేతికి చిక్కేది’ అని దిగ్గజ ఆటగాడు వెల్లడించాడు. అంతేకాదు తాను సెలెక్టర్ అయి ఉంటే మాత్రం ముంబై ఇండియన్స్ యాజమాన్యాన్ని ఒప్పించి బుమ్రాపై వర్క్ లోడ్ పడకుండా చూసేవాడినని వెంగ్‌సర్కార్ అన్నాడు. ‘నేను భారత చీఫ్ సెలెక్టర్ పదవిలో ఉంటే బుమ్రాను కొన్ని ఐపీఎల్ మ్యాచ్‌లు మాత్రమే ఆడించేలా అంబానీని ఒప్పించేవాడిని. ఇంగ్లండ్ సిరీస్ ముందు జరిగిన 18వ సీజన్‌లో అతడిని ప్రధాన మ్యాచ్‌లకే పరిమితం చేసేలా చూసేవాడిని. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ముంబై ఫ్రాంచైజీ కూడా సంతోషంగా అంగీకరించేది’ అని వెంగ్‌సర్కార్ పేర్కొన్నాడు. ఇంగ్లండ్ సిరీస్‌లో బుమ్రా.. మూడు టెస్టుల్లో 14 వికెట్లు పడగొట్టాడు. ఓవల్ టెస్టులో సంచలన స్పెల్‌తో జట్టుకు చరిత్రాత్మక విక్టరీ అందించిన సిరాజ్ మొత్తంగా 23 వికెట్లు కూల్చాడు.





## ఉబికే పరువాలతో కైపెక్కిస్తున్న తమన్నా భాటియా


# ఆ గెలుపు నాగ్ దే. టాలీవుడ్ చరిత్రలో తొలిసారి!

అక్కినేని నాగార్జున అకస్మాత్తుగా అన్ని సోషల్ మీడియా వేదికలపైనా వైరల్‌గా మారారు. దీనికి కారణం ఆయన తాజాగా నటించిన కూలీ సినిమా.. త్వరలో ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ సినిమా ఇప్పటికే టీజర్ లాంచ్ అయి సూపర్ డూపర్ హిట్ అంచనాలను అందుకుంది. మరీ ముఖ్యంగా ఈ టీజర్‌లో నాగార్జున లుక్ బాగా క్లిక్ అయింది. నాగార్జున తన సినీ జీవితంలో తొలిసారిగా విలన్ గా నటిస్తుండడం దక్షిణాది ప్రేక్షకుల్లో ఉత్కంఠ రేకెత్తిస్తోంది. అందుకు తగ్గట్టే నాగార్జున రోల్ అత్యంత స్టైలిష్‌గా తీర్చిదిద్దినట్టు తెలుస్తుండడం కూడా నాగ్ అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచేసింది. నిజానికి ఈ సినిమా లో విలన్ పాత్ర ను ఎంచుకోవడం పట్ల మొదట్లో నాగ్ ఫ్యాన్స్ కొంత ఇబ్బంది పడ్డారనేది నిర్వివాదం. అయితే తాజా అప్ డేట్స్‌తో వారిలో కూడా ఫుల్ జోష్ కనిపిస్తోంది. ప్రీ రిలీజ్ వేడుకలో నాగార్జున తన వయసులో సగం తగ్గిపోయినట్టు కనపడ్డారు. అంతేకాకుండా లోకేష్ కనగరాజ్ తన పాత్రను అద్భుతంగా తీర్చిదిద్దారని నాగ్ స్వయంగా చెప్పడం, తాను నాగార్జున అభిమానినని లోకేష్ అనడం... కూడా అభిమానుల్లో ఉత్సాహం నింపింది. ప్రీ రిలీజ్‌లో నాగ్ లుక్, ఆయన మాటలు ఆయన గురించి తలైవా రజనీ కాంత్ పొగడ్తలు... సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. ముఖ్యంగా టీజర్‌లో నాగార్జున తన హెయిర్‌ని కుడి చేత్తో వెనక్కి తోస్తున్న బిట్‌ను ఫ్యాన్స్ తెగ వైరల్ చేస్తున్నారు. ఏతావాతా కూలీ సినిమా విడుదలకు ముందే ఒక విషయం మాత్రం రూఢీ అయిపోతోంది. ఈ సినిమాలో నాగార్జున పాత్ర అనూహ్యంగా ఉండబోతోందని. రజనీకాంత్ లాంటి వీర మాస్ హీరోకి సమ ఉజ్జీగా ఆయన తెరపై విలన్ రోల్‌లో దుమ్మురేపనున్నారని. ఈ నేపథ్యంలో మరోసారి సీనియర్ హీరోల పాత్రల ఎంపిక ప్రస్తావనకు వస్తోంది. ప్రస్తుతం నాగార్జునతో పాటు ఆయన సమకాలీకులు ఒకనాటి అగ్ర హీరోలు ముగ్గురు ఇంకా ఫుల్ యాక్టివ్‌గా ఉన్న విషయం తెలిసిందే. అయితే వీరెవరూ సాహసించని రీతిలో నాగార్జున తన పాత్రల ఎంపికను అమాంతం మార్చుకుని ఈ విషయంలో అందర్నీ దాటేశారు. సీనియర్ హీరోల్లో నాగార్జున గ్లామర్‌తో పోటీపడే వారు ఎవరూ లేరనేది నిజం. అయినప్పటికీ వయసుకు తగ్గట్టుగా మార్పు చేర్పులు చేసుకుంటున్నారు. కుబేర సినిమాలో డీ గ్లామర్ రోల్ పోషించి, కూలీ లో ఏకంగా విలన్ పాత్రకు కూడా సై అనడం ద్వారా ఒక నటుడికి సినిమా కలెక్షన్లు, ఇమేజ్‌లు మాత్రమే కాదు వైవిధ్య భరిత పాత్రల్లో నటించానన్న తృప్తి కూడా చాలా అవసరమని చెప్పకనే చెప్పారు. నిన్నే పెళ్లాడుతా తో గ్రీకు వీరుడి ఇమేజ్ తెచ్చుకుని వెంటనే అన్నమయ్య లాంటి పాత్ర చేసిన నాటి దమ్మూ ధైర్యం, తెగువనే ఇప్పటికీ చూపిస్తున్నారు నాగార్జున. అందుకే.. టాలీవుడ్ చరిత్ర లో తొలిసారిగా... సినిమా విడుదల కాకముందే జనం మనసులు గెలిచిన విలన్ అనిపించుకుంటున్నారు.

# డేటింగ్ రూమర్స్‌పై మృణాల్ ఠాకుర్ క్లారిటీ

సినిమా ఇండస్ట్రీలో హీరోహీరోయిన్ల గురించి ఎప్పటికప్పుడు ఏదో ఒక రూమర్ వినిపిస్తూనే ఉంటుంది. కొన్నిసార్లు లైట్ తీసుకునేలా ఉంటాయి. కొన్నిసార్లు మాత్రం నిజమేనేమో అనిపిస్తాయి. కొన్నిరోజుల క్రితం అలా.. ధనుష్-మృణాల్ డేటింగ్‌లో ఉన్నారనే ఓ రూమర్ అందరి దృష్టిని ఆకర్షించించింది. ఒకటి రెండు వీడియోలు కూడా వైరల్ కావడంతో ఇది నిజమేనని అందరూ అనుకున్నారు. అయితే ఈ డేటింగ్ పుకార్లకు బలం చేకూర్చేలా కొన్ని విషయాలు కనిపించాయి. ధనుష్ ప్రస్తుతం భార్య నుంచి విడాకులు తీసుకుని సింగిల్‌గానే ఉంటున్నాడు. అలాంటిది మృణాల్.. రీసెంట్‌గా జరిగిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' ప్రీమియర్?లో ధనుష్‌తో చనువుగా కనిపించడం, అలానే ధనుష్ అక్కలు ఇద్దర్ని ఇన్ స్టాలో మృణాల్ ఫాలో అవుతుండటం లాంటివి చూసి డేటింగ్ నిజమని అందరూ భావించారు. ఇప్పుడు ఈ విషయమై స్వయంగా మృణాల్ ఠాకుర్ స్పందించింది. అసలేం జరిగిందో చెప్పుకొచ్చింది. 'ధనుష్ నాకు మంచి ఫ్రెండ్ మాత్రమే. ఈ రూమర్స్ గురించి నాకు కూడా తెలుసు. నిజం చెప్పాలంటే అవి చాలా ఫన్నీగా అనిపించాయి. 'సన్ ఆఫ్ సర్దార్ 2' ఈవెంట్‌కి ఆయన రావడాన్ని అందరూ తప్పుగా అర్థం చేసుకున్నారు. ధనుష్-అజయ్ దేవగణ్ క్లోజ్ ఫ్రెండ్స్. అజయ్ పిలిస్తేనే ధనుష్.. ఆ కార్యక్రమానికి వచ్చాడు. మా ఇద్దరం కలిసి కనిపించినంత మాత్రాన మా మధ్య ఏదో జరుగుతున్నట్లు కాదు' అని మృణాల్ చెప్పుకొచ్చింది. సీరియల్స్ నుంచి సినిమా హీరోయిన్‌గా మారిన మృణాల్.. 'సీతారామం' సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది. తర్వాత 'హాయ్ నాన్న'తో మరో సక్సెస్ అందుకుంది. కానీ విజయ్ దేవరకొండతో చేసిన 'ఫ్యామిలీ స్టార్' ఫ్లాప్ అయింది. అప్పటినుంచి హిందీలోనే వరస సినిమాలు చేస్తోంది. కానీ అన్నీ ఫెయిల్ అవుతూ వస్తున్నాయి. లేటెస్ట్‌గా వచ్చిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' కూడా ఫ్లాప్ అయింది.






# టైగర్ ష్రాఫ్ 'బాఘీ 4' టీజర్ విడుదల

బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బాఘీ 4'. ఈ సినిమాకు కన్నడ దర్శకుడు ఎ. హర్ష దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ నిర్మాత సాజిద్ నడియావాలా కథ, స్క్రీన్‌ప్లేను అందించడంతో పాటు నిర్మాతగా వ్యవహరించాడు. ఈ చిత్రం సెప్టెంబర్ 5, 2025న విడుదల కానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. 'బాఘీ' ఫ్రాంఛైజీలో రాబోతున్న నాలుగో చిత్రమిది. ఇందులో సంజయ్ దత్ విలన్‌గా నటిస్తుండగా.. సోనమ్ బజ్వా, హర్నాజ్ సంధు ముఖ్య పాత్రల్లో నటించారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com